మెయిల్ గత వారం రోజుల్లో మెయిల్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 347, పేజీలు : 12 వెల : 6.50


మామండూరు వద్ద ప్రమాదం, ఇద్దరు మృతి 3లో

నేపాల్ విమాన ప్రమాదంలో 72 మంది సజీవ దహనం 5లో

# గ్రామాల్లో ఇంటింటికి అన్ని వైద్య సేవలు

## • విలేజి క్లినిక్‌లద్వారా వివిధ చికిత్సలు • పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్‌లు సైతం లభ్యం • ఎటువంటి అనారోగ్యానికైనా చికిత్స: సిఎం జగన్



**విజయవాడ, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామాల్లో ఇక ప్రతి ఇంటికి అందుబాటులో వైద్య సదుపాయాలు కల్పించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. ఆ దిశలో గ్రామీణ క్లినిక్కులు, ఆరోగ్య ఉపకేంద్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. సకాలంలో వైద్యం అందక ఒక రోగి మరణించాడనే మాట రాకూడదనే ముఖ్యమంత్రి జగన్ అభిప్రాయాలకు అనుగుణంగా వైద్యసేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. పిహెచ్‌సిల నుంచి అన్ని ఆస్పత్రుల్లో పాముకాటు విషప్రభావిత నియంత్రణ వ్యాక్సిన్, ఎఆర్‌వీతో సహా అత్యవసర మందులు అందుబాటులో ఉంచుతున్నారు. ఇకపై ఇవి విలేజీ క్లినిక్‌ల్లోను అందుబాటులో ఉంచనట్లు సమాచారం!. ప్రతి గ్రామంలో రెండు కిలో మీటర్ల పరిధిలో విలేజీ క్లినిక్కులు, ఆరోగ్య ఉప(వికాస) కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటుగా, ఆ క్లినిక్కుల్లో రోజులలో 24గంటలు సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్యఆరోగ్యశాఖ కార్యచరణ ప్రణాళికను రూపొందించింది. ప్రతి క్లినిక్కులో ఇద్దరు నుంచి ముగ్గురు వరకు ఎఎన్ఎంలు, ఇద్దరు స్టాప్‌నర్సులతో పాటు(వారిలో ఒకరు బిఎస్సీ నర్సింగ్ చేసినవారు), సాధారణ, సంక్లిష్ట, తరుణవ్యాధులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతుంది.

ఈ ఆస్పత్రులన్ని రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయి. ప్రతి కేసును సాధ్యమైనంత వరకు స్థానికంగా చికిత్సను అందించాలన్నారు. అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుని ద్వారా వైద్య సేవలు అందిస్తారు. కేసును బట్టి వైద్యులు విలేజీ క్లినిక్కులకు వచ్చి పరీక్షించి వెళ్తారు, స్టాప్ నర్సుల్లో వీలైనంత వరకు ఒకరిని బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన వారిని నియమిస్తారు. ఇక్కడ నుంచే ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు కేసులు పంపించే విధంగా చర్యలు తీసుకుంటారు. ఆరోగ్యశ్రీ పరిధిలో దీర్ఘ కాలిక వ్యాధులకు, సంక్లిష్టరోగాలకు చికిత్సను పొందినవారికి అనుసరణ వైద్యసేవల సందర్భంలో ఆరోగ్య ఆసరా కింద ఆర్థిక చేయూతను అందిస్తారు. అదే విధంగా ప్రతి క్లినిక్కుతో 108,104 అత్యవసర వైద్యసేవల వాహనాలు లింక్‌ఆప్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన టెలిమెడిసిన్ కార్యక్రమంతో కుడా ఈ క్లినిక్కులు లింకయి ఉంటాయి.

ప్రజలకు అవసరమైతే టెలిమెడిసిన్ పరిధిలో వైద్యసేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వం టెలిమెడిసిన్ కాల్‌సెంటరును ఏర్పాటు చేసింది. 14410 టోల్‌ఫ్రీ నెంబరుకు మిస్డ్‌కాల్ ఇస్తే అక్కడ ఉండే ప్యానల్ వైద్యులుతిరిగి కాల్ చేస్తారు. రోగి ఇచ్చే సమాచారాన్ని అనుసరించి అతని ఆరోగ్య స్థితిని అంచనా వేస్తారు. అతనికి తగిన మందులను సూచిస్తారు. ఈ మందులను గ్రామీణ ప్రాంతాలకు ఆ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉద్యోగి మోటారు బైక్‌పై వచ్చి అందజేస్తారు. అంతేకాకుండా రోగి స్థితిగతులపై ఫాలో ఆప్ ఉంటుంది, అవసరాన్ని బట్టి వారికి సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకుని వెళ్లి వైద్యం చేస్తారు. రోగస్థితిని బట్టి ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వెళ్తారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలోగాని, సామాజిక వైద్యశాలలోగాని ప్రపంచ ఆరో ≫2



బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ప్రతినిధులకు అభివాదం చేస్తున్న పార్టీ చీఫ్ జెపి నడ్డా

# 9 రాష్ట్రాలపై బిజెపి గురి

## ఈ సంవత్సరం విజయాలే కీలకం

### బలహీనంగా ఉన్న బూత్‌లపై ప్రత్యేక దృష్టి

### బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పార్టీ చీఫ్ నడ్డా

### ప్రధాని మోడీ, పలువురు సిఎంలు, 350 మంది ప్రతినిధులు హాజరు

**న్యూఢిల్లీ, జనవరి 16:** దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి కార్యవర్గ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. జెపి నడ్డా అధ్యక్షతన జరుగుతున్న సమావేశాలకు బిజెపి పాలిత 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు, హోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌సహా 35మంది కేంద్ర మంత్రులు, 350మంది పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో మెగా రోడ్‌షో నిర్వహించిన అనంతరం సమావేశాలకు హాజరయ్యారు. రోడ్‌షోలో బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన జెపి నడ్డా 2023 సంవత్సరం తమ పార్టీకి ఎంతో కీలకమన్నారు. ఈ ఏడాది జరగబోయే 9 రాష్ట్రాల ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించాలని బిజెపి కార్యవర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఎక్కడ బిజెపి ప్రభుత్వం లేదో అక్కడ ప్రజల హృదయాలను గెలుచుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బిజెపి ఇప్పటివరకూ 1,30,000 పోలింగ్ బూతులకు చేరుకున్నదని, బలహీనంగా ఉన్న 72 వేల పోలింగ్ బూతులపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రచారం వ్యూహంపైనా జెపి నడ్డా తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ప్రధాని మోడీ హయాంలో దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడం కోసం చేపట్టిన చర్యల వల్లే ప్రపంచంలో ఐదో ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందిందని నడ్డా గుర్తు చేశారు. మొబైల్ ఫోన్ల తయారీలో మనం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించామని నడ్డా అన్నారు. ఆ తర్వాత ప్రతినిధులనుద్దేశిస్తూ ≫7

# 1% చేతిలో 40% సంపద



## 50% చేతిలో 3% మాత్రమే

## కరోనా కాలంలో 121% పెరిగిన బిలియనీర్ల సంపద

## ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ నివేదిక

**దావోస్, జనవరి 16:** భారత్‌లోని మొత్తం సంపదలో 40 శాతం కేవలం ఒక్కశాతం ధనవంతుల దగ్గరే ఉన్నదని ప్రముఖ హక్కుల సంస్థ ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ వెల్లడించింది. అట్టడుగున ఉన్న 50 శాతం జనాభా వద్ద కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉన్నదని పేర్కొంది. ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ 'సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్' పేరుతో భారత్‌లోని ఆర్థిక అసమానతలపై సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం సందర్భంగా ఆక్స్‌ఫామ్ ఈ నివేదికను వెల్లడించింది. భారత్‌లోని మొదటి 10 మంది బిలియనీర్లపై 5 శాతం లేదా 100 మందిపై 2.5 శాతంచొప్పున ≫2



# గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ తెలంగాణ హైకోర్టుకు బదలీ

## సుప్రీం కోర్టు సంచలన నిర్ణయం

**విజయవాడ, జనవరి16, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన నిండితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. పిటిషన్‌పై విచారణను తెలంగాణా హైకోర్టుకు బదిలీచేస్తూ జస్టిస్ ఎంఆర్‌షా నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. బెయిల్ రద్దు పిటిషన్ తెలంగాణా హైకోర్టు నిర్ణయం తీసుకుంటుంది. వివేకానంద హత్య కేసు విచారణను ఇప్పటికే సుప్రీంకోర్టు తెలంగాణాకు బదిలీ చేసింది. గంగిరెడ్డి బెయిల్ రద్దుపై కుడా తెలంగాణా హైకోర్టే నిర్ణయిస్తుంది. గతంలో బెయిల్ మంజూరు చేసినప్పుడు మెరిట్‌ను పరిగణనలోకి తీసుకోలేదు. ఇప్పుడు తెలంగాణా హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించి బెయిల్ రద్దుపై ≫2

# 'బరి'తెగించిన కోళ్లు



## అడ్డు, అదుపు లేకుండా సాగిన పందాలు, జూద క్రీడలు

## పండుగవేళ చేతులు మారిన కోట్లు!

**విజయవాడ, జనవరి16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఏడాది సంక్రాంతి పర్వదినాల సందర్భంగా కోడి, జూద క్రీడలు జోరుగా సాగాయి. మద్యం ఏరులై పారింది. ప్రభుత్వ మద్యం దుకాణాలు నిర్వహించాయా, ప్రైవేటు వ్యక్తులా అనే స్పష్టత లేకపోయినా ప్రతి కోడిపందాల బరి దగ్గర్లో మద్యం బెల్టు దుకాణాలు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖగాని, పోలీసుగాని స్పందించలేదు. అధికార, విపక్షాల నేతలు బరి తెగించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు. ప్రకాశం, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా, విశాఖ జిల్లా సరిహద్దుల్లో కోడి పందాలు యధేచ్ఛగా పోలీసుల ప్రేక్షక పాత్ర నడుమ హుషారుగా సాగాయి. ఉభయగోదావరి జిల్లాలకు దీటుగా ఉమ్మడికృష్ణాజిల్లాలో కోడిపందాల బరులు పెద్ద సంఖ్యలో పెరిగాయి. పోటీలకు సంబంధించి ఈ ఏడాది అన్‌లైన్ విధానం అమలులోకి వచ్చింది. స్క్రీన్‌పై పోటీపి వీక్షిస్తూ పందాలను నిర్వహించే సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. వీటికి తోడుగా ల్యాప్‌ట్యాప్‌లు. ట్యాబులు కారుల్లోంచి ఆన్‌లైన్ పందాలు నిర్వహించారు. గుట్టుచప్పుడు కాకుండా వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వారు వీటి దగ్గర బీరులు, మద్యం తాగుతూ అన్‌లైన్ ద్వారా పందెం మొత్తాలు కడుతున్నారు. రేసుల తరహాలో బరుల్లో దిగే కోడిపుంజులపై పందాలు కడుతున్నారు. ప్రభుత్వం, మరో పక్క స్వచ్ఛంధసంస్థలు, రాజకీయపార్టీలు ముందుగానే ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుంటే, మరో పక్క పండుగ సందర్భంగా సాగే కోడిపందాలు, ఆ సాకుతో నిర్వహించే గానబజనాలు సందడిగా బహిరంగంగానే సాగుతున్నాయి.

ఇందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు అండగా నిలుస్తున్నారు. పోలీసులు ప్రభుత్వాధికారులు దృతరాష్ట్ర పాత్రవహించటంతో ఉన్నత న్యాయస్థానం కోడి పందాలను నిషేదించినా, నిర్వహిస్తే నిర్దాక్షిణ్యంగా అరెస్టులు చేస్తామన్నా, పల్లెజనం వినటం లేదు. యాధావిధిగానే కోడిపందాలు నిర్వహిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాలో కోడిపందాల బరులకు ≫2



సోమవారం కోనసీమ జిల్లా జగ్గన్నతోటలో ప్రభల తీర్థానికి పోటెత్తిన భక్తులు – '3'లో

# అధికారంలోకి వస్తే తడాఖా చూపుతా

## నా కార్యకర్తలను కొట్టిన అధికారులను వదలను

## ఈపోలీసులే ఉంటారు: పీలేరులో చంద్రబాబు గర్జన

**పీలేరు, జనవరి 16 ప్రభాతవార్త:** పెద్దిరెడ్డి నీ పని అయిపోయింది..నా కార్యకర్తలను కొట్టిన అధికారులను వదలను..ఇప్పుడున్న పోలీసులే అప్పుడూ ఉంటారు. అధికారంలోకి వస్తాం..ఇదే పోలీసుల వద్ద చేసిచూపిస్తామంటూ పీలేరులో కార్యకర్తల పరామర్శలో చంద్రబాబునాయుడు గర్జించారు. పుంగనూరు నియోజకవర్గంలోని రొంపిచెర్లలో ఇటీవల చోటు చేసుకొన్న వైఎస్సార్సీ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి పీలేరు సబ్‌జైలులో ఉంచడం జరిగింది. అక్రమ కేసులు బనాయించి జైలులో ఉన్న కార్యకర్తలను పరామర్శించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం టిడిపి కార్యకర్తలను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన వారిని ఎవ్వరిని వదిలే ప్రసక్తేలేదు. పోలీసులు అధికార పార్టీ మాటలు విని టిడిపి కార్యకర్తలను అవనవసరంగా దుర్భాషలాడడం, ఎవరైతే కేసులు పెట్టారో అదే పోలీసులు చేత రేపు మిమ్మల్ని కూడా కేసులు పెట్టిస్తానని గర్జించారు. రాబోయే 2024 ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీయేనని, పుంగనూరులో కూడా టిడిపి జెండా ఎగురవేసి రెపరెపలాడిస్తామన్నారు. మీ మాదిరిలా నీచంగా ఆలోచించడం నాకు చేతకాదు. కాని చట్టపరంగా ఆలోచించి శిక్షించాల్సిన బాధ్యత నాపై ఉందని చేయాల్సిన పని చేస్తానని చంద్రబాబు తెలిపారు. పీలేరులోని సబ్‌జైలులో ఉన్న కార్యకర్తలను పరామర్శించి మీకు అన్ని విధాల అదుకొంటాం. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ధైర్యంగా ఉండండి అంటూ కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, టిడిపి జాతీయ కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు చల్లా బాబు, టిడిపి నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



సోమవారం పీలేరులో కార్యకర్తల పరామర్శ సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

# షార్ అడవుల్లో ఇద్దరు జవాన్లు ఆత్మహత్య



ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్న జవాన్ చింతామణి

**తడ (శ్రీహరికోట), జనవరి 16 ప్రభాతవార్త:** శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో ఇద్దరు జవాన్లు ఆత్మహత్య చేసుకున్నారు. సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చింతామణి (29) అనేయువకుడు ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. షార్‌లోని జీరోపాయింట్ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని ఉండగా సహచర రక్షకదళ సిబ్బంది గమనించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సిఐఎస్ఎఫ్ ఎస్ఐ శ్రీహరికోట పోలీసులకు సమాచారం అందించారు. ఆదివారం రాత్రి 8.30 గంటలకు షార్ ఎస్ఐ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారు. చత్తీస్‌ఘర్ రాష్ట్రంలోని మహాసముంద్ జిల్లా శంకర గ్రామానికి చెందిన చింతామణి మొదటి డ్యూటీ శ్రీహరికోటకు నియమితులైనట్లు తెలిసింది. ఈ నెల 10న అతను ఇక్కడ విధుల్లో చేరినట్లు చెప్తున్నారు. అవివాహితుడైన చింతామణి షార్ లోపలి బ్యారెక్స్‌లోనే నివాసం ఉంటున్నాడు. అయితే ఏమైందో కాని చెట్టుకు ఉరేసుకొని కనిపించడంతో సహచర సిఐఎస్ఎఫ్ పోలీసులను కదిలించింది. శ్రీహరికోట ఎస్ఐ మనోజ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. శవాన్నిపోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇతని మృతిగురించి కుటుంబ సభ్యులకు తెలియజేశామని పోలీసులు పేర్కొన్నారు. ఇతని మృతిపై కారణాలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. వికాస్ సింగ్ అనే జవాన్ కూడా సోమవారం తుపాకితో ఆత్మహత్యకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు.



ఆరేపల్లి రంగంపేటలో సోమవారం జరిగిన జల్లికట్టు సంబరాలు

# పట్టీల కోసం యువత పట్లీలు

## ఆరేపల్లి రంగంపేటలో జల్లికట్టు సంబరాలు

## పోటెత్తిన జనసందోహం .. పలువురికి గాయాలు

## పోలీసు ఆదేశాలు పట్టించుకోని గ్రామస్థులు

**చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త:** పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పల్టీలు కొడుతూ గాయాలపాలయ్యారు. చిత్తూరుజిల్లా, చంద్రగిరి మండలం, ఆరేపల్లి రంగంపేటలో సోమవారం జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. సంక్రాంతి పర్వ దినాలలో కనుమ రోజున జల్లికట్టు (పశువుల పండుగ) నిర్వహించడం సంప్రదాయంగా వస్తున్నది. ఇందులో ≫2



జల్లికట్టు సంబరాలలో పాల్గొన్న ప్రజలు

# పట్టీల కోసం యువత పట్లీలు

≫ భాగంగా జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగలో ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో పాడిరైతు తన ఎద్దు కొమ్ములకు ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీని కట్టి జనంలోకి వదలిపెట్టాడు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత_లను నిలువరించి పట్టీని సొంతంచేసుకునేందుకే బరితెగించి యుద్ధంచేయగా పలువురు గాయాలపాలయ్యారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ రైతులు జరుపుకునే ఈ జల్లికట్టు సంబరాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి పట్టీలను సాధించడం కోసం పెద్దఎత్తున హాజరైన యువత, ఇది వీక్షించడానికి వచ్చే జనసందోహం, వీరికితోడు గ్రామానికి చేరుకునే బంధుమిత్రులతో పండుగవాతావరణం నెలకొని ఆరేపల్లి రంగంపేట కళకళలాడింది. పోలీసులు పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ గ్రామస్థులు పట్టించుకోకుండా జల్లికట్టు సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరేపల్లి రంగంపేట జల్లికట్టు విశేష ప్రాచుర్యం వుండటంతో ఇసుకేస్తే రాలనంత జనసందోహం పెద్దఎత్తున ఇక్కడికి చేరుకుని సంబరాలను తిలకించారు. సంక్రాంతి సంబరాలను ముగించుకుని తిరుగు ప్రయాణమైన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆరేపల్లి రంగంపేట వద్ద జల్లికట్టు సంబరాలను తిలకించేందుకు విచ్చేసిన జనానికి తన కారుదిగి అభివాదం చేశారు.

# 'బరి'తెగించిన కోళ్లు

≫ పేరున్న ప్రాంతాలపై పోలీసుల నిఘా(?) ఉంటుందనే ప్రచారంతో మరో చోట నిర్వహించారు. భీమవరం, కాళ్ల, పాలకొల్లు, చింతలపూడి, వెంద్ర, కాంతివడ, పాలకోడేరు, నర్సాపురంశివారుల్లో గ్రామాలు కోడిపందాలకు ప్రసిద్ధి. ఇప్పుడు ప్రాంతాలు, నిర్వాహణా సమయాలు మారుస్తున్నారు. ప్రత్యేకించి కృష్ణా, గోదావరిజిల్లా సరిహద్దులు, తెలంగాణా రాష్ట్రంలోని ఖమ్మంజిల్లా, పశ్చిమగోదావరిజిల్లా సరిహద్దు గ్రామాల్లోను, కృష్ణా, ఖమ్మంజిల్లాల సరిహద్దుల్లోను బరులు నిర్వహిస్తున్నారు. వీటికోసం భారీగా కోడిపందాల ప్రియులు నిర్వహిస్తున్నారు. ఇవన్ని కృష్ణాజిల్లా పశ్చిమ ప్రాంత పట్టణాలయిన నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడులకు అడ్డదారుల్లో దగ్గరగా ఉంటున్నాయి. కోడి అనుసంధానంగా బరులు నిర్వహించే తోటలు, చేలనడుమ ప్రత్యేక శిబిరాల్లో గానబజనాలు సాగుతున్నాయి. విందు, మందు, పొందు సదుపాయాలుండటంతో అటుగా వచ్చేవారిసంఖ్య అధికంగానే ఉంది. బరులు నిర్వహించే ప్రాంతాల్లో అన్‌లైన్ పేకాట, గుండాట, ముక్కలాటలు శిబిరాలు సాగుతున్నాయి. రింగ్ గాంబ్లింగ్ దాదాపు ప్రతి చోట జరిగింది. ఎన్టీఆర్, గుంటూరుల సరిహద్దుల్లో అటు దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో ఇటు రామన్నపెట శివార్లులో అశ్లీల నృత్యాలు చోటు చేసుకున్నాయి. నందిగామ మున్నేటితీరంలోని ఓతోటలో ఇదే పరిస్థితి నెలకుందంటున్నారు. మైలవరం నియోజకవర్గంలోను. తిరువూరులోను ఇదే పరిస్థితి.

# హైకోర్టుకు బదలీ

≫ నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. దర్యాప్తులో భాగంగా ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీం కోర్టులో సిబిఐ పిటిషన్ దాఖలు చేసింది. సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. వివేకా హత్య కేసును ఏపీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నప్పుడు, సరైన సమయంలో చార్జ్‌షీట్ దాఖలు చేయకపోవడంతో గంగిరెడ్డికి బెయిల్ వచ్చింది. దర్యాప్తు సిబిఐ చేతికి వచ్చిన తరువాత అనేక విషయాలు వెలుగు చూసాయి. వాటి ఆధారంగా గంగిరెడ్డికి బెయిల్ రద్దు చేయాలన్న తమ విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించిందని సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది. విచారణకు గంగిరెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని బెయిల్ రద్దు చేయాల్సిన అవసరం లేదని ఆయన తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువరి వాదనలు విని తీర్పును వాయిదా వేసిన ధర్మాసనం, పిటిషన్‌పై తాజా విచారణను తెలంగాణ హైకోర్టు బదలీ చేస్తూ తీర్పును ఇచ్చింది.

# 40% సంపద

≫ పన్ను విధిస్తే..బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలకు తీసుకురావడానికి అవసరమైన డబ్బు సమకూరుతుందని నివేదికలో పేర్కొన్నారు. 2017..2021 మధ్య బిలియనీర్ గౌతమ్ అదానీకి పెరిగిన సంపదపై ఒకసారి విధించే పన్నుతో రూ.1.79 లక్షల కోట్లు సమకూరుతుంది. ఆ డబ్బుతో దేశంలోని ప్రాథమిక పాఠశాలల్లో అవసరమైన 50 లక్షలమంది ఉపాధ్యాయులకు యేడాది పాటు వేతనాలివ్వడానికి సరిపోతుంది. భారత్‌లోని బిలియనీర్లపై ఒకసారి రెండుశాతం పన్ను విధిస్తే రూ.40,423కోట్ల ఆదాయంవస్తుంది. ఆ డబ్బుతో దేశంలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలందరికీ మూడేళ్లపాటు పోషకాహారం అందించవచ్చునని నివేదిక పేర్కొన్నది. దేశంలోని మొదటి 10మంది సంపన్నులపై ఒకసారి 5 శాతం పన్ను విధిస్తే రూ.1.37 లక్షల కోట్లు సమకూరుతుంది. ఇది 2022..23 బడ్జెట్‌లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖకు కేటాయించిన రూ.86,200 కోట్లు, ఆయుష్ మంత్రిత్వశాఖకు కేటాయించిన రూ.3050 కోట్ల నిధుల కంటే 1.5 రెట్లు అధికమని నివేదిక తెలిపింది. లింగ అసమానతల విషయానికొస్తే..ఒక పురుష కార్మికుడు సంపాదించే ప్రతి రూపాయికీ, మహిళా కార్మికురాలు కేవలం 63 పైసలు మాత్రమే పొందుతున్నారు. దేశంలో 2020 వరకు బిలియనీర్ల సంఖ్య 102 కాగా, 2022 నాటికి 166కు చేరింది. కరోనా సంక్షోభం ప్రారంభమైననాటి నుంచి 2022 నవంబర్ వరకు దేశంలో బిలియనీర్ల సంపద 121 శాతం పెరిగింది.



సోమవారం కర్ణాటకలో ప్రియాంక గాంధీకి ఘనంగా స్వాగతం పలికిన పార్టీ కార్యకర్తలు

# అన్ని వైద్య సేవలు

≫ గ్యసంస్థ స్టాండర్డ్సు తగిన విధంగా 500లకుపైగా మందులను అందుబాటులో ఉంచుతారుకొత్తగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, వాటితో పాటు పూర్తి స్ధాయిలో అన్ని సదుపాయాలతో ఆస్పత్రులకు భవనాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు, ఆస్పత్రులు నాడు, నేడు కార్యక్రమంలో అంతర్భాగంగా కీలకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని ఆధునిక వైద్య పరీక్షల సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు, నేడు కార్యక్రమాల్లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల పురోగతి గురించి శనివారం వైద్య ఆరోగ్య శాఖాధికారులను సీఎం జగన్ ఆరాతీసారు. వారికి పలు అంశాలపై మార్గదర్శనం చేసారు. రాష్ట్రంలో వైద్యం, ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను, ప్రణాళికలను అమలు చేస్తోంది. గ్రామీణ వైద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి జారీ చేసిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ వేగంగా చర్యలను చేపట్టింది. ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ తన ప్రణాళికను అమలులోకి తీసుకుని వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ్య ఆసరాపరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు, సిజేరియన్ అయితే రూ. మూడు వేలు ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు, సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు, ఆధునిక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది.

పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. సీఎం జగన్ ఆదేశాలకు అను గుణంగా ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ప్రతి కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు సేవలందిస్తారు. అదే విధంగా ప్రస్తుతం ప్రతి వైద్యకేంద్రంలోను ఒక ఫార్మసిస్టు, ల్యాబ్ టక్నిషియన అందుబాటులో ఉంటారు. ఈ ఆరోగ్యకేంద్రాలు ఉదయం 8గంటలనుంచి రాత్రి 8గంటల వరకు అందుబాటులో ఉంటాయి. ఈ వైద్యకేంద్రాల్లో కొన్నింటిని 24గంటల పాటు వైద్యసేవలను అందించే దిశలో తీర్చిదిద్దుతున్నారు. ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటే ల్యాబ్‌ల్లో 60 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి. వైద్య ఇంటికి సమీపంలోనే ఉంటే ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సమస్యల విషయంలో ఇబ్బందులు ఉండవనే దిశలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అత్యంత అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ, అర్బన్ క్లినిక్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇకపై క్షేత్రస్ధాయిలో వైద్య ఆరోగ్య సేవల పటిష్టపరిచే దిశలో ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ ఈ కీలక లక్ష్యాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి సీఎం జగన్ అధికారులకు పలు సూచనలు చేసారు. తాజాగా చేపట్టిన కోవిడ్ వ్యాక్సినేషన్ అమలు విషయంలో అనుసరించాల్సిన విధానాల గురించి సీఎంజగన్ పలు మార్గదర్శకాలను అధికారులకు జారీ చేసారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న ప్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను రాష్ట్రం అంతటా విస్తరిస్తారు.

## వారం - వర్జ్యం

17-1-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
దశమి మ.12-50; విశాఖ మ.02-18
వర్జ్యం రా.10-25 ల 11-57
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. అకారణంగా మానసిక ఆందోళన చెందుతారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం.

**మిథునం:** పెట్టుబడులు లాభిస్తాయి. ముఖ్యమైన నిర్ణయం వాయిదా వేస్తారు.

**కర్కాటకం:** కుటుంబ ఖర్చులు అధికం. వృధా కాలక్షేపం చేస్తారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** గృహ రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తారు. వాహన యోగం.

**తుల:** సామాన్య ధన లాభాలుంటాయి. చోర భయం పొంచి వుంది, జాగ్రత్తగా ఉండండి.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. తీర్థ యాత్రలు చేస్తారు. వాహన యోగం.

**మకరం:** ఆదాయానికి మించిన ఖర్చులు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**కుంభం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూత నిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** విశేష వస్తువులు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:15/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 754826
2nd Prize Rs.7000/- 18981
3rd Prize Rs.3500/-
09621 14046 18739 35381 37642
44308 44380 49582 53962 70874
4th Prize Rs.200/-
1652 1996 2440 3037 3977 4511 5501
5554 6727 7861
5th Prize Rs.100/-
0764 0866 2015 5055 6568 7075 7422
8589 8796 9890
6th Prize Rs.50/-
0013 1431 3476 4388 5512 7792 9342
0171 1452 3480 4398 5576 7994 9362
0298 1555 3500 4442 5663 8026 9366
0388 1970 3717 4451 5875 8090 9569
0611 2060 3820 4474 6121 8428 9697
0673 2158 3869 4700 6197 8431 9704
0683 2243 3940 4803 6359 8478 9730
0705 2271 4010 4809 6394 8501 9821
0785 2530 4131 5036 6445 8594 9900
0839 2542 4134 5040 6667 8642 9974
0865 2596 4147 5179 6851 8673
0998 2679 4189 5240 7131 8708
1110 2763 4247 5378 7354 8901
1301 2856 4299 5427 7629 9025
1381 3274 4343 5482 7656 9066

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 924375
2nd Prize Rs.7000/- 85158
3rd Prize Rs.3500/-
00869 11676 12122 31966 40508
41488 53135 55597 60610 79980
4th Prize Rs.200/-
0306 0541 0875 1212 3693 3848 5202
6244 8589 8890
5th Prize Rs.100/-
0637 2915 2937 3440 5590 6215 6591
7889 8342 8751
6th Prize Rs.50/-
0017 1749 3459 4568 5896 7419 8485
0107 1833 3603 4585 6050 7455 8496
0134 1948 3655 4591 6117 7513 8708
0291 2206 3660 4674 6259 7622 9002
0339 2504 3741 4749 6498 7776 9004
0357 2556 3820 4983 6588 7791 9079
0464 2567 3890 5046 6737 7878 9202
0494 2650 4019 5050 6882 7920 9240
0697 2840 4031 5217 7139 7924 9507
0955 2980 4193 5374 7177 7993 9815
1323 3060 4268 5464 7192 8021
1586 3069 4306 5649 7358 8161
1616 3127 4489 5681 7360 8353
1652 3246 4509 5759 7397 8364
1685 3287 4550 5765 7413 8450

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:15/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 459427
2nd Prize Rs.7000/- 56059
3rd Prize Rs.3500/-
00597 11721 12836 32625 62014
63869 78764 84420 89073 92102
4th Prize Rs.200/-
0132 0237 1073 2462 3129 4189 4234
6924 8610 9553
5th Prize Rs.100/-
0062 1233 2469 3282 4211 4523 5380
5856 6914 9783
6th Prize Rs.50/-
0096 1788 3580 5156 6178 7829 8823
0140 1848 3611 5163 6273 7867 8858
0157 2041 3645 5188 6309 7906 8905
0578 2376 3690 5203 6321 7983 8949
0621 2679 3701 5285 6384 8115 8972
0705 2708 3751 5291 6394 8121 9192
0791 2845 4010 5293 6415 8203 9334
0808 2846 4134 5482 6481 8298 9729
1433 2851 4251 5519 6577 8363 9767
1447 2976 4441 5579 6603 8384 9987
1474 3039 4454 5658 6714 8404
1599 3125 4675 5693 7345 8492
1603 3373 4684 5813 7348 8517
1668 3421 4794 6006 7733 8731
1783 3534 5147 6143 7797 8808

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 893562
2nd Prize Rs.7000/- 82352
3rd Prize Rs.3500/-
02560 17291 23401 56040 72790
76173 78741 84313 85947 86441
4th Prize Rs.200/-
0104 0560 1561 1691 4516 4554 4835
7626 7907 8603
5th Prize Rs.100/-
0577 0724 1296 1330 1500 3851 4233
4604 5712 7661
6th Prize Rs.50/-
0082 1437 3011 4382 5903 7668 9159
0171 1488 3034 4470 5981 7729 9315
0209 1580 3044 4551 6002 7754 9428
0234 1783 3307 4600 6062 7764 9520
0289 1914 3312 4657 6063 7911 9579
0427 2031 3341 4778 6149 7946 9779
0485 2078 3460 4965 6212 7949 9854
0531 2095 3513 5152 6277 8024 9859
0641 2428 3566 5182 6532 8304 9907
0810 2508 3602 5248 6674 8690 9953
0833 2608 3625 5289 7018 8731
1173 2649 3823 5541 7265 8747
1193 2661 3955 5587 7280 8920
1280 2673 4016 5611 7283 9001
1388 2931 4230 5691 7311 9153

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:16/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 965238
2nd Prize Rs.7000/- 05495
3rd Prize Rs.3500/-
02060 07120 11166 17238 17680
32508 35459 47806 49547 86566
4th Prize Rs.200/-
1086 3914 4487 5376 6403 7646 8483
8629 8979 9719
5th Prize Rs.100/-
0771 1324 2375 5615 6284 6529 7064
7652 9148 9419
6th Prize Rs.50/-
0067 1907 3048 4957 6188 8200 8860
0101 2162 3147 5076 6271 8259 8902
0380 2226 3237 5148 6397 8260 9052
0381 2258 3284 5329 6500 8300 9061
0387 2301 3336 5385 6741 8424 9325
0516 2383 3404 5485 7104 8521 9675
0811 2442 3545 5680 7335 8577 9690
0837 2478 3595 5715 7595 8610 9779
1072 2699 3815 5723 7605 8611 9928
1243 2714 4016 5765 7662 8637 9939
1451 2720 4542 5793 7725 8643
1541 2867 4655 5924 7753 8699
1732 2941 4681 5994 7766 8735
1812 2956 4704 6061 7844 8788
1822 3009 4850 6092 7900 8850

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 758763
2nd Prize Rs.7000/- 88657
3rd Prize Rs.3500/-
26468 28450 30089 31279 56112
63497 64678 83657 98002 99138
4th Prize Rs.200/-
1215 1376 1692 2371 2639 3280 4197
5827 6226 9147
5th Prize Rs.100/-
0218 2398 2412 5265 6903 7054 7368
9215 9486 9846
6th Prize Rs.50/-
0056 1210 2522 3948 5495 6841 8820
0130 1222 2528 4059 5559 6943 8869
0223 1507 2665 4077 5650 7063 9154
0407 1540 2671 4152 5778 7068 9226
0468 1550 2699 4173 5815 7242 9347
0822 1648 2755 4358 5988 7533 9360
0824 1781 2774 4686 6050 7554 9647
0984 2094 2943 4719 6069 7732 9659
1006 2127 3037 4835 6240 7754 9899
1016 2216 3460 4914 6361 7945 9975
1031 2307 3581 4969 6466 8206
1093 2321 3704 5050 6506 8280
1131 2435 3731 5118 6648 8444
1151 2446 3910 5224 6778 8471
1183 2487 3936 5452 6812 8600

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:16/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 128584
2nd Prize Rs.7000/- 31163
3rd Prize Rs.3500/-
05120 26013 44200 57127 77076
77517 81524 84491 89602 93430
4th Prize Rs.200/-
0181 0300 1391 6544 6654 6833 7239
8336 8378 9106
5th Prize Rs.100/-
0447 3239 4652 5814 6542 7482 8662
8800 9408 9879
6th Prize Rs.50/-
0070 1704 2901 3971 6113 7632 9116
0206 2010 2981 4026 6146 7736 9131
0230 2030 3110 4463 6179 7904 9190
0245 2179 3148 4516 6242 7953 9222
0276 2186 3247 4899 6469 7961 9267
0640 2241 3327 4973 6485 8067 9655
0706 2292 3348 5134 6497 8165 9674
0850 2332 3416 5270 6610 8252 9770
0895 2345 3425 5449 6863 8265 9902
1041 2370 3481 5535 7026 8453 9967
1093 2483 3512 5568 7159 8581
1301 2523 3523 5684 7177 8626
1347 2532 3722 5963 7282 8673
1386 2777 3812 6016 7481 8790
1686 2863 3911 6054 7629 9113

DAY - DEER SERIES Dr No:170
1st Prize Rs.100000/- 435641
2nd Prize Rs.7000/- 91385
3rd Prize Rs.3500/-
02815 24582 28465 44725 61426
75222 77669 79589 92948 97892
4th Prize Rs.200/-
0744 0905 2514 2840 3205 4576 5902
6642 8247 9091
5th Prize Rs.100/-
1898 3054 4287 4331 5232 5351 5796
6636 7315 7971
6th Prize Rs.50/-
0006 2109 4069 5576 6698 7726 8881
0134 2146 4081 5594 6748 7744 8895
0200 2186 4122 5802 6798 7786 9001
0308 2475 4393 5984 6816 7850 9143
0570 2531 4451 6214 6957 8047 9351
0635 2756 4475 6256 6996 8318 9356
0648 2849 4478 6289 7397 8452 9891
0822 2917 4621 6370 7434 8493 9906
1139 3055 4707 6387 7512 8504 9916
1301 3253 4875 6484 7518 8561 9941
1310 3752 4978 6517 7524 8584
1527 3811 5169 6598 7601 8596
1528 3873 5273 6635 7662 8637
1909 4036 5440 6644 7671 8666
2092 4044 5492 6680 7695 8816

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:15/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 932841
2nd Prize Rs.7000/- 99910
3rd Prize Rs.3500/-
15963 24457 25200 41898 46996
48048 60606 61303 66411 75738
4th Prize Rs.200/-
0240 0518 1794 3057 3083 6710 8677
8902 9598 9761
5th Prize Rs.100/-
0469 0911 2046 2227 3781 4768 5087
5981 9353 9660
6th Prize Rs.50/-
0127 2023 3052 4478 6047 7309 8977
0330 2133 3162 4531 6076 7439 9042
0398 2178 3264 4897 6089 7445 9102
0648 2252 3447 4915 6108 7528 9193
0789 2340 3472 5114 6140 7825 9237
0838 2444 3495 5142 6275 7865 9472
0906 2465 3710 5147 6338 7880 9553
0963 2469 3720 5169 6466 8049 9647
0969 2496 3745 5210 6676 8259 9683
1238 2503 3811 5372 6783 8308 9850
1504 2602 3850 5448 7065 8327
1533 2642 4205 5470 7068 8527
1722 2787 4267 5592 7129 8623
1827 2916 4377 5753 7167 8681
1928 2952 4407 5831 7181 8726

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 361684
2nd Prize Rs.7000/- 58052
3rd Prize Rs.3500/-
04948 14924 19262 19437 36733
40197 40358 69576 93624 94819
4th Prize Rs.200/-
0770 3262 3279 3892 6003 6345 8396
9035 9613 9995
5th Prize Rs.100/-
0388 0437 0651 3406 5422 7640 7887
8097 8820 9309
6th Prize Rs.50/-
0067 1807 3414 4791 6095 7816 9580
0104 2098 3480 4905 6182 7946 9590
0138 2415 3529 5000 6454 8095 9624
0202 2454 3736 5106 6485 8115 9647
0278 2468 3792 5132 6700 8126 9649
0624 2489 3798 5140 6768 8135 9768
0716 2621 3885 5186 7014 8232 9796
0935 2875 4026 5196 7027 8582 9938
1327 2906 4085 5403 7170 8600 9987
1332 2955 4114 5691 7402 8739 9998
1416 3140 4253 5717 7470 8778
1445 3153 4302 5868 7499 8866
1468 3175 4380 5925 7627 9248
1597 3284 4640 5927 7738 9507
1724 3357 4671 5945 7756 9517

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:15/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 877140
2nd Prize Rs.7000/- 61039
3rd Prize Rs.3500/-
14526 16820 17276 34245 34989
50280 67604 69257 77333 82405
4th Prize Rs.200/-
1558 1593 2263 3666 5354 5430 5837
6031 8954 9930
5th Prize Rs.100/-
0576 0936 2930 4944 5024 6920 7870
8304 8481 9973
6th Prize Rs.50/-
0087 2292 3020 4625 6043 8169 9395
0262 2295 3217 4705 6053 8246 9424
0414 2337 3581 4771 6502 8275 9613
0485 2428 3625 4937 6595 8356 9680
0551 2448 3879 5014 6601 8371 9681
0711 2456 3988 5264 6643 8443 9691
0773 2495 4036 5362 6654 8595 9739
1072 2590 4039 5393 6898 8694 9778
1323 2707 4084 5444 7223 8699 9949
1814 2836 4134 5454 7264 8766 9974
1928 2848 4303 5528 7576 8799
1943 2851 4546 5624 7956 9076
2100 2862 4578 5647 8014 9097
2158 2865 4597 5696 8017 9182
2205 2885 4615 5911 8023 9312

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 178687
2nd Prize Rs.7000/- 88209
3rd Prize Rs.3500/-
06440 06768 09473 10722 26280
56142 74898 90428 92686 95985
4th Prize Rs.200/-
1593 1631 1790 3303 6507 7542 8535
8779 9175 9637
5th Prize Rs.100/-
0095 0938 3973 4471 5540 7064 8171
9387 9926 9935
6th Prize Rs.50/-
0117 1801 3251 4937 6273 7891 8984
0166 1845 3499 4985 6476 7900 9036
0297 1853 3552 4987 6535 7904 9340
0424 2029 3630 5214 6633 7965 9394
0543 2100 3713 5372 6634 7989 9428
0659 2241 3800 5373 6758 8246 9548
0702 2422 3902 5425 6888 8315 9605
0769 2426 4160 5491 6928 8523 9686
1234 2599 4437 5579 7089 8533 9702
1272 2703 4438 5818 7115 8549 9856
1475 2787 4495 5941 7198 8649
1502 2821 4513 5976 7254 8657
1540 3014 4546 5983 7439 8717
1612 3045 4566 5989 7629 8755
1629 3104 4698 6134 7751 8983

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:16/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 214827
2nd Prize Rs.7000/- 60759
3rd Prize Rs.3500/-
07055 08487 35140 41571 50682
53038 54954 57152 73706 83482
4th Prize Rs.200/-
0397 0863 1888 2454 6055 7505 8629
8817 9690 9931
5th Prize Rs.100/-
0088 0522 0726 1503 1518 2574 3855
4962 6209 6278
6th Prize Rs.50/-
0117 2138 3620 4822 5989 6955 8663
0445 2455 3621 4831 5998 7006 8711
0447 2518 3692 4971 6071 7209 8795
0623 2590 3910 4991 6131 7271 8871
0652 2636 4001 5017 6232 7559 8956
0667 2720 4039 5057 6238 7616 9002
0925 2726 4149 5082 6259 7632 9065
1090 2861 4241 5271 6318 7801 9223
1185 3080 4261 5311 6326 7814 9719
1209 3169 4266 5322 6484 7825 9871
1216 3204 4282 5384 6590 8092
1218 3223 4313 5516 6615 8135
1229 3281 4462 5705 6814 8153
1841 3408 4556 5722 6840 8423
2087 3600 4817 5752 6935 8659

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 627952
2nd Prize Rs.7000/- 02212
3rd Prize Rs.3500/-
19056 19999 20208 22467 32328
49019 51809 66432 72538 92309
4th Prize Rs.200/-
0221 3919 4096 4510 6751 7094 7789
8387 9084 9745
5th Prize Rs.100/-
1973 2799 3004 3703 5314 5348 6033
6094 7369 9889
6th Prize Rs.50/-
0272 1811 3783 5483 6843 8030 8957
0352 2489 3942 5515 6935 8086 9075
0538 2713 3946 5654 6940 8153 9181
0865 2726 4003 5761 7032 8247 9240
1038 2863 4116 5889 7291 8306 9411
1453 2882 4535 5927 7350 8326 9473
1512 2933 4554 6007 7374 8437 9565
1524 3065 4803 6074 7378 8442 9733
1538 3193 4812 6081 7469 8474 9844
1631 3204 4872 6302 7518 8560 9979
1704 3248 4921 6304 7524 8614
1705 3338 5246 6306 7670 8649
1709 3394 5260 6394 7735 8662
1742 3564 5283 6502 7754 8690
1781 3696 5312 6703 7891 8726

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:16/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 457266
2nd Prize Rs.7000/- 64415
3rd Prize Rs.3500/-
13325 15513 39573 51057 56984
59647 70552 73244 85175 91040
4th Prize Rs.200/-
0663 1551 3767 4998 5538 5625 6532
7298 7411 8240
5th Prize Rs.100/-
0527 0712 1304 1914 4089 4334 7142
7649 8704 9382
6th Prize Rs.50/-
0278 1994 3444 4860 6430 7988 9299
0303 2065 3528 4874 6568 8089 9452
0361 2098 3705 4936 6651 8093 9581
0538 2211 3773 4987 6738 8098 9627
0967 2274 3882 5171 6846 8119 9677
1081 2719 3931 5174 6850 8402 9730
1113 2739 4013 5232 6869 8472 9775
1418 2829 4014 5313 7376 8498 9791
1456 2879 4042 5530 7422 8572 9850
1515 2925 4142 5659 7469 8698 9937
1608 2930 4296 5734 7483 8836
1655 3047 4349 5892 7542 8910
1811 3065 4544 6210 7706 9029
1905 3152 4747 6294 7730 9035
1955 3337 4822 6376 7735 9045

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 134452
2nd Prize Rs.7000/- 19929
3rd Prize Rs.3500/-
13713 23453 44148 74866 77323
80185 87432 87484 88206 89377
4th Prize Rs.200/-
0612 1444 2629 3888 4499 4870 5028
5689 6037 6239
5th Prize Rs.100/-
2587 3363 3740 4242 6461 6712 7017
8603 8668 9529
6th Prize Rs.50/-
0113 1627 2634 3655 5566 7255 8811
0233 1678 2750 3751 5567 7302 8912
0403 1771 2822 3820 5613 7459 8937
0469 1781 2823 3839 5957 7477 9100
0481 1782 2989 3900 6056 7483 9130
0640 1831 3105 4052 6057 7558 9321
1143 1932 3128 4059 6445 7826 9541
1161 2056 3211 4434 6546 7892 9696
1224 2125 3222 4777 6576 8036 9877
1384 2184 3249 4875 6845 8053 9907
1403 2265 3257 5099 7025 8268
1436 2270 3270 5244 7116 8291
1476 2312 3327 5276 7124 8390
1519 2330 3425 5528 7208 8518
1602 2331 3629 5559 7251 8726

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:15/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 623496
2nd Prize Rs.7000/- 47510
3rd Prize Rs.3500/-
03120 05288 07711 09966 12628
17052 17543 51652 81685 87813
4th Prize Rs.200/-
2411 2503 2883 5708 5844 6594 7891
9066 9097 9615
5th Prize Rs.100/-
2136 2186 3284 3939 4179 4231 4912
4963 5066 7718
6th Prize Rs.50/-
0039 1669 3303 4652 6129 7096 8573
0210 1733 3440 4855 6247 7210 8875
0630 1894 3455 4874 6266 7228 8966
0803 1910 3693 5030 6331 7245 8979
0857 2010 3879 5287 6442 7360 8980
0909 2194 4003 5291 6482 7459 9168
0927 2405 4010 5411 6558 7473 9777
0956 2532 4332 5724 6562 7497 9816
1007 2775 4340 5757 6620 7710 9931
1190 2853 4377 5831 6662 7719 9976
1283 2886 4446 5894 6705 7794
1321 3024 4480 6025 6789 7832
1392 3050 4504 6073 6870 8175
1416 3137 4511 6098 7016 8268
1419 3292 4521 6112 7092 8371

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 742574
2nd Prize Rs.7000/- 58706
3rd Prize Rs.3500/-
03035 15907 21938 23458 37258
45878 49253 68827 78549 95654
4th Prize Rs.200/-
0593 1342 2796 2805 4969 5670 5942
6523 8828 8835
5th Prize Rs.100/-
1222 1422 3191 3938 4084 5113 6208
6299 7136 8366
6th Prize Rs.50/-
0061 1262 2697 4202 6115 8053 9217
0102 1347 2703 4353 6424 8180 9246
0163 1373 2883 4558 6470 8192 9261
0176 1576 2940 4922 6597 8234 9340
0249 1686 3010 5111 6882 8269 9365
0261 1741 3137 5339 7045 8434 9374
0287 1867 3237 5486 7254 8482 9448
0463 1900 3471 5499 7318 8777 9602
0579 2091 3483 5581 7401 8793 9656
0716 2117 3492 5807 7407 8859 9911
0851 2123 3524 5847 7462 8880
1007 2125 3699 5865 7522 8908
1082 2152 3844 5888 7588 8958
1098 2154 4029 5914 7840 8971
1134 2337 4150 5916 7869 9172

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:15/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 276404
2nd Prize Rs.7000/- 98284
3rd Prize Rs.3500/-
19514 21815 32422 43635 54254
65110 65950 76615 87313 98724
4th Prize Rs.200/-
0129 0317 1819 2304 2668 3467 4125
4267 5364 7420
5th Prize Rs.100/-
2649 2834 4615 4779 5370 5941 6777
6970 8777 9263
6th Prize Rs.50/-
0156 2172 3457 4532 6738 8166 9352
0383 2249 3606 4626 6744 8175 9432
0435 2438 3632 4981 6950 8313 9583
0449 2523 3689 5100 7023 8541 9635
0466 2553 3712 5169 7025 8589 9648
0816 2619 3762 5216 7077 8618 9784
0959 2709 3796 5296 7342 8638 9789
1076 2809 3825 5414 7380 8933 9860
1098 2965 3935 5436 7467 8983 9949
1126 2978 4100 5444 7483 9020 9981
1134 3124 4116 5616 7521 9060
1166 3159 4144 5657 7791 9073
1189 3185 4459 5840 7825 9203
1236 3325 4504 5904 7850 9211
1253 3397 4527 6440 7934 9309

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 564223
2nd Prize Rs.7000/- 18912
3rd Prize Rs.3500/-
18688 29371 31165 31892 42142
53345 64458 75403 86498 97549
4th Prize Rs.200/-
0266 1341 1508 2036 2913 2935 3916
4211 4224 7283
5th Prize Rs.100/-
0667 0817 0967 3008 3481 4482 5330
8785 9451 9764
6th Prize Rs.50/-
0033 1452 3042 4628 5700 7078 8685
0330 1505 3123 4639 5715 7164 8744
0415 1604 3380 4709 5901 7193 8824
0483 1611 3670 4755 5972 7267 8847
0551 1730 3792 4787 6040 7393 8848
0773 1860 3884 4810 6121 7887 8861
0910 1954 3927 4912 6155 7961 9033
1114 2035 3958 5135 6190 8130 9043
1148 2115 4002 5290 6193 8147 9341
1166 2194 4236 5364 6427 8331 9639
1186 2400 4328 5410 6592 8462
1305 2447 4345 5507 6738 8569
1345 2567 4484 5571 6826 8576
1394 2941 4505 5575 6836 8582
1428 3036 4589 5637 7067 8667

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:16/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 543203
2nd Prize Rs.7000/- 36763
3rd Prize Rs.3500/-
04845 10487 18374 28004 28844
78159 78175 81015 91741 92504
4th Prize Rs.200/-
1325 1446 2262 2560 2755 4748 4936
6378 7637 8829
5th Prize Rs.100/-
2483 2637 2679 4024 4567 4671 4959
5345 7204 8663
6th Prize Rs.50/-
0078 1800 3086 4710 6394 7599 8981
0082 1862 3127 4722 6527 7740 9035
0673 1944 3303 4856 6708 7825 9066
0826 2168 3373 5051 6720 7923 9350
0983 2194 3379 5076 6772 8005 9495
0988 2242 3541 5217 6886 8197 9629
0999 2380 3707 5254 6950 8203 9764
1050 2570 3743 5294 6962 8206 9795
1065 2658 3887 5422 6983 8233 9871
1084 2838 4121 5571 6986 8334 9904
1278 2948 4194 5683 7003 8386
1456 2958 4230 5802 7245 8651
1495 3002 4354 6114 7273 8706
1559 3017 4372 6254 7420 8890
1796 3043 4575 6256 7477 8911

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 632736
2nd Prize Rs.7000/- 45674
3rd Prize Rs.3500/-
20132 20291 24268 31539 39880
79518 81143 84659 90598 92978
4th Prize Rs.200/-
1746 3145 3717 3792 5915 6969 8010
8327 8881 8951
5th Prize Rs.100/-
1305 1811 2291 2587 2976 3734 6995
7854 7863 8206
6th Prize Rs.50/-
0106 1680 2731 4766 5935 7297 9062
0145 1712 2837 4800 5938 7598 9064
0207 1838 3008 4843 6107 7803 9083
0217 1857 3152 4897 6136 8004 9195
0234 1868 3154 4904 6307 8114 9352
0272 1971 3511 4932 6624 8154 9360
0281 2114 3652 5052 6738 8188 9368
0308 2115 3690 5107 6803 8221 9510
0584 2205 3696 5221 6809 8397 9656
0616 2240 3820 5249 6830 8500 9990
0635 2277 3849 5346 6873 8544
0847 2333 4051 5423 6899 8799
0969 2370 4160 5615 6900 8876
1015 2514 4425 5803 7007 8908
1430 2719 4759 5859 7291 8995

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:16/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 237842
2nd Prize Rs.7000/- 59129
3rd Prize Rs.3500/-
15223 26330 37477 48513 59819
61909 72618 83739 94102 94643
4th Prize Rs.200/-
0468 1262 1301 2574 2604 3283 6963
7637 7763 8114
5th Prize Rs.100/-
0452 0839 1215 2974 3395 5758 6268
6916 8346 9088
6th Prize Rs.50/-
0019 1360 2972 4946 5810 7881 9197
0143 1407 3194 5099 6274 8030 9222
0479 1597 3295 5150 6341 8046 9534
0482 1652 3434 5153 6411 8047 9733
0508 1772 3488 5189 6480 8071 9747
0549 1863 3554 5227 6691 8230 9827
0675 1875 3827 5313 6721 8490 9831
0747 1878 4002 5430 6816 8585 9898
0853 1882 4253 5511 6822 8832 9987
0955 2044 4350 5580 6899 8860 9998
0993 2091 4444 5588 6990 8903
1148 2191 4640 5773 7168 8954
1247 2456 4651 5795 7270 8985
1327 2557 4668 5800 7357 9135
1333 2842 4823 5802 7625 9153

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 214174
2nd Prize Rs.7000/- 58727
3rd Prize Rs.3500/-
14462 25394 36399 47556 58196
69610 71621 82403 93106 93485
4th Prize Rs.200/-
0242 0763 1099 2841 3060 3731 4643
5323 6777 8746
5th Prize Rs.100/-
0038 0772 3426 5651 5803 6084 6206
6949 7370 7639
6th Prize Rs.50/-
0147 1542 2969 3892 6334 7412 8833
0157 1547 3141 4284 6390 7499 8990
0177 1675 3147 4355 6443 7590 9096
0211 2039 3319 4509 6515 7593 9197
0220 2063 3326 4516 6519 7707 9288
0278 2073 3418 4585 6570 8002 9522
0616 2089 3419 4684 6596 8052 9653
0744 2101 3467 4870 6622 8077 9712
0826 2132 3488 4948 6717 8083 9894
0906 2651 3602 5167 6749 8115 9903
1166 2715 3675 5485 6834 8167
1181 2740 3703 5644 7067 8200
1205 2769 3748 5914 7076 8335
1243 2782 3815 6174 7250 8354
1463 2911 3865 6321 7309 8707

# శివరాత్రిని మరిపించిన శ్రీకాళహస్తి

## పండగ సెలవులతో భారీగా పెరిగిన భక్తుల రద్దీ



శివయ్య దర్శనం కోసం ఆలయంలో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనులతో కిట కిట లాడింది. సాధారణంగా తమిళనాడు,కర్నాటకల నుంచి భక్తులు తండోపతండాలుగా శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకోవటం ఆనవాయితి. వరుసగా సంక్రాంతి పండగ సెలవులు రావటంతో శివయ్య దర్శనానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శివరాత్రిని మరిపించే విధంగా భక్తులు తరలి వచ్చారు. ఎటు చూసినా శివనామ శ్మరణతో మార్మోగింది. ప్రభుత్వాలు మారుతున్నా పాలకమండళ్లు వస్తున్నా సాక్షాత్తు ఈ నియోజక వర్గానికి మంత్రి ప్రాతినిద్యం వహిస్తున్నా కోట్లు ఆదాయాలు కుమ్మరిస్తున్న భక్తులకు బస సదుపాయం, పార్కింగ్ సదుపాయం లేక తల్లడిల్లుతున్నారు.కొత్తగా నిర్మించిన 125గదుల సత్రాల సమాచారం ఇవ్వటంలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనబడుతుంది.

ఆదివారం రాత్రి నుంచే పట్టణంలోని అన్ని అతిథి గృహాలు నిండాయి. ఎక్కడా బస సదుపాయం లేక భక్తులు చలిలో తిప్పలు పడ్డారు. పలువురు సుధపద మండపమే స్టార్ హోటల్స్‌గా భావించి ముడుక్కున్నారు. శని,ఆది,సోమవారాల్లో రాహు కాలంలో ఇసుకేస్తే రాలనంత జనం వస్తారు. సోమవారం కనుమ పండగకావటంతో చుట్ట పక్కల గ్రామాలనుంచివచ్చిన భక్తజనం మధ్యాహ్నం పలువురు దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తాము తెచ్చుకున్న పులిహోర,ఇతర ఆహారాన్ని కోట మండపం, స్థుపద మండపంలో భోంచేయటం కనిపించింది. ఆదివారం రాత్రి నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని లాడ్జిలు, అతిథి గృహాలు ఫుల్ అయ్యాయి.ఓ వైపు వాతావరణం చలిపులి మంచు కురిపిస్తున్నా తమిళనాడు నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. సువర్ణముఖి నదిలో నీరు నిల్వ ఉండటంతో ఎంచక్కా స్నానమాచరించి జలవినాయకుని దర్శించుకొని మోక్షగోపురం గుండా వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు. ఉదయం రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తండోపతండాలుగా భక్తులు బారులు తీరారు. రూ 500 వద్ద రద్దీ అధికంగా కనబడింది. అలాగే రూ.750 పూజల వద్ద నుంచి టిక్కెట్లు జారి చేసే కౌంటర్ వరకు భక్తులు రాహుకాల సమయంలో పూజలు జరిపించుకొనుటకు నిరీక్షించటం కనబడింది.ఆలయ ఆవరణలో ఎక్కడ చూసినా భక్త జన సందోహం కనబడింది. భక్తుల సౌకర్యార్థం గతంలో పని చేసిన ఇఓ వికెసాగర్‌బాబు స్థుపద మండపం నుంచి సన్నిధి వీధి వరకు గల దేవస్థానం దారిలో శాశ్వత చలువ పందిళ్ళు వేయించారు. దాంతో భక్తులు చలువ పందిళ్ల కింద తలదాచుకున్నారు.అలాగే మంచినీటి సదుపాయం కల్పించటంతో సెదతీర్చుకున్నారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన పథకంలో వేలది మందికి భోజన వసతి కల్పించారు.

**క్యూలైన్లలో భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజుల నుంచి విశేష సంఖ్యలో తమిళనాడు, కర్నాటక నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. పాఠశాలలు కళాశాలకు పండగ సెలవులు రావటం, ఆలయాల సందర్శనకు తల్లి దండ్రులు చొరవ చూపినట్లు తెలుస్తుంది. అయితే వారికి బస సదుపాయం కల్పించటంలో దేవస్థానం అధికారులు నిస్సహాయతను వ్యక్తంచేస్తున్నారు. దక్షిణ గోపురం నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుంది. కొత్తగా ఆలయంలోఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల పద్ధతి చక్కగా నడుస్తుంది. భక్తులు అభిషేకాల సమయాల్లో తప్ప మిగిలిన సమయాల్లో ఎంతో చక్కగా దర్శనం చేసుకుంటున్నారు.

**కాలభైరవ ఆలయంలో భక్తుల సందడి:**

శ్రీకాళహస్తి ఆలయానికి వచ్చే భక్తుల్లో అధిక శాతం మంది పరిసరాల్లోని అనుబంధ ఆలయాలకు వెళ్ళి దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దక్షిణ భాగాన ఉన్న శుకబ్రహ్మాశ్రమం, మణికంఠేశ్వ రాలయం,దక్షిణ కాళిమాత ఆలయం, కాలభైరవ ఆలయం, వేయి లింగాల కొనలకు విశేష సంఖ్యలో వెళుతున్నారు.



ఎత్తైన తొండవరం, వాకలగరువు ప్రభలు

# వైభవంగా ప్రభల తీర్థ మహోత్సవం

## జగ్గన్నతోటలో కొలువుదీరిన ఏకాదశరుద్రులు, తీర్థానికి పోటెత్తిన భక్తజనం

**అంబాజీపేట, జనవరి 16,ప్రభాతవార్త :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కనుమనాడు నిర్వహించే ప్రభల తీర్థాలు అంబాజీపేట మండలంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోటలో నిర్వహించిన ప్రభల తీర్థ మహోత్సవం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.సుదూర ప్రాంతాలనుండి వేలాది మంది భక్తులు తరలిరాగా ఒకే చోట కొలువైన ఏకాదశరుద్రులను ఒకసారి దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా విచ్చేసారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఎండ్లబండ్లపై పచ్చని వరిచేల మధ్య నుండి పయనించే రమ్యమైన దృశ్యాలను చూసేందుకు రెండు కనులు చాలవంటే అతిశయోక్తే... ఏకాదశరుద్రులలో గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం రుద్రప్రభలు జగ్గన్నతోట తీర్థనంకు వచ్చే సమయంలో దారిపొడవునా పిల్లకాలువలను, పచ్చని వరి చేలను తొక్కుకుంటూ,నిండుగా పారుతున్న ప్రధాన పంటకాలువ (అప్పర కౌశిక) నుండి ప్రభలను స్థానికులు తమ భుజాలపై మోసుకుంటూ కాలువను దాటించి,మరల తిరిగి వెళ్ళే సన్నివేశాలను చూసేవారికి ఒళ్ళు జలదరించింది.ఎక్కడా ఏవిదమైన అపశృతి దొర్లకుండా ప్రభలను భుజాలపై మోసుకుంటూ తీర్థం జరిగే ప్రదేశానికి తీసుకువస్తున్న దృశ్యాలు కనులారా చూడాల్సిందే..జగ్గన్నతోటలో కొలువైయున్న ఏకాదశరుద్రులను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం తదితరులు దర్శించుకున్నారు.

**రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ప్రభలు :**

ప్రభలతీర్థ మహోత్సవాల్లో ముఖ్యంగా తొండవరం ( 51అడుగుల ఎత్తు), వాకలగరువు (52 అడుగుల ఎత్తు) ప్రభలు రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ప్రభలుగా గుర్తింపబడ్డాయి.ఇంత ఎత్తైన ప్రభలను తయారు చేయడం, వాటిని స్థానిక యువకులు భుజస్కంధాలపై ఎత్తుకుని కొబ్బరితోటలు, అప్పరకైశికలు దాటుకుంటూ సాకుర్రు గున్నేపల్లి సెంటర్‌లో తీర్థం జరిగే ప్రదేశానికి తీసుకురావడం ఎంతో శ్రమతో కూడిన పని.అయితే భగవాదనుగ్రహంతో ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా అవలీలగా మోసుకుపోతారు.అలాగే వీటికి బాసటగా పిల్ల ప్రభలను కొలువుదీరుస్తారు.వీటిని స్వయంగా 10 నుండి 15 ఏళ్ల వయస్సు ఉన్న చిన్నారులు తయారు చేస్తారు.సాకుర్రు గున్నేపల్లి రుద్రప్రభను వీటితో పాటు కొలువుదీరింది.ఎత్తైనప్రభలను తిలకించేందుకు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశరుద్రుల తీర్థనకు వెళ్లే వారు ముందుగా వీటిని దర్శించుకుంటారు.

# తెలంగాణ రాష్ట్ర జెన్‌కో యస్‌ఇగా ఆదినారాయణ



**రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక గ్రామానికి చెందిన గిరిజన ఉద్యోగి మంపా ఆదినారాయణ తెలంగాణా రాష్ట్ర జెన్‌కో విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్‌గా పదోన్నతిని పొందారని సర్పంచ్ తొంటా ఆదిరాజు, మంపా కన్నయ్యలు తెలిపారు. మారేడుబాక మాజీ సర్పంచ్ మంపా వెంకన్న, నూకాలమ్మ దంపతుల కుమారుడు అయిన ఆదినారాయణ ఇంటర్మీడియట్ విద్యను కాకినాడ ఐడియల్ కాలేజీ, ఇంజనీరింగ్ జెయన్‌టియులో విద్యాభ్యాసం సాగింది. జెన్‌కో లో మోతుగూడెం, పాల్వంచ, మణుగూరు, అడ్డతీగల, శ్రీశైలంలో పనిచేసారు. ప్రస్తుతం ఎస్‌ఇగా శ్రీశైలంలో విధులను నిర్వహిస్తున్నారు.

# ఒంటిమిట్టలో ఘనంగా పార్వేటి ఉత్సవం



**రాజంపేట అర్బన్, జనవరి 16 ప్రభాత వార్త :** ఆంధ్రా అయోధ్య ఒంటిమిట్టలో కనుమ పండుగను పురస్కరించుకొని సోమ వారం ఘనంగా పార్వేటి ఉత్సవాన్ని నిర్వహించారు. కోదండరామాలయంలో సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు అనంతరం గ్రామో త్సవం నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో ఊరేగింపు అనంతరం స్వామిని సాంప్రదాయంగా కొండపైకి పార్వేటి ఉత్సవ మండపంవద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజల అనంతరం పార్వేటి ఉత్సవాన్ని నిర్వహించారు.

# ముందుగా వచ్చిన ఉత్సవం, హారతులివ్వలేని భక్తులు

## దారిమళ్లిన ఉత్సవంతో అధికారుల తీరుపై విమర్శలు



గిరిప్రదక్షిణ సాగుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారుల తీరుతో శివ భక్తుల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. సమయ పాలనను పాటించకపోవటం ఉదయాన్నే గిరి ప్రదక్షిణను ప్రారంభించటం అలాగే జయరామారావు నుంచి ఎన్‌టిఆర్‌నగర్‌లోకి వెళ్ళాల్సిన ఉత్సవంను ఆ ప్రాంతంలో మృతదేహం ఉండటంతో దారి మళ్లింపుతో భక్తుల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. ఆలయంలో రాజకీయ నాయకుల మెప్పు కోసం దేవస్థానం అధికారులు 'సంప్రదాయాలకు స్వస్తి' చెబుతున్నారు.దాంతో భక్తులు, పరిశీలకుల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. స్వామి అమ్మవార్ల ఉత్సవం సందర్భంగా ముందుజాగ్రత్తగా అధికారులు, సిబ్బంది పరిశీలించుకోవాల్సి ఉంది. సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంది.కానీ అలాంటి సమయస్పూర్తి, సంయమనం లేకపోవటంతో నిత్యం దేవస్థానం అధికారుల తీరుపై విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

**ఉత్సవాలు భక్తుల కోసమా? నాయకుల మెప్పుకా?!**

శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహిస్తున్న ఉత్సవాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, ఇక్కడి ఆచార వ్యవహారాలకు సంబందించి అర్చకులు, అధికారులు ముందుగానే నాయకుల దృష్టికి తీసుకురావాలి.కానీ అలాంటి చర్యలు ఇక్కడ జరగటం లేదు. దాంతో ప్రతి ఉత్సవానికి సంబంధించి అధికారులు, అర్చకులు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. చలికాలంలో సంక్రాంతి కనుమ సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణను ఉదయం 9గంటల సమయంలో ప్రారంభించేవారు. దేవస్థానం సోమవారం ఉదయం 7గంటలకే ఆలయంనుంచి స్వామిఅమ్మవార్లను బయల్దేరిం చారు. దాంతో స్థానికులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని హారతులిచ్చే పరిస్థితి లేకుండా పోయింది.

**ఏర్పాట్లు బ్రహ్మాండం:**

గిరి ప్రదక్షిణతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆర్‌డిఓ రామారావు, ఇఓ వికెసాగర్‌బాబులు రాగా ఏర్పాట్లులో బ్రహ్మాండంగా చేసారు. ఈ ఏడాది కొత్తగా గిరి ప్రదక్షిణతో పాటు కోలాటాలు, సంప్రదాయనృత్యాలు, చెన్నై నుంచి ప్రత్యేకంగా రప్పించిన భక్తకన్నప్ప దళం పంచవాయిద్యాలు, మహిళలు పాల్గొన్న దృశ్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.అయితే ఈ సంబరాలను భక్తులు వీక్షించుటకు ముందు సమాచారం లేకపోవటంతో అధికారులు,నాయకులకే పరిమితమైంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గిరి ప్రదక్షిణ సందర్భంగా జయరామావు వీధిలోనుంచి వెలమపాళెం, ఎన్‌టిఆర్, తెలుగుగంగ కాలనీ మీదుగా ఉత్సవం సాగాలి. అయితే ఎన్‌టిఆర్‌నగర్‌లో సోమవారం వేకువ జామున హత్య జరిగింది. గిరిప్రదక్షిణ సందర్భంగా ముందస్తు సమాచారంను అందించాలి. దారిలో ఎద్దైనా అవాంతరాలు జరిగాయా? అనే అంశాలను పరిశీలన చేసుకోవాలి. ఒక వేళ హత్య జరిగినప్పుడు ముందుగానే పోలీసులకు సమాచారం అందించి ఉంటే శవాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి ఉండే వారు.కానీ అలా చేయలేదు. స్వామి అమ్మవార్లను జయరామారావు వీధికి వచ్చిన తరువాత సమాచారం అందుకున్న అధికారులు 'ఉత్సవాన్ని' దారి మళ్లించారు.

# మామండూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి, ఏడుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**రేణిగుంట, జనవరి 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మామండూరు వద్ద కడప-రేణిగుంట జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఏడుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. లారీ డ్రైవర్ లారీని రోడ్డుపై నిర్లక్ష్యంగా ఆపడం కారు డ్రైవర్ వేగంగా వచ్చి లారీని ఢీకొనడం వల్ల ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం, మరో ఏడు మంది గాయాలపాలవడం సంభవించిందని స్థానికులు అంటున్నారు. వివరాలు ఇలా... హైదరాబాద్‌కు చెందిన నాగేష్, శ్రవణ్, లక్ష్మీనారాయణ, అపర్ణ, స్వాతి, సంజన, రాధిక, శరత్‌కుమార్ కారులో డ్రైవర్ శీనులు తిరుమల, తిరువన్నామాలై, తదితర ప్రాంతాలను దర్శించడానికి బయలుదేరారు. మీరు వస్తున్న కారు రేణిగుంట మండలం కుక్కల దొడ్డి గ్రామం దాటి మామండూరు సమీపిస్తుండగా రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జయింది. నాగేష్(47), శ్రావణ్(19) అక్కడికక్కడే మృతి చెందారు. ఏడు మంది గాయపడ్డారు. వీరిలో సంజన(19) పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న రేణిగుంట అర్బన్ సీఐ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ ఈశ్వరయ్య తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలంకు చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

# తిరుమలలో మినీ అన్నదానం కాంప్లెక్స్!

## కాలినడక భక్తుల కోసం ఎంబిసి ప్రాంతంలో ఏర్పాటు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు చేరుకునే కాలినడక భక్తులకు సౌకర్యంగా ఎంబిసి ప్రాంతంలో మినీ అన్నదానం కాంప్లెక్స్ ఏర్పాటు దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కార్యాచరణ రూపొందించింది. ఇందుకు ఎంబిసి ప్రాంతంలో అవసరమైన స్థలాన్ని ఎంపికచేసి ఆ స్థలాన్ని అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేపనులు చేపట్టేందుకు అధికారులు సిద్దమవుతున్నారు. ఈ ప్రాంతంలో మినీఅన్నదానం కాంప్లెక్స్ సిద్ధమైతే రానున్న మార్చినాటికి చంద్రగిరి సమీపంలోని శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టుదారి నుంచి కాలినడకన కొండకు చేరుకునే భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఈ అన్నదానం కాంప్లెక్స్ సేవలు అందుతాయి. తిరుమలకు వచ్చే భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా రుచికరమైన అన్నప్రసాదాలను మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో రోజుకు సరాసరి 60వేలమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమలలో ఇప్పటికే పలుప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థమ్ అన్నప్రసాద కౌంటర్లను ఏర్పాటుచేసి భక్తులు ఆకలితో అలమటించకుండా చూస్తోంది. ఇప్పుడు తాజాగా శ్రీవారిమెట్లు మార్గంలో కాలినడకన వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా అన్నప్రసాదం అందించేందుకు ఏకంగా మినీ అన్నదానం కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టనుంది. దీనివల్ల రోజుకు సరాసరి 15వేలమంది వరకు భక్తులకు ఈ సేవలు అందనున్నాయి. నడచివచ్చే భక్తులు కొండపైకి చేరుకోగానే ఎంబిసి వద్ద అన్నప్రసాదం స్వీకరించే అవకాశం కలగనుంది.

# చంద్రబాబు కొంతమంది వ్యక్తులను ఇంకా నమ్ముతున్నారు: ఎంపి కేశినేని

## వచ్చే ఎన్నికల్లో తన తమ్మునికి ఎంపి సీటిస్తే మద్దతు ఇవ్వను





**విజయయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కొంతమంది వ్యక్తులను ఇంకా నమ్ముతూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు, టిడిపి నేత కేశినేని శ్రీనివాస్(నాని) ఆవేదన వ్యక్తం చేసారు.తన తమ్ముడి లాంటి సెక్స్‌రాకెటర్లు, కాల్ మనీ మాఫియా లీడర్లు,చార్లస్ శోబ్‌రాజ్ కన్నా హీనమైన వాళ్లను చంద్రబాబు ఎవ్వరి మాటలో విని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.పార్టీ అంటే తనకు గౌరవం,అభిమానమన్నారు.టిడిపి అభ్యర్థిగానే తాను గెలిచానన్నారు. తాను చేసిన మంచి పనులు నచ్చి జనం తనకు అండగా నిలిచారన్నారు. పార్టీలో అతి ప్రముఖులుగా ముద్రలు వేసుకున్న నాయకులు ఎన్నికల్లో గల్లంతయ్యారన్నారు.వాళ్లకి మళ్లీ గెలిచే అవకాశాలు లేవన్నారు. వాళ్ల మాటలకు ప్రాధాన్యతను ఇస్తే తాను ఎలా మద్దతును ఇస్తానన్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన వార్డు మాజీ కౌన్సిలర్ కొంగర కాలేశ్వరరావు వర్ధంతి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ నాయకున్ని తాను గౌరవిస్తానన్నారు.తనకు టిక్కెట్ ఇవ్వకుండా ఎవ్వరికి ఇచ్చిన మద్దతును ఇస్తానన్నారు.అంతే తప్ప తన తమ్ముడికి సీటు ఇస్తే మద్దతు ఇవ్వనన్నారు. పార్టీ కార్యకర్తల సమావేశాలకు ప్రోటోకాల్ పాటించకుండా అతన్ని ఎలా ఆహ్వానిస్తున్నారు .పార్టీ నేతలకు ఇవి పట్టవా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు పోటీ చేసే అవకాశం ఉందన్నారు.సీటు ఆశించవచ్చునన్నారు. దావూద్ ఇబ్రహీం, రియల్ ఏస్టేట్ మోసగాడు, చీటరు,పేకాట క్లబ్బులు నిర్వహించే కేశినేని చిన్ని ఎంపీ అభ్యర్థా? నేను మద్దతు ఇవ్వాలా? అది జరుగదన్నారు. తెలుగుదేశం పార్టీని ప్రక్షాళన చేయాలని,లేని పక్షంలో పరిస్థితి ఎప్పటిలా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలోనే కొందరు టిడిపి కార్యకర్తలతో ఆయన ప్రైవేటుగా మాట్లాడుతూ పార్టీ పరిస్దితి ఇలా ఉంటే, ఎవ్వరితో పొత్తులు పెట్టుకున్నా మళ్ళీ జగనే వస్తాడని కేశినేని వ్యాఖ్యానించారు.తనకు రాజకీయాల పట్ల ఒక స్పష్టత్తో వచ్చానన్నారు.మంచి చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అవతల ఉంది వ్యూహకర్త,.ఆచితూచి అడుగు వేస్తాడు.మన నేత ఎవ్వరోచెప్పిందింటాడని నాని మిత్రులతో అన్నట్లు సమాచారం.కేశినేని నాని తన మాటల్లో మాజీ మంత్రి దేవినేని ఉమా,మాజీ ఎంఎల్‌సీ బుద్ద వెంకన్నపై మండిపడ్డారు. టిడిపి స్థానిక ఇంచార్జ్,మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య నాని సోదరుడు కేశినేని చిన్నికి మద్దతు ఇస్తున్నారు.పార్టీ ప్లేక్సీలపై నాని ఫోటో బదులుగా చిన్ని ఫోటో వేస్తున్నారు.

# శివరాత్రిలో మా 'పెళ్లికి' రండి

## ముక్కోటి దేవతలకు శివపార్వతుల ఆహ్వానం

## కన్నుల పండువగా గిరి ప్రదక్షిణం



గిరి ప్రదక్షిణకు బయలు దేరిన స్వామి అమ్మవార్లు, పాల్గొన్న ఎంఎల్ఎ, చైర్మెన్,ఆర్‌డిఒ, ఇఒ

**శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త:** భక్తి భావానికి ప్రతీకగా ఉన్న దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నెల రోజుల పాటు ప్రతి రోజూ వేకువ జామున గొబ్బెమ్మ సింహవాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వగా ధనుర్మాసం చివరి రోజు స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణం కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగే తమ వివాహానికి 'రమ్మని'పిలుపుగా అభివర్ణిస్తారు. ఈ మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులు కన్నుల పండువగా నిర్వహించాలని తన సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు ఏర్పాట్లు జరిగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లనను కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేశారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి రాగా ఆయనతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆర్‌డిఓ రామారావు, ఇఓ వికెసాగర్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేకాహ్వానితులు, వైకాపా శ్రేణులు వెంట రాగా ఉత్సవం ప్రారంభం అయ్యింది. ఎంఎల్ఏ,చైర్మెన్ చెరోవైపు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ అలంకార మండపం వరకు వచ్చారు.అక్కడ నుంచి బోయిలు స్వామి అమ్మవార్లను గిరిప్రదక్షిణకు సాగించారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామానికి చెందిన నీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి కూడా వేరుగా మరో పల్లకిలో నీలకంఠేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ సాగింది. ప్రతి ఏడాది రెండు సార్లు నిర్వహించే గిరిప్రదక్షిణకు చుట్టూపక్కల గ్రామాల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంటుంది. గతంలో గిరిప్రదక్షిణ శ్రీకాళహస్తి నుంచి లక్ష్మీపురం వరకు తారు రోడ్డు మీద సాగేది.

ప్రస్తుతం శాసనససభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో పట్టుదలతో రూ.18కోట్లు వెచ్చించి 21 కిలో మీటర్ల సిమెంటు రోడ్డును నిర్మించటంతో ప్రత్యేకత సంతరించుకుంది. దాంతో గిరిప్రదక్షిణలో పూర్వ వైభవం చోటు చేసుకుంటుంది. పనసకోన లోని దేవతల్ని కూడా దర్శించుకుంటున్నారు. హర హరా అంటూ తీర్థాన్ని తలపై చల్లుకుంటున్నారు. ఏడాదిలో రెండు సార్లు సంక్రాంతి సందర్భంగాను, మహాశివరాత్రి పర్వదినాల్లో చివరిరోజు గిరి ప్రదక్షిణ నిర్వహిం చటం ఆనవాయితిగా ఉండేది. మారిన కాలాను గుణంగా భక్త బృందం ప్రతి పౌర్ణమికి కూడా రాత్రి వేళల్లో తమిళనాడులోని తిరువణ్ణామలైలో లాగా గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నారు. దాంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

**హర హర మహాదేవ శంభోశంకరా అంటూ..**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి ఏడాది నిర్వహించే గిరి ప్రదిక్షణను సోమవారం ఉదయం ఆలయం నుంచి గొబ్బెమ్మ పుర ప్రదర్శన తరువాత ఆలంకార మండపంలో చక్కగా సోమాస్కందమూర్తిని అలంకరించి మంగళవాయిద్యాలతో ప్రారంభించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆర్‌డిఓ రామారావు,ఇఓ వికెసాగర్‌బాబు ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ఎఇఒ సతీష్‌మాలిక్, వెంటరాగా గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. వెంట సూపరింటెండెంట్ శ్రీనివాసులు రాజు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరి యాదవ్, నాగభూషణం,సుదర్శనం వెంటరాగా సిబ్బందితో కలసి ముందుకు సాగారు. గిరి ప్రదక్షిణం సాగే మార్గంలో భక్తుల సౌకర్యార్థం మంచినీళ్ళు భోజన వసతులు కల్పించారు. అంగరంగ వైభవంగా ప్రదక్షిణం సాగింది.

**ముక్కోటి దేవతలకు ఆహ్వానం:**

సంక్రాంతి సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణ కైలాసగిరుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే 'పార్వతీ పరమేశ్వరులు కళ్యాణానికి' పిలుపుగా అభివర్ణిస్తారు. తరువాత నిర్వహించే గిరిప్రదక్షిణ వచ్చిన అతిథుల్ని మళ్లీ తమ స్వస్థానాలకు చేర్చేదే అని చెబుతారు.

ఈ ఏడాది గిరి ప్రదక్షిణ పాలకులు, అధికారుల పర్యవేక్షణలో అంగరంగవైభవంగా సాగింది. మార్గంలో విశేష సంఖ్యలో స్వామి అమ్మవార్లకు పూజలు, హారతులిచ్చారు.దారి పొడవునా సంక్రాంతిశోభ ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులతో స్వామి అమ్మవార్లకు స్వాగతం పలికారు. భక్తులు గ్రామస్తులు టెంకాయ నీళ్ళు, గుగ్గుళ్లు, పులిహోర నైవేద్యాల, ప్రసాదాలు వితరణ చేశారు. దేవస్థానం తరఫున మజ్జిగ కేంద్రాలు, పండ్లు అందజేశారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా బెల్గాం-సికింద్రాబాద్-బెల్గాంల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 16 ప్రభాతవార్త:** ప్రయాణికుల డిమాండ్ మేరకు బెల్గాం- సికింద్రాబాద్- బెల్గాంల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి నుంచి ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రాణాంతక కోవిడ్-19కు ముందు కొల్లాపూర్- మణుగూరు-కొల్హాపూర్‌ల మధ్య తిరిగిన కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ స్థానంలో ప్రయాణికుల డిమాండ్, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాజాగా, ప్రస్తుతం బెల్గాం- సికింద్రాబాద్- బెల్గాంల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నామ న్నారు. బెల్గాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07335 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17 మంగళవారం (నేటి) నుంచి మార్చి 30 వరకు ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. ప్రతి రోజు మధ్యాహ్నం 01-10 గంటలకు బెల్గాం నుంచి బయల్దేరి మరుసటి రోజు తెల్లవారు జామున 5:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి బెల్గాం వెళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 18 బుధవారం నుంచి మార్చి 31 వరకు ప్రతి రజు రాత్రి 10:20 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 3:55 గంటలకు బెల్గాం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖానాపూర్, లోండా, ఆల్నావార్, ధార్వాడ్, హుబ్లీ, గదగ్, కొప్పళ, హొస్పేట్, తోరణగల్లు, దరోజి, బళ్లారి, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం రాయచూరు కృష్ణా, యాద్గిర్, సూలేహళ్లి, చిత్తాపూర్, మల్ఖాయిడ్, రోడ్, సెరం, తాండూరు, వికారాబాద్, లింగంపల్లి బేగంపేటలలో నిలుస్తాయి.

వార్త

సముద్ర తీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని, తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# పర్యావరణ పరిరక్షణే పరిష్కారం!

'తమలపాకుతో నువ్వొట్లంటే, తలుపు చెక్కతో నేనట్లంట అన్నట్లుగా ఉంది మానవుడి చర్యలకు ప్రతిచర్యలుగా ప్రకృతి వ్యవహరిస్తున్నతీరు. పర్యావరణానికి మానవుడు ఎంత నష్టం చేస్తున్నాడో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రకృతి విరుచుకుపడుతున్నది. ఇప్పుడు తాజాగా ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్‌లో నేల కుంగిపోయి నివాసగృహాల్లో ఏర్పడిన పగుళ్లు సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి. ఆ భవనాలు ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చునని, భూమి కుంగుబాటు, మరికొన్ని ఇళ్లకు కూడా వ్యాపించవచ్చునని సంకేతాలు వెలువడడంతో అక్కడి నుంచి ప్రస్తుతం పెద్ద సంఖ్యలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సహాయకచర్యలను ప్రధానమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరొకపక్క డెహ్రాడూన్‌లోని వాడియా హిమాలయ భూగర్భశాస్త్ర సంస్థ, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఐఐటిరూర్కీ తదితర పరిశోధక బృందాలు సంయుక్తంగా ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఉన్నత అధికారవర్గాలతో కలిసి జోషీమఠ్‌లో చేపట్టాల్సిన చర్యలపై కసరత్తు మొదలుపెట్టారు. ప్రకృతితో పాటు మానవుడి చర్యల కారణంగా ఈ విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నాయనేది కాదనలేనివాస్తవం. ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్ భారతదేశానికి సంబంధించి ఎంతో పవిత్రమైన ప్రదేశంగా హిందువులు భావిస్తారు. ఆది శంకరాచార్యులు స్థాపించిన నాలుగు మఠాలలో ఉత్తరాదిన జోషీమఠ్ చాలా ముఖ్యమైనది. హిమాలయపర్వత సానువుల్లో ఉన్న ఈ మఠానికి ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉంది. కేదారినాథ్, బద్రినాథ్‌లకు ఈ మఠం ముఖద్వారంగా భావిస్తారు. ఇప్పుడు అలాంటి పవిత్రమైన మఠం ఉనికే ప్రశ్నార్థకంగా మారడంతో అందరిలో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇది ఇప్పటికిప్పుడు జరిగిన విపత్తు కాదని, గత కొన్నేళ్లుగా అక్కడ ఆప్రాంతంలో అభివృద్ధి కోసమో, లేక ఇతర కారణాలతో ఇష్టానుసారంగా తవ్వకాలు, నిర్మాణాలు జరగడంవల్ల ఈవిపత్తు దాపురించిందని పర్యావరణ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. వాస్తవంగా ఈ మఠం సమీపంలో దాదాపు ఐదువేల భవనాలు, నివాస స్థలాలు ఉండగా, ఇప్పుడు వాటిలో ఆరేడువందల భవనాలకు బీటలు వారాయి. అవి ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చునని నిపుణుల హెచ్చరికలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉరుకులు, పరుగులు పెడుతున్నాయి. విపత్కర నివారణ విభాగం నిపుణులతో చర్చలు జరిపిన ప్రధానమంత్రి ఆ రాష్ట్రప్రభుత్వం సందర్శకులకు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో ఆ ప్రాంతంలో చేపట్టిన ప్రాజెక్టుపట్ల కూడా ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమయింది. ముఖ్యంగా ఉత్తరాఖండ్‌లో చేపట్టిన చార్‌ధామ్ రైల్వే ప్రాజెక్టుపై అప్పట్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బద్రినాథ్, కేధారినాథ్, యమునోత్రి, గంగోత్రిలను కలుపుతూ గఢ్వాల్ ప్రాంతంలో రైల్వేలైన్ నిర్మించాలని 2014లో కేంద్రం తలపెట్టింది. 327 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వేలైన్ 61సొరంగాలు, 59 వంతెనలు, 21 కొత్త రైల్వేస్టేషన్‌లు నిర్మించాలని 2024నాటికి పూర్తి చేయాలని పనులు ప్రారంభించారు. వాస్తవంగా చూస్తే గఢ్వాల్ ప్రాంతంలోనే రిషికేశ్-కర్ణప్రయాగ్‌లమధ్య మీటర్‌గేజ్ రైల్వేలైన్ నిర్మాణానికి 1925లోనే ఆనాటి బ్రిటిష్ పాలకులు సర్వే నిర్వహించారు. గఢ్వాల్ కొండలు చాలా పెలుసువైనవని విరిగిపడే అవకాశాలున్నాయని భూ విజ్ఞాన శాస్త్రజ్ఞులు అభిప్రాయం వెల్లడిస్తూ అప్పట్లో ఈ ప్రాజెక్టును తిరస్కరించారు. డార్జిలింగ్, సిమ్లా, ఊటీల్లో మీటర్‌గేజ్ నిర్మాణానికి అదే శాస్త్రజ్ఞులు అప్పట్లో ఆమోదించారు. వెనుకబడిన ప్రాంతంలో ఈ రైల్వే ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు జోరందుకుంటాయని కొందరు ఆహ్వానిస్తుంటే, మరికొందరు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వర్షాకాలంలో కుంభవృష్టిల వల్ల గఢ్వాల్ కొండచరియలు విరిగిపడుతుండడం సాధారణమైపోయింది. 2013జూన్‌లో కురిసిన వర్షానికి సమోలిజిల్లా కేధారినాథ్‌లో పెద్దసంఖ్యలో మరణాలు సంభవించిన వందల సంఖ్యలో జనం అదృశ్యమయ్యారు. ఇక 1970 జులైలో ఇదే జిల్లా రుద్రప్రయాగ్‌లో కురిసిన వర్షం తీవ్రవిషాధాన్ని మిగిల్చింది. ఈ ప్రాంతం భూకంపానికి నెలవేనని శాస్త్రజ్ఞులు ఎప్పటి నుంచో చెప్తున్నారు. గత వందేళ్లలో ఎన్నో చిన్న, పెద్ద, తీవ్రస్థాయి భూకంపాలు సంభవించాయి. ప్రధానంగా 1991,1999లో వచ్చిన రెండు భూకంపాలు భారీనష్టాన్నే కలిగించాయి. 1991 అక్టోబరులో సంభవించిన భూకంపం ఒక్కటే దాదాపు పదిహేనువందల మందికిపైగా ప్రాణాలు తీసింది. మరోపక్క ఉత్తరాఖండ్‌లో నలభైఐదుకుపైగా హైడ్రోపవర్ ప్రాజెక్టులు పనిచేస్తుండగా మరో రెండువందలకుపైగా ప్రతిపాదనలు ఉన్నాయి. వీటి నిర్మాణం కోసం భవిష్యత్తులో మరిన్ని పేలుళ్లు జరపవలసి వస్తుంది. అవి గఢ్వాల్ కొండల పటిష్టతను దెబ్బతీసే ప్రమాదముందని శాస్త్రవేత్తల హెచ్చరికలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసమే ప్రకృతి బీభత్సానికి కారణమవుతుందని శాస్త్రజ్ఞుల వాదనను ప్రస్తుతం జోషీమఠ్‌లో జరుగుతున్న పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. అక్కడేకాదు ప్రపంచవ్యాప్తంగా చూసినా భారతదేశంలో చూసినా వాతావరణంలో మార్పుల పెనుప్రభావాలు పుడమిపై విరుచుకుపడుతున్నాయి. ఆక్రమంలోనే ప్రకృతి విపత్తులు రోజురోజుకు పేట్రేగిపోతున్నాయి. ప్రకృతి విపత్తుల వల్ల గత యేడాది దేశవ్యాప్తంగా వేలాది మంది అసువులుబాసారు. మరెన్నో విధ్వంసాలు జరిగి లక్షలాది కోట్లరూపాయల నష్టం వాటిల్లింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాల పాలకులు సంయుక్తంగా ఆలోచించి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడుగులు వేయాలి.

మానవాళిని నాశనం చేసే మహాప్రళయం యుద్ధం. అది మతాన్ని, రాజ్యాన్ని, కుటుంబాలను నాశనం చేస్తుంది. అంతకంటే ఏ కీడయినా మేలే.



మార్టిన్ లూథర్

ఒకే శత్రువుతో అనేకసార్లు యుద్ధం చేయవద్దు. అలా చేస్తే నీ యుద్ధకళలన్నీ అతనికి నేర్పుతావు.



నెపోలియన్ బోనపార్టీ

# ప్రజావాక్కు



## ప్రజాధనం వృధా!

రాష్ట్ర హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటే కోర్టు తీర్పుఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృధాఅవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా పోతున్నది. ప్రజలు అసలు కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకువస్తుంది. కోర్టుతీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది? ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏమేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజలసౌలభ్యం కొరకువిజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్రప్రభుత్వాన్ని కోరి సంవత్సర కాలం గడిచిపోయింది. అయినా పభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందనలేదు. మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనేవిజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యం చేస్తే ముఖ్యమంత్రి గారి విశ్వసనీయత మరింత తగ్గుతుంది. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి

తీరప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికి విఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. సముద్రజలాల కాలుష్యాన్ని అరికట్టేవిషయంలో ప్రజల్లోఅవగాహన కల్పించాలి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యాన్ని అరికట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

## వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్లరద్దులో భాగంగా రద్దుఅయిన వెయ్యి రూపాయలనోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండువేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యినోటుని మాత్రం ప్రభుత్వంఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ళ క్రితమే రెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపార లావాదేవీల్లో ప్రజలు చాలారకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంగా రెండువేల నోటు కూడా మార్కెట్లో కనిపించకుండాపోయింది. బ్యాంకులు, ఎటిఎంలలో కూడా రెండువేల నోటు కనిపించడం లేదు. పెద్ద, పెద్ద వ్యాపారాలు, లావాదేవీల్లో ఐదువందల నోట్లని వాడటం చాలా అసౌకర్యంగా ఉంటోంది. ఇప్పటికైనా ప్రజల కనీస అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం వెంటనే కొత్త వెయ్యి రూపాయల నోటుని తయారు చేసి విడుదల చేయాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలోప్రభుత్వపాఠశాలల్లో మధ్యాహ్నభోజనపథకం అమల్లో పలుఅవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటినుంచిభోజనం తీసుకువస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరో కోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకు లకు ఆమేరకుపెంచకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించక పోవడం ప్రధానకారణాలు. వాస్తవపరిస్థితి ఇలాఉంటే ప్రభుత్వం జగనన్న గోరుముద్దలు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు అంటూ కోట్లరూపాయల ఖర్చుతో భారీ ప్రకటనలు ఇవ్వడం సిగ్గుచేటు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

## వైట్‌పేపర్ రివల్యూషన్

చైనీయులు దేశంలో తమకు ఏమాత్రం స్వేచ్ఛా స్వాతంత్య్రాలు లేవనిచెప్పేందుకు అనుసరిస్తున్న వైట్‌పేపర్‌రివల్యూషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. చైనాలో కొవిడ్‌ను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్‌ప్రభుత్వం తీసుకువచ్చిన జీరోకొవిడ్ పాలసీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. అక్కడివిద్యార్థులు, యువత ప్రభుత్వ తీరుకు నిరసనగా తెల్ల కాగితాలను ప్రదర్శిస్తూ నిరసనకు దిగుతున్నారు. అక్కడి వాస్తవపరిస్థితులను ప్రపంచానికి తెలియచేయడానికి ప్రయత్నిస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను తిట్టికొట్టి వేధించడం, తిప్పి పంపడం వంటి చర్యలు దారుణం.

-సి.చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక సుడిగుండంలో ప్రపంచం

అరాచక వాదం వలన ఏ దేశం అభివృద్ధి చెందదు. ప్రతీ దేశం తమకున్న వనరులతో ప్రజలకు మేలు చేయాలి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. అందివచ్చిన అవకాశాలను తెలివిగా వినియోగించుకోవాలి. యువశక్తి అభివృద్ధికి వరం. నైపుణ్యవంత మైన యువత వలన అభివృద్ధి శరవేగంతో ముందుకు దూసుకు పోగలదు. మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి. ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభ పరిస్థితులు భవిష్య ఆర్థికప్రణాళికల రూపకల్పనలు ఏవిధంగా ఉండాలో సూచిస్తున్నాయి. వర్తమాన ఆర్థికసంక్షోభం ప్రపంచానికి ఒక గుణపాఠం కావాలి. ఇకనైనా అన్ని దేశాలు అనవసరమైన అంశాలకు ప్రాధాన్యత నివ్వకుండా కలసికట్టుగా పనిచేసి ఈ ఆర్థిక సంక్షోభ సుడిగుండాన్ని దాటడానికి ప్రయత్నం చేయాలి.



సుంకవల్లి సత్తిరాజు

ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే ఎంతటి ధనిక దేశాలైనా చితికిపోక తప్పదు. పైగా ఆర్థికమాంద్యం నెలకొన్న కష్టకాలంలో కూడా అప్పులపై ఆధారపడి, దుబారా వ్యయం చేయడం వలన సంభవించే పరిణామాలు ఊహాతీతం. ప్రపంచంలోని పలు దేశాలు 'ఆర్థిక సంక్షోభం' అనే ఊబిలో కూరుకుపోయాయి. గత కొద్ది సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి వలన ఎన్నో రంగాలు ఆర్థికంగా దివాలా తీసాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా రష్యా, ఉక్రెయిన్ల మధ్య గత సంవత్సరం నుండి కొనసాగుతున్న యుద్ధం వలన చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇంధన రంగంలో స్వయం స్వావలంభన సాధించలేని దేశాలు చమురు ధరలను భరించలేక కకావికలమైపోతున్నాయి. వివిధ దేశాల్లో బ్యాంకింగ్ వ్యవస్థలు దివాలా తీసాయి. చమురు ధరల వలన అన్నిరంగాలు కుదేలైపోతున్నాయి. పాకిస్థాన్‌లో ముదిరిన ఆర్థికసంక్షోభం శ్రీలంకను తలపిస్తున్నది. ఉగ్రవాదానికి, ఆయుధాలకు విచ్చలవిడిగా ఆర్థిక వ్యయంచేసి, ఈ కష్టకాలంలో ప్రజల కనీస అవసరాలు తీర్చలేక పాకిస్థాన్ ఆర్థికంగా చిన్నాభిన్నమైపోయింది. వేర్పాటువాదం పెచ్చుపెరిగింది. ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైనది. అప్పుల కోసం అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థల చెంత పాక్ పాదాక్రాంతమవుతున్నది. కనీవినీ ఎరుగుని ఆర్థిక, రాజకీయ, వేర్పాటువాద ఛాయలు పాక్‌ను చుట్టుముడుతున్నాయి. భారత్‌పై ఏడు దశాబ్దాలకుపైగా సాగిస్తున్న ఉగ్రవాదం వలన పాక్ సాధించింది శూన్యం. చైనావలలో చిక్కుకుని తీవ్రంగా నష్టపోవడం వంటి పరిణామాలతో భవిష్య పాక్ ముఖచిత్రం అత్యంత భయంకరంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వెనిజులాలో ఆర్థికయుద్ధం కొనసాగుతున్నది. అరాచకాలు, హత్యలు, ఆకలిచావులు అక్కడ సర్వసాధారణ ప్రక్రియలుగా మారిపోయాయి. అక్కడి పాలకుల పుణ్యమా అని, 90శాతంపైగా ప్రజలు పేదరికంలోకి నెట్టబడ్డారు. వజ్రాలు, బంగారం, చమురు, నిక్షేపాలతో సుసంపన్న దేశంగా తులతూగవలసిన వెనిజులా నేడు ఒక శాపగ్రస్త దేశంగా రూపాంతరం చెందింది. ఆకలి కేకలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలతో ఆ దేశం అల్లకల్లోలంగా మారింది. ఇక మన పొరుగునున్న ద్వీపదేశమైన శ్రీలంకలో కొనసాగుతున్న ఆర్థిక సంక్షుభిత పరిస్థితులను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెట్రోల్, గ్యాస్ ధరలు పట్టపగలే చుక్కలను చూపిస్తున్నాయి. కరెన్సీ ముద్రణ కష్టాలను తీర్చలేదు. ఔషధాల కొరత, నిత్యావసర వస్తువుల కొరతతో రెండు కోట్ల జనాభా సతమతమవుతున్నది. పేద, ధనిక, అనే తారతమ్యం లేకుండా ఆహారం కోసం, ఇతర నిత్యావసర సరుకుల కోసం, అనునిత్యం భారీ క్యూలైన్లతో ప్రజానీకం విసుగెత్తిపోతున్నది. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. ప్రజల కనీస అవసరాలు తీర్చలేక పాలకులు పడే ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన అప్పులతో, వాటిపై వడ్డీలు కూడా చెల్లించలేక, ప్రజలకు ఆహారం అందించలేక అన్నమో రామచంద్ర అని అలమటిస్తున్న శ్రీలంక దారుణ ఆర్థికపతనం చెందింది. కొవిడ్, రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం వంటి కారణాలే కాకుండా ఇప్పటివరకు దూరదృష్టి లేని ఆర్థికపోకడల వలన ఒక్కసారిగా వివిధదేశాల ఆర్థిక వ్యవస్థల్లోని మేడిపండు లాంటి అంతర్గత స్వరూపం బహిర్గతమైనది. పాతకాలం నాటి కరడుగట్టిన ఛాందస భావాలతో, పనికి మాలిన సిద్ధాంతాలతో ఆర్థిక విధ్వంసమే తప్ప అభివృద్ధి సాధ్యంకాదన్న సంగతిని వర్తమాన పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. విద్య,




వైద్యం, ఉపాధి వంటి అంశాలపై దృష్టి సారిస్తేనే ప్రపంచ గమనం ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. ఆర్థిక వనరులను దుర్వినియోగపరచి, అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే వినాశనం తప్పదు. పాకిస్థాన్‌లో చోటుచేసుకున్న పరిణామాలు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. అఫ్ఘానిస్థాన్‌లో కొనసాగుతున్న తాలిబాన్ల అరాచకవాదం ఆధునికంలో ఆటవికత్వాన్ని మైమరపిస్తున్నది. అఫ్ఘానిస్థాన్ కొంత కాలం తాలిబాన్ల నుండి విముక్తి చెంది, అమెరికా కనుసన్నల్లో పనిచేసే ప్రభుత్వాలు ఏలుబడిలోఉంది. కాబట్టి అక్కడ కొంత కాలం విద్య, అభివృద్ధి వంటి కార్యక్రమాల వలన ప్రజలు సుఖవంతంగా జీవించగలిగారు. తాలిబాన్ల పునఃప్రవేశంతో పరిస్థితులు మొదటికొచ్చాయి. బ్రిటన్ 'బ్రెగ్జిట్' ఫలితంగా యూరోపియన్ యూనియన్ నుండి వైదొలగడం వలన, కొవిడ్ సమస్యల వలన ఆ దేశ జనాభాలో నాలుగోవంతు మంది ప్రజలు పేదలుగా మారిపోయారు. బ్రిటన్‌లో కూడా చాలా సబ్సిడీలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రస్తుత సంక్షోభంవలన అనేకమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్రిటన్‌లో ఆర్థిక మాంద్యం పెరిగింది. ధరలు పెరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇప్పటివరకు ప్రపంచంలో ఐదవ బలమైన ఆర్థికవ్యవస్థగా కొనసాగిన యు.కె స్థానాన్ని భారత్ ఆక్రమించింది. చైనాలో కూడా బయటకు చెప్పుకోలేనంత ఆర్థిక మాంద్యంఉంది. బ్యాంకులు దివాలా తీసాయి. చైనా ఇంకా కోవిడ్ నుంచి బయటపడలేదు. ప్రజల్లో పెద్దఎత్తున తిరుగుబాటు రావడం వలన కొవిడ్ నియంత్రణ సడలింపుల వలన కొవిడ్ వ్యాప్తి పెరిగి లక్షలాది మంది ప్రజలు మరణించారు. చైనా అప్పులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. అమెరికాలో కూడా ఆర్థిక మాంద్యం తీవ్రంగానే ఉంది. ఉద్యోగాలు ఊడిపోయాయి. ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలు రోడ్డున పడుతున్నారు. ఆహార ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్లు, వంటి సంస్థలు కూడా కష్టాల్లో ఉన్నాయి. తమ ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఇతర దేశాలతో పోల్చి చూస్తే భారతదేశం చాలావరకు భద్రంగా ఉందనే చెప్పాలి. ఆహార ధాన్యాలను ఇబ్బడి ముబ్బడిగా పండించడం, వ్యవసాయ ప్రధానమైన దేశం కావడం, కష్టించేతత్వం భారతీయ సంస్కృతిలో ఒకభాగం కావడం వలన భారత్ చాలావరకు ఆర్థిక సంక్షోభ పరిస్థితులను తట్టుకుని నిలబడగలుగుతున్నది. వ్యవసాయ ప్రాధాన్యతను ఇకనైనా గుర్తించి ప్రోత్సహించాలి. గతంలో ప్రపంచంలోను, భారతదేశంలోను ఎక్కడికక్కడ వివిధరూపాల్లో ఆర్థిక వ్యవస్థలుండేవి. కుటీర పరిశ్రమలు, కులవృత్తుల వలన కుటుంబాలకు ఆదాయం సమకూరేది. ప్రభుత్వాలపై ఆధారపడే పరిస్థితులు నాడు కనిపించేవి కాదు. వస్తుమార్పిడి విధానంవలన కరెన్సీ కేవలం నామమాత్రంగా చెలామణిలో ఉండేది. వస్తువుల ఉత్పత్తి, అమ్మకం స్థానికంగా జరిగేది. ఇప్పటి మాదిరిగా అధికజనాభా అప్పట్లోలేదు. అన్నిరకాల పంటలు పండేవి. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాటికాలంలో ఉండేది. అయితే ప్రపంచంలో అనేక మార్పులు సంభవించాయి. అన్నిదేశాల ఆర్థిక విధానాల్లో సమూల మార్పులు జరిగాయి. ప్రపంచంలో ఏచిన్న సంఘటన జరిగినా అది మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేసేపరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ప్రపంచ దేశాలన్నీ గతకాలం నాటి సామ్రాజ్యవాద విధానాలను, యుద్ధాలను విడనాడాలి. ప్రపంచాధిపత్యంకోసం ప్రజలను ఇక్కట్లకు గురి చేయడం భావ్యంకాదు. ప్రపంచ దేశాలన్నీ ప్రజాస్వామిక విధానాలతో మెలగాలి. ఆర్థికంగా ఎదగాలి. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలి. ప్రపంచంలో మొత్తం నెలకొన్న ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితులకు చరమగీతం పాడాలి. అరాచక వాదం వలన ఏ దేశం అభివృద్ధి చెందదు. ప్రతీ దేశం తమకున్న వనరులతో ప్రజలకు మేలు చేయాలి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. అందివచ్చిన అవకాశాలను తెలివిగా వినియోగించుకోవాలి. యువశక్తి అభివృద్ధికి వరం. నైపుణ్యవంతమైన యువత వలన అభివృద్ధి శరవేగంతో ముందుకు దూసుకు పోగలదు. మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి. ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభ పరిస్థితులు భవిష్య ఆర్థికప్రణాళికల రూపకల్పనలు ఏవిధంగా ఉండాలో సూచిస్తున్నాయి. వర్తమాన ఆర్థికసంక్షోభం ప్రపంచానికి ఒక గుణపాఠం కావాలి. ఇకనైనా అన్ని దేశాలు అనవసరమైన అంశాలకు ప్రాధాన్యత నివ్వకుండా కలసికట్టుగా పనిచేసి ఈ ఆర్థిక సంక్షోభ సుడిగుండాన్ని దాటడానికి ప్రయత్నం చేయాలి. ●

# మహిళలపై అత్యాచారాలను నిరోధించలేమా?

సి.హెచ్.ప్రతాప్

అరుదైన నేరాల్లోనే అరుదైన అమానుష నేరమిది. సమాజం ఎటుపోతోందో తెలియడం లేదు అంటూ ఢిల్లీలో ఇటీవల తెల్లవారుజామున ఒక అమ్మాయి ప్రయాణం చేస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టి ఆమెను 12 కి.మీ దూరం ఈడ్చుకుపోయిన కారు ఉదంతంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య ఇది. ప్రియురాలితో విభేదించి ఆమెను చంపి మృతదేహాన్ని 36ముక్కలుగా నరికి దేశరాజధానిలోని వివిధ ప్రాంతాల్లో విసిరిన పరమపైశాచిక ప్రియుడి ఉదంతం ప్రపంచం మరువక ముందే సదరు సంఘటన జరిగింది. మహిళలపై ఇటువంటి పరమ పైశాచిక, ఘాతుక నేరాలకు ఢిల్లీనగరం పేరు గాంచడం నిజంగా దురదృష్టం. ఈ నేరాల తీరు చూస్తుంటే దేశ రాజధాని నగరంలో శాంతిభద్రతలు అనేవి అసలు ఉన్నాయా అన్న అనుమానం ప్రతిఒక్కరికి కలుగుతుంది. సదరు ఘటనలో ఐదుగురు వ్యక్తులున్న కారు 20ఏళ్ల మహిళ ప్రయాణం చేస్తున్న స్కూటర్‌ను ఢీకొని ఈ ఘాతుకానికి పాల్పడింది. ఈ దారుణ ఘటన జరిగిన సమయంలో వీరు మితిమీరి తాగి ఊగుతూ కారులో వెళ్లుతున్నారని, పెద్దశబ్దంతో సంగీతం పెట్టుకొని కారు నడుపుతున్నారని, కారు కింద చిక్కుకుపోయిన ఆమె అరుస్తున్నా పట్టించుకోకుండా వారు కారు నడిపినట్టు, పోలీసు బారికేడ్లు అడ్డమొచ్చిన చోట 'యు' టర్న్‌లు తిప్పుకొంటూ విలాసంగా సాగిపోయినట్టు ప్రత్యక్ష సాక్షుల కథనం. ఇంత కన్నా దారుణమైన విషయం ఏమిటంటే ఈ సంఘటనను చూసిన వారు



పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేసినా వారు దానిని పట్టించుకోకపోవడం. దేశ రాజధానిలో సాక్షాత్తు రాష్ట్రపతి, ప్రధాని కొలువుండే మహానగరంలో మహిళలపై ఇష్టానుసారంగా అత్యాచారాలు, వేధింపుల ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు ఏం చేస్తున్నట్టు? అన్నింటికీ మించి మహిళను అత్యంత చులకనగా కేవలం భోగ వస్తువుగా పరిగణించి ఆమెను ఇష్ట విలాసంగా హింసించి ఆనందించే తత్వం దేశరాజధాని పురుషుల్లో జీర్ణించుకొనిపోయిందా అనే అనుమానానికి ఆస్కారం కలుగుతున్నది. ఢిల్లీలో 2021లో ప్రతిరోజూ ఇద్దరు మైనర్ బాలికలపైఅత్యాచారం జరిగినట్టు జాతీయ నేరరికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక వెల్లడించింది. దేశం మొత్తం మీదనే ఢిల్లీ మహిళలకు చాలా అరక్షిత ప్రదేశమని మరోసారి వ్యాఖ్యానించింది. 2021లో మహిళలపై నేరాలు40శాతం పెరిగాయి. ఆ సంవత్సరంలో ఇందుకు సంబంధించి 13,892 కేసులునమోదయ్యాయి. నిర్భయ చట్టం తర్వాత కూడా మహిళలపై అత్యాచార పర్వం అప్రతిహతంగా సాగుతోంది. ముద్దాయిలు క్రూరాతిక్రూరమైన నేరాలకు పాల్పడుతున్నా, వారం పదిరోజుల్లో బెయిల్ తీసుకొని దర్జాగా బయట ప్రపంచంలో తిరుగుతున్నారు. చట్టం, న్యాయ వ్యవస్థల పట్ల వీరికి ఎలాంటి భయభక్తులు లేవు. ఇలాంటి వారిని చూసి ముద్దాయిలను విచారణ పేరుతో పోషించే బదులు నడిరోడ్డుపై కాల్చి పారేయాలని డిమాండ్లు ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో పెరుగుతున్నాయి. ●

# రైతు రాజ్యమే బిఆర్‌ఎస్ అజెండా

డాక్టర్ తిరునగరి శేషు

పంతొమ్మిదివందల యాభై ఒకటి నుండి 2019 వరకు భారతదేశంలో జరిగిన ఎన్నికలలో పార్టీలు నాయకులు గెలుస్తూ ప్రజలు మాత్రం ఓడిపోతున్నారు కాబట్టే దేశంలో పాలన ప్రజలకు చేరువ కాలేదు. ప్రజా సమస్యలకు పరిష్కారాలు దొరకలేదు. ఈ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ప్రకృతి సహజ సంపద మానవ వనరులు పుష్కలంగా ఉన్నా దేశం ఆశించినస్థాయిలో పురోగతి సాధించలేదు. స్వాతంత్ర్యం భారతలక్ష్యాన్ని చేరలేదు. అలాగే స్వాతంత్ర ఫలం పూర్తిగా సిద్ధించలేదు. కాబట్టి భారత్ స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల కోసం కాకుండా దేశం కోసం రాజకీయాలలో గుణాత్మకమైన మార్పుకోసం భారత రాష్ట్రసమితిని ఏర్పాటు చేసి అమెరికా, చైనాలకి ధీటుగా ప్రపంచ యవనికపై భారతదేశపు జెండాను రెపరెపలాడించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముందుకు కదులుతున్నట్లుగా కనిపిస్తుంది. నాడు ప్రత్యేక తెలంగాణ పక్కా అంటే హేళన చేసిన గళాలే నేడు భారతరాష్ట్రసమితిపై విషం చిమ్ముతుంటే ఆబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బలమైన జాతీయ అజెండాతో భారత రాజకీయ చిత్రపటంపై కెసిఆర్ నాయకత్వంలో బిఆర్‌ఎస్ అడుగులు వేయడానికి సిద్ధమవుతుంది. భారతదేశ రాజకీయాలలో ఉత్తరాది రాజకీయ ఆధిపత్యం కింద దక్షిణాది నాయకులు పెద్దగా ఎదగలేకపోయారు. కానీ అవకాశం వచ్చినప్పుడు రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డి మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదుసంవత్సరాలు విజయవంతంగా నడిపిన ప్రధానమంత్రిగా పివి నరసింహారావు, మాజీ ప్రధానమంత్రి దేవగౌడ, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తాము ఏమిటో నిరూపించారు. మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత కేంద్రంలో మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ ప్రభుత్వానికి జాతీయ రాజకీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో భావ సారూప్యతకల పార్టీలతో సంప్రదింపులు జరుపుతూ కేవలం రాజకీయ ప్రత్యామ్నాయమే కాదు ఒక బలమైన అజెండాతో ఆకాంక్షతో దేశం కోసం రైతు అజెండాతో బిఆర్‌ఎస్ రూపంలో జాతీయ జెండాను ప్రజల ముందుకు కెసిఆర్ తీసుకురావడంతో దేశ రాజకీయాలలో రాబోయే పరిణామాలపై చర్చ ఆసక్తి మొదలైందనే చెప్పాలి. ఇందిరాగాంధీ గరీబీ హటావో, రాజీవ్ గాంధీ 21వ శతాబ్దంలోకి భారత్ వాజ్‌పేయ్ ఇండియా షైనింగ్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ సబ్‌కా సాత్ సబ్ కా వికాస్ నినాదాలకంటే మహోజ్వల దేశాభివృద్ధి కోసం అప్ కీబార్ కిసాన్ సర్కార్ నినాదంతో కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండాపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. దేశంలో సాగునీరు, తాగునీరు విధానంపై దళిత సాధికారత కోసం దేశవ్యాప్తంగా అమలు చేసే దళితబంధుపై రెండుసంవత్సరాలలో వెలుగు జిలుగుల భారత్‌తో దేశవ్యాప్తంగాసాగుకు ఉచిత విద్యుత్ పంటలకు చట్టబద్ధతకల కనీస మద్దతు ధర లాంటి ప్రతిపాదనలతోపాటు రెండు పర్యాయలు బిజెపి అధికారంలోకి వచ్చినా రైతు ఆదాయం రెట్టింపు చేస్తామనే హామీ నెరవేరలేదు. రైతు రోజువారి సగటు ఆదాయం340 రూపాయలు మాత్రమే. కానీ సగటు రైతు రుణభారం మాత్రం రూ. 74వేల కంటే ఎక్కువే. భారతదేశం లాంటి వ్యవసాయక దేశంలో చౌదరి చరణ్‌సింగ్ దేవీలాల్, అజిత్ సింగ్ మహేంద్ర సింగ్, తికాయత్ శరత్‌జోషిల తరువాత కెసిఆర్ ప్రతిపాదిస్తున్న రైతుల అజెండ ప్రజలదృష్టిని ఆకర్షిస్తుంది. కెసిఆర్ అజెండాపై దేశవ్యాప్తంగాప్రజలు మేధావి వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. ఇప్పటివరకు దేశంలో వచ్చిన వ్యవసాయసంస్కరణల స్థానంలోరైతు సంస్కరణలు తీసుకువచ్చి రైతాంగ సమస్యల పరిష్కారంతో మరొక కొత్త భారతదేశాన్ని ఆవిష్కరించాలనే కెసిఆర్ ఆలోచనకి కార్యరూపం వస్తే బిఆర్‌ఎస్ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్ ఆశిస్తున్నట్లు మరొక 20 సంవత్సరాలలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారేఅవకాశం లేకపోలేదు. బిజెపిపార్టీని ఎదుర్కోవడానికి దేశవ్యాప్తంగా కెసిఆర్‌తో కలిసి వచ్చేవారు ఎవరూ ప్రస్తుతానికైతే ఎన్‌డిఏ కూటమితోను యుపిఏ కూటమితోను భాగస్వామ్యం లేని పార్టీలు వివిధరంగాలలో పనిచేసిన వృత్తినిపుణులు రైతు సంఘాల నాయకులు మేధావులు కెసిఆర్‌తో కలిసి నడిచే అవకాశం ఉంది. కర్ణాటకనుండి జనతాదళ్ సెక్యులర్ పార్టీనాయకులు మాజీ ప్రధానమంత్రి హెచ్‌డి దేవగౌడ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, సమాజ్‌వాది పార్టీఅధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, వీఎస్‌కే అధ్యక్షులు, తిరుమవలన్ హర్యానా మాజీ ముఖ్యమంత్రి చౌతాల జయంత్ సింగ్ లాంటి నాయకులు కెసిఆర్‌తో బిఆర్‌ఎస్ పార్టీతో కలిసి నడవడానికి సిద్ధడినారు. భవిష్యత్తులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, వామపక్షాలు కూడా కెసిఆర్‌తో జతకట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం యుపిఏ భాగస్వామ్యపక్షాలుగా ఉన్న నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ శివసేన జెఎంఎం డిఎంకె జెడియు, ఆర్‌జెడి పార్టీలు కూడా కెసిఆర్‌పట్ల సానుకూలంగానే ఉన్నాయి. ఒడిశాలో నవీన్ పట్నాయక్, బిజూ జనతాదళ్‌కి, బిజెపికి మధ్యనే రాజకీయవైరం ఉంది. కాబట్టి నవీన్‌పట్నాయక్ లాంటి మరికొంతమంది తటస్థంగా ఉండే నాయకుల వైఖరి ఎన్నికల తర్వాత స్పష్టం అవుతుంది. కాబట్టి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్‌ఎస్ ఛత్రం కింద ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బిఆర్‌ఎస్ నుండి కెసిఆర్ వేసిన మొదటి అడుగు బిఆర్‌ఎస్ జాతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడిగా గురునాం సింగ్‌ని నియమించడంతో తన అజెండాను స్పష్టం చేసినట్లుగానే భావించాలి. కెసిఆర్ ద్విముఖ రాజకీయ వ్యూహంతో ముందుకెళుతున్నట్లుగా కనిపిస్తుంది. మొదటి వ్యూహంలో భాగంగా దేశవ్యాప్తంగా తనకు అనుకూలమైన రాష్ట్రాలలో ప్రాంతాలలో బిఆర్‌ఎస్‌ని రాజకీయపార్టీగా బలోపేతం చేయడం రెండవ వ్యూహంలో భాగంగా భావసారూప్యత గల పార్టీలతో అవగాహనకి రావడం ద్వారా తానుఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవటమే కెసిఆర్ ధ్యేయంగా కనిపిస్తుంది. ఇందుకోసం కెసిఆర్ స్పష్టమైన ప్రణాళిక అజెండాతో ముందుకెళుతున్నట్లుగానే భావించాలి. గత ఎన్నికలలో బిజెపితో ఉన్న జనతాదళ్ యునైటెడ్ లోక్‌జనశక్తి పార్టీ శివసేన అకాలీదళ్ మరికొన్ని చిన్న పార్టీలు బిజెపి ఎన్డీయేకి దూరం కావడంతో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో బిజెపి ఒంటరిగా మిగిలిపోయే అవకాశం ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగే తొమ్మిదిరాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో పెద్దరాష్ట్రాలైన కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బిజెపి గెలుపు అంత తేలికైన విషయం కాదు. బిజెపి పార్టీకి రాజకీయంగా అనుకూలమైన పరిస్థితులు ఆ రాష్ట్రాలలో లేవు. ఈ మూడురాష్ట్రాలలో బిజెపి కంటే కాంగ్రెస్‌కే గెలిచే అవకాశాలు ఎక్కువగాఉన్నాయి. హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ ఎన్నికల తర్వాత ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయపార్టీగా గుర్తింపుపొందింది. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలలో వచ్చే ఓట్ల శాతంతో బిఆర్‌ఎస్ కూడా జాతీయ పార్టీగా సులభంగానే 2024లోక్‌సభ ఎన్నికల తరువాత గుర్తింపు పొందబోతుంది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో బిఆర్‌ఎస్ ప్రభావం ఏమీ ఉండబోదని ఆ రాష్ట్రాల మంత్రులు పేర్నినాని సుదీర్ మాట్లాడుతున్నారు. కానీ బిఆర్‌ఎస్ పార్టీ కంటే బిఆర్‌ఎస్ ప్రజల ముందుకు తెస్తున్న అజెండా బలమైనది కాబట్టి 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి భారత రాజకీయాలలో కీలక మలుపు తిరగబోతున్నదనేది వాస్తవం. ●

# ఘనంగా ప్రభల ఊరేగింపు

**అమలాపురం రూరల్ , జనవరి 16, (ప్రభాత వార్త) :**



అమలాపురం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ప్రభల ఊరేగింపులు అత్యంత ఘనంగా జరిగాయి. నడిపూడి, సమనస, బండారులంక, సాకుర్రు, పాలగుమ్మి , గున్నేపల్లి అగ్రహారం తదితర గ్రామాల్లో ప్రభల ఊరేగింపులు, తీర్థం ఘనంగా నిర్వహించారు. కనుమ పండుగను పురస్కరించుకుని ప్రభలను ఎంతో సుందరంగా అలంకరించి మేళ తాళాలతో ఊరేగించారు. స్వామి వార్లకు ప్రతిరూపాలైన ప్రభలను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నడిపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి వారి ప్రభను సుందరంగా తీర్చిదిద్ది కేరళ వాయిద్యాలు, మేళ తాళాలు, బాణా సంచ నడుమ పురవీధుల్లో ఊరేగించారు. అలాగే సమనసలోని సోమేశ్వర స్వామి వారి ప్రభను వినూత్న రీతిలో ఊరేగించారు. ఇలా ప్రతీ గ్రామంలోను ప్రభల ఊరేగింపుతో పాటు తీర్థం కూడా వైభవంగా జరిగాయి.



# మాటల్లేవ్.. చేతలే..!



- బెడిసికొట్టిన ఖద్దరు ధీమా..
- కోనసీమలో పైచేయిగా నిలిచిన ఎస్పీ వ్యూహం..
- చాలా చోట్ల జనాలు లేక వెలవెలబోయిన కోడిపందేల బరులు..
- ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డికి ప్రశంసల వెల్లువ..



కోనసీమ బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త:

**ప్రతీఏటా కోట్లలో చేతులమారిన కోడిపందేల డబ్బు లక్షల్లోకి మారిపోయింది.. కోనసీమ రోడ్లపై రయ్ రయ్ అంటూ బరుల వద్దకు దౌడు తీసే ఖరీద్కైన కార్లు కనిపించకుండా పోయాయి.. సాంప్రదాయాన్ని అడ్డుకునేదెవరు..? అంటూ ప్రగల్భాలు పలికిన ఖద్దరు ధీమా కాస్తా కిమ్మనకుండా అయ్యింది.. పైస్థాయిలో ఎంతటి ఒత్తిళ్లు వచ్చినా.. తాను అనుకున్నదే చేశారు.. తాను చెప్పిందే చేశారు.. ఖద్దరు ధీమాతో చెప్పిన మాటలు పైకి తేలిపోయి.. ఒక్కసారి చెబితే అన్నట్లుగా ఏమాటల్లేకుండా చేతల్లో చూపించిన ఖాకీ వ్యూహం నిఖార్సుగా అమలయ్యింది.. మూడు రోజుల పాటు తిరునాళ్లను తలపించే పందేల బరులు చాలా ప్రాంతాల్లో జనాల్లేకుండా చప్పచప్పగా సాగాయి.. లక్షల్లో ఆదాయం తెచ్చిపేట్టే గుండాట శిబిరాలు ఎక్కడికక్కడే చడీచప్పుడు లేకుండా సర్దుకున్నాయి.. సామాన్యుల జేబును, ఇంటిని గుల్లచేసే జూదాల దోపిడీ లేకపోవడంతో చాలా కుటుంబాలు ఊపిరిపీల్చుకున్నాయి.. జిల్లా ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి పనితీరుపై ప్రశంసలు కురిపించాయి..**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ ఏటా చప్పచప్పగా సాగిన కోడిపందేల గురించే చర్చ జరుగుతోంది.. ఎందుకంటే ప్రతీ ఏటా పోలీసుల హెచ్చరికలు

7 లో..




# నేతల కనుసన్నల్లో.. జోరుగా పందేలు..!





- ఉమ్మడి తూర్పులో విచ్చలవిడిగా కాలు దూసిన కోడి..
- కోడికత్తి తెగి ఇద్దరు మృతి..
- దగ్గరుండి ఆడించిన ప్రజాప్రతినిధులు..
- క్యాసినో కింగ్ చీకోటి ప్రవీణ్ కారు సోదాలు..
- కాకినాడ లో ఆర్జీవీ సందడి..

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త:**

సాంప్రదాయం ముసుగులో ప్రజాప్రతినిధులు ఇచ్చిన భరోసాతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోడిపందేలు విచ్చలవిడిగా జరిగాయి. అదేస్థాయిలో పలు చోట్ల గుండాట, ఇతర జూదాలు, మద్యం విక్రయాలు కూడా జరిపారు నిర్వాహకులు. ఈనేపథ్యంలో పలు బరుల వద్ద కోట్ల రూపాయల మేర చేతులు మారాయి. తిరునాళ్లను తలపించిన పందేల బరుల వద్ద పలు చోట్ల ఘర్షణలు కూడా చోటుచేసుకున్నాయి. కాకినాడ గ్రామీణ మండల పరిధిలో వలసపాకల పందేల బరుల వద్దకు రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, ప్రముఖ వివాదస్పద డ్కెరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ, సినీ నటి

తరువాయి 7లో..



**సంక్రాంతి పండుగ మూడు రోజుల పందెం రాయుళ్లు వచ్చలవిడిగా పందేలు నిర్వహించారు. నేతల కనుసన్నల్లో సాగిన మూడు రోజుల పందేలు కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో విచ్చలవిడిగా సాగాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మాత్రం పోలీసుల ఆంక్షల మధ్య కోడిపందేలు జరిగాయి. ఇక్కడ జూదాలకు ఏమాత్రం అవకాశం కల్పించలేదు.. కాకినాడ, తూర్పుగోదావరిలో జూదాలు ఆడడంపై ఆంక్షలు విధించినా అవేమీ పనిచేయలేదు.. ఇదిలా ఉంటే రెండు చోట్ల కోడి కత్తి తెగి ఇద్దరు మృతిచెందారు. కత్తులకు విషపూరితమైన పాదరసం పూయడం వల్లనే వీరు మృత్యువాతపడ్డారని తెలుస్తోంది.**

## జగ్గన్నతోట ప్రభల తీర్థానికి
# పోటెత్తిన భక్తులు..



- ఏకాదశరుద్రులను ఏకకాలంలో దర్శించుకోవడం మహాభాగ్యం..
- రాష్ట్రంలోను అత్యంత ఎత్తైన తొండవరం, వాకలగరువు ప్రభలు..



**అంబాజీపేట, జనవరి 16, ప్రభాతవార్త..**

జగ్గన్నతోట ప్రభల తీర్థంలో ఏకాదశ రుద్రులను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకుని కనుమనాడు నిర్వహించే ప్రభల తీర్థాలు అంబాజీపేట మండలంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోటలో నిర్వహించిన ప్రభల తీర్థ మహొూత్సవం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. సుదూర ప్రాంతాలనుండి వేలాది మంది భక్తులు తరలిరాగా ఒకే చోట కొలువైన ఏకాదశరుద్రులను ఒకసారి దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా విచ్చేసారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఎండ్లబండ్లపై పచ్చని వరిచేల

తరువాయి 7వ పేజీలో

## రైల్వే శాఖలోనే 'వందే భారత్' రైలు
# సరికొత్త సంచలనం

- కోస్తా ఏరియాలో కొత్త లైన్లు, కొత్త రైళ్ళు మరిన్ని రావాలి
  ఎంపీ భరత్ రామ్

**రాజమహేంద్రవరం జనవరి 16, ప్రభాత వార్త బ్యూరో**

విశాఖపట్నం నుండి సికింద్రాబాదు కు 'వందే భారత్' హై స్పీడు బుల్లెట్ రైలు సేవలు అందించిన ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం రాత్రి సికింద్రాబాద్ నుండి విశాఖ 'వందే భారత్' రైల్ తొలిసారిగా రాజమండ్రి రైల్వే స్టేషనుకు రావడంతో మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. రాజమండ్రి

తరువాయి 7వ పేజీలో





# కనుల విందుగా కనుమ పండుగ

**మామిడికుదురు.జనవరి16 ప్రభాతవార్త.**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మామిడికుదురు మండలం లోని ప్రజలు మూడు రోజులు ఆనందోత్సాహాలతో గడిపారు. సోమవారం కనుమ కనుల విందుగా జరిగింది. ఈ సందర్భంగా మామిడికుదురు శివారు కొర్లగుంట లో తీర్ధం జరిగింది. పెద పట్నం, నగరం, మామిడికుదురు, పాసర్లపూడి, ఈదరాడ గ్రామాల నుండి ప్రభలను తీసుకు వచ్చారు. ఒక్క పెదపట్నం గ్రామం నుండి వచ్చిన ఎనిమిది ప్రభలను పంట కాలువలోపీకల్లోతు నీటిలో దిగి తీసుకువచ్చిన తీరు చూపరులను ఆకట్టుకుంది. ఈ దృశ్యాలను చూసేందుకు వందలాది మంది ఏటిగట్టు పై బారులు తీరారు. తీర్ధం ముగిసిన తరువాత కూడా సాయంత్రం ప్రభలను పంటకాలువలో దిగి తీసుకువెళ్లడం ఆనవాయితీ. పంటచేలు,కొబ్బరి తోటల మధ్య సువిశాలమైన స్థలంలో జరిగిన తీర్థంలో వేలాది మంది భక్తులు ప్రభ లను దర్శించుకున్నారు. మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో, బాణా సంచా కాల్పుల నడుమ ప్రభలను తీసుకు వచ్చారు. పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు నగరంలో ప్రభను దర్శించుకుని పూజలు చేశారు.



## యానాం పోలీస్ స్టేషన్‌లో మకర సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**యానం జనవరి 16 ప్రభాతవార్త** యానం నియోజకవర్గం యానం పోలీస్ స్టేషన్లో మకర సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యానం సర్కిల్ ఇన్స్పెక్టర్ గూటం శివ గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్, ఎస్సై లు సాంప్రదాయ పంచికట్టులో వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బడుగు కనకారావు, కట్ట సుబ్బరాజు, ఏఎస్ఐలు పి. పట్టాభి,కె రమణమూర్తి, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మరియు మహిళా కానిస్టేబుల్స్ , హెూంగార్డ్స్ పాల్గొన్నారు.



## ఊలపల్లిలో మినరల్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**బిక్కవోలు ప్రభాత వార్త జనవరి 16**
బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో ఫార్మా జెల్ కంపెనీ వారి ఆర్థిక సహాయంతో 10 లక్షల రూపాయలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ (ఆర్.వో) ను అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ ప్లాంట్ నిర్మాణానికి మరియు ప్లాంట్ మంజూరుకు కృషి చేసిన ఫార్మా జెల్ కంపెనీ వారిని, కనెక్ట్ టు ఆంధ్ర సీఈవో కోట్ల శివశంకర్ రావు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (కె పి ర్ సత్తిబాబు), మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పెంకె మంగాయమ్మ గోవిందు, ఎంపీటీసీ బండారు శివ, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గంద్రాల విజయ శేఖర్ రెడ్డి, ఫార్మా జెల్ కంపెనీ ప్రతినిధి అప్పారావు, కనెక్ట్ టు ఆంధ్ర ప్రతినిధి ప్రసాద్ మరియు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గనికమ్మ అమ్మవారి జాతర

**అమలాపురం,జనవరి16,ప్రభాతవార్త**



అమలాపురం పట్టణంలో పేరెన్నికగన్న వంటెద్దు వారి వీధి లో గనికమ్మ అమ్మవారి జాతర ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక సేవలు నిర్వహించారు. అలాగే ప్రభల ఉత్సవాలు నిర్వహించారు. ఈదరపల్లి, శేషశైన, గనికమ్మ, కనకదుర్గ, మెట్ల కాలనీ ల ప్రభలు ఈ ఉత్సవాలలో కొలువు దీరాయి. స్థానిక ప్రముఖులు వంటెద్దు వెంకన్నాయుడు ఆద్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గణికమ్మ అమ్మవారిని మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ దంపతులు,ప్రముఖ పారిశ్రామిక వేత్త నందెపు బాలాజీ తదితరులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఈసారైనా భరతం పడతారా.!

**కోడిపందేల కేసుల నమోదులో నీలినీడలు.?**

**అసలు నిర్వాహకులుపై నమోదు కాని కేసులు.?**



**అల్లవరం, జనవరి 16, ప్రభాతవార్త:**
ప్రజాప్రతినిధులు భరోసా ఇచ్చారు.. ఇక మాకేంటి.. మమ్మల్నెవరు ఏం చేస్తారు..? అనుకుంటున్న కోడిపందేల నిర్వాహకులపై ఈసారైనా కేసులు నమోదవుతాయా..? లేక ఎప్పటిలానే పందేల వద్ద కూలీనాలి కోసం పాకులాడే పనోళ్లమీదే జులుం ప్రదర్శిస్తారా.. ఇప్పుడు సర్వత్రా ఇదే చర్చజరుగుతోంది.. ఎందుకంటే ఇంతవరకు ఇదే జరిగిందంటున్నారు పలువురు.. పోలీసుల హెచ్చరికలను భేఖాతరు చేస్తూ సంక్రాంతి పండుగ మూడు రోజులపాటు విచ్చలవిడిగా దగ్గరుండి ఆడించిన పందేలలో చాలా మంది నాయకులే ఉన్నారు. వీరికి రాజకీయ పలుకుబడి ఉండడంతో వీరిపై ఎటువంటి కేసులు నమోదు కావట్లేదన్నది ప్రజాసంఘాల మాట. బరుల్లో బరి తెగించి ఆడించిన వారు వీడియోల్లోనూ, ఫొటోల్లోనూ కనిపిస్తున్నా వీరిపై ఎటువంటి కేసులు నమోదు కావడం లేదంటున్నారు. కోడిపందేల నిర్వాహణ లాభసాటిగా మారడం ప్రతీ ఏటా ఇదే పనిగా పెట్టుకుని పందేలు నిర్వహిస్తున్నారని, అయితే వీరు ఎప్పటిలానే తప్పించుకుంటున్నారంటున్నారు. అయితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి ఈసారి జూదాలపై ఉక్కుపాదం మోపారు.. కోడిపందేల విషయంలోనూ చాలా వరకు నియంత్రించగలిగారు.. తాజాగా కోడిపందేల విషయంలో నమోదవుతోన్న కేసుల విషయంలో పారదర్శకంగా విచారణ జరిపి అసలు నిర్వాహకులపై కేసులు నమోదు చేయించాలని పలువురు కోరుతున్నారు. అప్పుడే చట్టవిరుద్ధ కార్యకలాపాలు తగ్గుతాయంటున్నారు. ఇదిలా ఉంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఎక్కడ ఎక్కడ ఏ గ్రామాల్లో పందేలు నిర్వహించారు.. బరులు వేసిన స్థలాలు ఎవరివి..? అసలు ఈ పందేల నిర్వాహకులు ఎవ్వరు అన్నదానిపై జిల్లా పోలీస్ బాస్ దృష్టిసారించమన్నట్లు తెలుస్తోంది..

**అసలు నిర్వాహకులు ఎంత మంది..?**

అల్లవరం మండల పరిధిలో పది మందిపై కేసులు నమోదయ్యాయి.. రూ.2770 నగదును స్వాదీనం చేసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ తాజాగా నమోద్కెన కేసుల్లో అసలు పందేల నిర్వాహకులు ఎంతమంది ఉన్నారన్నది ప్రశ్నార్ధకంగా కనిపిస్తోంది. అసలు నిర్వాహకులు బహిరంగంగానే పందేలు దగ్గరుండి ఆడించారని, దగ్గరుండి బరులు సిద్ధం చేశారని చెబుతున్నారు. నమోద్కెన కేసుల్లో అసలు నిర్వాహకులు ఉంటే సరి.. లేకపోతే అసలు దోషులను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నది ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తల మాట. కేసుల నమోదు వ్యవహారంలో 80 శాతం మంది అసలు దోషులు తప్పించుకుంటున్నారని, కేవలం నాలుగు డబ్బులు కోసం ఆశపడి అక్కడ పనిచేసిన వారే అధికంగా బలవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**గతం నుంచి అదే పరిస్థితి...**

కోడిపందేల వ్యవహారంలో ఇంతవరకు అసలు పందెం నిర్వాహకులు ఈ తరహా కేసులకు చిక్కకుండా కేవలం పందేల్లో పొట్టకూటికోసం కత్తులు కట్టేవారే నిందితులుగా మారేవారు అంటున్నారు.. మండల స్థాయిలో మండల మెజిస్ట్రేట్ వద్ద బ్కెండోవర్లు వేసే కేసుల్లో కూడా ఈ తరహా పేదలే బాధ్యులు అవుతున్నవారు ఎక్కువ.. అయితే జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ సారి అయినా మార్పు కలుగుతుందా అని చాలా మంది ఆసక్తితో గమనిస్తున్నారు.. పోలీసులు తాజాగా నమోదు చేసిన కేసుల్లో పందేల అసలు నిర్వాహకులు చాలా వరకు లేరని.. అసలు నిర్వాహకులను గుర్తించి కేసులు నమోదు చేయాలన్న డిమాండ్ సర్వత్రా వినిపిస్తోంది.



## ముగిసిన సంక్రాంతి ఉత్సవాలు

**అమలాపురం,జనవ16,ప్రభాతవార్త**
తాను పుట్టిన కోనసీమ లో సంక్రాంతి ఉత్సవాలు అయిదేళ్ల నుంచి అంగ రంగ వైభవముగా నిర్వహిస్తున్న మెట్రో కెమ్ అధినేత నందేపు వెంకటేశ్వర రావు అభినందనీయుడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మూడు రోజుల పాటు అమలాపురం లో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన ఈ ఉత్సవాలను నిర్వహించిన నందెపు ను అభినందించారు. అలాగే పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ పాల్గొని ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మూడురోజులు పాటు సంక్రాంతి ఉత్సవాల్లో నిర్వహణ లో భాగంగా రెండో రోజు ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంక్రాంతి ఉత్సవాల్లో మరిన్ని క్రీడా లను చేర్చి తీర్చిదిద్దాలని ఎంపీ కోరారు. తప్పనిసరిగా మరింత కార్యక్రమాలను చేపడతానని మెట్రో కెమ్ అధినేత బాలాజీ అన్నారు. ఆమె సతీమణి విజయలక్ష్మి మాట్లాడుతూ తమ సంస్థల్లో అత్యధిక ఉద్యోగులు మహిళలే అన్నారు. 300 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ , నాయకులు మెట్ల రమణబాబు,గంటి హరీష్ బాలయోగి, అల్లాడ స్వామి నాయుడు, జున్నూరి బాబీ, నల్లా స్వామి, గంధం పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు..

# ఆదేశాలు గాలికి కోడి పందాలు యథావిధి



**జగ్గంపేట జనవరి16 ప్రభాతవార్త**
కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించి ఎక్కడ పందాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రవీంద్రబాబు ఇచ్చిన ఆదేశాలను సిబ్బంది గాలికి వదిలేశారు. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట మండలంలో జూదం యదేచ్ఛగా సాగుతుంది. పోలీసులు కొంత చర్యలు తీసుకున్న ఇంకా అక్కడక్కడ కొనసాగుతున్నాయి. గ్రామాల సమీపంలో ఉన్న పొలాల్లో ఈ పందాలు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగకు వారం రోజులు ముందు నుంచి పోలీసులు కోడిపందాల నివారణకు తగిన చర్యలు తీసుకున్నారు. ఎక్కడెక్కడ పందాలు జరుగుతాయనే వివరాలు సేకరించి నిఘా ఏర్పాటు చేశారు. గతంలో ఈ పందాలను నిర్వహించే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని పూచికత్తులు తీసుకునేవారు. జిల్లాలో పోలీసులు కరపత్రాలు మైకులు ద్వారా ప్రచారం చేసి హెచ్చరికలు జారీ చేశారు. ఇన్ని చేసిన మండలంలో ఉన్న కొన్ని ప్రాంతాల్లో కోడి పందాలు నిర్వహించడం విశేషం. ఈ ఎడాది మండలంలో ఉన్న మల్లిశాల, వెంగయమ్మాపురం, రాజపూడి, జె కొత్తూరు, జగ్గంపేట, గుర్రపాలెం, గొల్లలగుంట, మామిడాడ, గోవిందపురం, మర్రిపాక, రామవరం గ్రామాలల్లో ఈ పందాలు విచ్చలవిడిగా బరితెగించి అడుతున్నారు. ఈ జూదల నిమిత్తం పోలీసులకు లక్షల్లో ముడుపులు ముట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పందాలను చోటా నాయకులు కను సన్నల్లో జరిగాయి. పందెం రాయుళ్లకు పోలీసులకు ఈ చోట నాయకులు మధ్యవర్తిగా వ్యవహరించి పోలీసులకు ముడుపులు భారీగా అందించినట్లు పలువురు తెలుపుతున్నారు. ఈ పందాలు కారణంగా కుటుంబాలతో సుఖ సంతోషాలతో గర్వవలసిన ఈ పండగ సమయంలో సొమ్ములు పోగొట్టుకుని ఆనందంగా గడపని రోజులు గడిపారు. ఇప్పటికైనా జగ్గంపేట పోలీస్ యంత్రాంగం స్పందించి ఈ పందాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# గుండాట శిబిరాలపై పోలీసులు దాడులు

## శిబిరాలు ధ్వంసం

**శంఖవరం జనవరి 16 ప్రభాత వార్త**
సంక్రాంతిని పురస్కరించుకుని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న జూదము, గుండాట శిబిరాలపై విస్తృతంగా దాడులు చేసి, కేసులు నమోదు చేయడం జరిగింది. కాకినాడ జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు గారి ఆదేశాల మేరకు, శంఖవరం రౌతులపూడి మండలాల వ్యాప్తంగా దాడులు నిర్వహించి గుండాట, జూదముల నిర్వహణను అడ్డుకుని, గుండాట బోర్డ్ లను, టెంట్ లను తొలగించి, కేసులు నమోదు చేశారు రౌతులపూడి మండలం



అన్నవరం కత్తిపూడి గ్రామంలోని గుండాట, జూద శిబిరముల పై అన్నవరం స్టేషన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి శోభన్ కుమార్, వారి పోలీస్ సిబ్బందితో కలసి ఆకస్మిక దాడులు నిర్వహించి, జూద నిర్వహణను అడ్డుకుని, జూదరులను తరిమివేసి, గుండాట బోర్డ్ లను, టెంట్ లను తొలగించి, కేసు నమోదు చేసినారు. స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో ఎటువంటి పందాలు జరక్కుండా చర్యలు తీసుకుంటున్నామని ఎస్ ఐ తెలిపారు

# కోడి కత్తితో 'చట్టానికి' గాయం



**సీతానగరం జనవరి 16 ప్రభాతవార్త**
ఎట్టకేలకు చట్టానికి గాయమైంది చట్టాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థలు మొదట కఠినంగా వ్యవహరించినా తరువాత ఏమీ చెయ్యలేని పరిస్థితి ఏర్పడింది. ఏడాదిగా ఎదురుచూస్తూన్న పందెంరాయుళ్ల ఉత్సహన్ని నీరుకారుస్తూ మొదటి రోజు ఒకింత కఠినంగా ఉన్నప్పటికీ రెండవ మూడవ రోజుల్లో పందాలకు కొంత వెసులుబాటు దొరకడంతో మండలంలో నాగంపల్లి, చీపురుపల్లి, మిర్తిపాడు గ్రామాల్లో అడపాదడపా మొదలై రెండు మూడు రోజుల్లో పందాలు జోరుగా సాగాయి. వీటితోపాటు మండలంలో అనేక గ్రామాల్లో అనేక చోట్ల చిన్న చిన్న బరులు వేసి పందాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సాదాసీదాగా మొదలై కనుమ రోజు పండుగ సందడి సందడిగా ముగిసింది. మొత్తానికి కోడిపందాలు పూర్తిగా ఉండవు అని ప్రకటించిన పలు శాఖల అధికారులు తరువాత చూసీచూడనట్లు వదిలేయడంతో పందాలు అసంపూర్తిగా ముగిసాయి. గతంలో జరిగినట్లు ఈ ఏడాది జరగకపోవడంతో పందెం రాయుళ్లు , కోడి కత్తులు కట్టే వారు పందాల్లో పాల్గొనే వారికి చివరికి పందాల ద్వారా కొంత ఊరట కలిగింది. ఈ సందర్భంలో ఒకింత చూసీ చూడనట్లు వ్యవహరించడంతో పందాలు కొనసాగుగా చట్టం పూర్తిగా పందెం నిర్వాహకుల చేతుల్లో చిక్కుకోకుండా కోడికి అక్కడక్కడా కత్తి కట్టడంతో చట్టం చిన్నచిన్న గాయాలతో సరిపెట్టుకుంది. వచ్చే ఏడాది మరింత కఠినంగా వ్యవహరించి పందాలను నిర్వహించకుండా చూస్తామని చట్టాన్ని పూర్తిగా పరిరక్షిస్తామని అధికారులు చెబుతూన్నారు.



## దూసరపాములో 100 మందికి వస్త్రాల పంపిణీ

### ముగ్గుల పోటీలు

**రాజవొమ్మంగి, జనవరి 16, ప్రభాతవార్త**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో సర్పంచ్ చీడి. శివ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. 100 మందికి వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది. బహుమతులు, వస్త్రాలను రాజవొమ్మంగి ఎస్.ఐ. తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ చేతుల మీదగా అందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్ తరాలకు సాంప్రదాయ స్ఫూర్తిగా ఉంటుందని ఎస్.ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన. ముసలయ్య, కనిగిరి. పరంజ్యోతి రాజు, ముక్కా బాబ్జి, పుల్లాభట్ల. రమణమూర్తి మాస్టారు, తూము. సూర్యారావు, కలవలపల్లి. రాంబాబు, తుంపాటి. రాజేశ్వరి, బలువు దుర్గాప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.



## గుర్రప్పాలెంలో ముగ్గుల పోటీలు

**జగ్గంపేట జనవరి 16 ప్రభాతవార్త**
జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామంలో సోమవారం సంప్రదాయ క్రీడల్లో భాగంగా తదేకం ఫౌండేషన్ సహకారంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న విజేతల్లో మొదటి బహుమతి దాసరి కవిత, రెండవ బహుమతి తోట వరలక్ష్మి, మూడవ బహుమతి శెట్టి హేమ, స్పెషల్ బహుమతి ని ఈలి గీత భార్గవి, యర్రంశెట్టి సంయుక్త గెలుపొందారు వారితో పాటు పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కూడా బహుమతులను ముఖ్య అతిథులు చేతులు మీదుగా ఇవ్వటం తో అంతా సంతోషం వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా జనసేన పార్టీ జిల్లా నాయకులు బుదిరెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గం నాయకులు ఉలిసి అయిరాజు, మొగిలి గంగాధర్, పాలిశెట్టి సతీష్, అడబాల భీమరాజు, రామిశెట్టి తాతాజీ, అబ్బిరెడ్డి బుజ్జి, అబ్బిరెడ్డి గంగాధర్, సంతోష్ గుర్రప్పాలెం గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ముమ్మిడివరం, జనవరి 16, (ప్రభాత వార్త)** : మానసిక స్థితి సరిగ్గా లేక దానికి తోడు మద్యానికి బానిసైన ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఈ సంఘటన ముమ్మిడివరం మార్కెట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగింది మార్కెట్ ప్రాంతానికి చెందిన బండ అప్పారావు(54) పాత ఇనుము కొనుక్కుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య పద్మ ఉపాధి నిమిత్తం గల్ఫ్ లో ఉంటుంది. వీరికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మానసిక స్థితి సక్రమంగా లేక అప్పారావు రోజు మద్యం తాగి చుట్టుపక్కల వారిని తిడుతూ ఉంటాడు. ఈ క్రమంలో ఆదివారం మద్యం తాగి వచ్చి ఇరుగు, పొరుగు వారిని తిడుతుండగా అతని సోదరి మందలించడంతో బయటికి వెళ్లి మద్యం సేవించి వచ్చి ఇంటి పార్టికోలో ఉరి వేసుకున్నాడు. అతనిని బంధువులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ కె సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మాటల్లేవ్.. చేతలే..!

**(మొదటి పేజీ నుంచి)**

షరా మామూలే కాగా రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో కోడిపందేలు, వాటి మాటున జోరుగా జూదాలు భారీ స్థాయిలో జరగడం కూడా మామూలే.. అయితే ఈ సారి ఖద్దరు ఓడింది.. ఖాకీదే పైచేయిగా నిలిచింది.. సాంప్రదాయం అంటూ ఎంతటి స్థాయి ఒత్తిళ్లను తీసుకొచ్చినా ఖాకీలు కనికరించలేదు.. సాంప్రదాయం అంటూ చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు చేస్తే ఉపేక్షించేది లేదంటూ ముందు నుంచి చెప్పిన మాటను నిలబెట్టుకున్నారు పోలీసులు.. దీనికంతటికీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి నిబద్ధతతో అమలు చేసిన చర్యలే అని కోనసీమ వ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది.. ఎప్పటిలాగానే కోడిపందేలు జరుగుతాయి అన్నది ప్రజాప్రతినిధుల మాట కాగా పైస్థాయిలో తీవ్ర ఒత్తిళ్ల నేపథ్యంలో కోడిపందేల వరకు సరే.. కానీ పందేల ముసుగులో గుండాట, ఇతర జూదాలు, మద్యం విక్రయాలు జరగనివ్వం అంటూ చెప్పిన తన మాట నిలబెట్టుకోవడంలో ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి సఫలీకృతం అయ్యారు. ఎస్పీ సీరియస్ యాక్షన్‌తో కోడిపందేల వ్యవహారంలో చూసీచూడనట్లు వ్యవహరించిన పోలీసులు గుండాట, ఇతర జూదాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించారు. అయితే పోలీసు శాఖలో కొందరు చాలాకాలం తరువాత సంతృప్తికరంగా పనిచేశామని గర్వంగా చెబుతుండగా కొందరైతే లక్షల్లో వచ్చే ఆదాయం కోల్పోయామని లోలోపల చాలా మధన పడిపోతున్నారట. ఏది ఏమైనా సాంప్రదాయం ముసుగులో కోట్లలో చేతులుమారే కోడిపందేలు పోలీసుల ఆంక్షలతో వెలవెలబోయాయి.

**కొత్తపేటలో ఉద్రిక్త పరిస్థితులు..**

కొత్తపేట వ్యవహారం విషయంలో కొంత ఉద్రిక్తపరిస్థితి మొదటి కనిపించింది.. పందేల బరులవద్ద పోలీసులు రాకూడదంటూ హుకూం జారీ చేశారు ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి.. అవసరమైతే తనను అరెస్ట్ చేయాలంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేయడం చర్చనీయాంశమయ్యింది.. సంక్రాంతిని పురస్కరించుకుని భారీ స్థాయిలో బాణాసంచా కాల్చడం ఆనవాయితీ కాగా ఇక్కడకు పలు ప్రాంతాలనుంచి ప్రభలు తరలివస్తాయి.. ప్రభలు తిరిగి వెళ్లే క్రమంలో మహిళలలతో అశ్లీల నృత్యాలు చేయడం కుదరదని పోలీసులు హెచ్చరించారు.. అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ ఆవిధంగానే తీసుకెళ్తామని, అది మాసంప్రదాయం అంటూ ఎమ్మెల్యే పట్టుబట్టారు. దీంతో ఉదయం వరకు ప్రభలు రోడ్డుపైనే నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది. జనసేన, టీడీపీ, వైసీపీ నేతలు తమ అనుచరగణంతో రోడ్డుపైకి రావడంతో అటు పోలీసులు, ఇటు ప్రజాప్రతినిధులు సమన్వయం పాటించారు. అశ్లీలతకు తావివ్వకుండా నృత్యాలు చేసుకోవాలని పోలీసులు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

**నిరాసతో దుకాణం సర్దేశారు..**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి తీసుకున్న చర్యల నేపథ్యంలో కోనసీమ వ్యాప్తంగా ఎక్కడా గుండాట, ఇతర జూదాలు, మద్యం విక్రయాలు జరగలేదు. కొన్ని చోట్ల ఏర్పాట్లు చేసుకున్న క్రమంలో సంబంత పరిధిలోని పోలీసులకు సమాచారం అందిన క్రమంలో ఎక్కడికక్కడే ఎంటర్ అయ్యి గుండాట శిబిరాలను తొలగించారు. అంతేకాకుండా తీవ్రస్థాయిలో హెచ్చరించడంతో కోనసీమ వ్యాప్తంగా దాదాపు ఎక్కడా గుండాట, జూదాలు జరగలేదు. దీంతో కోడిపందేల నిర్వాహకులు చాలా చోట్ల సంక్రాంతి రోజునే దుకాణం సర్దేశారు.. ప్రతీ ఏటా కోడిపందేల బరుల వద్ద గుండాట, ఇతర జూదాలు, మద్యం విక్రయాలు కోసం లక్షల రూపాయలు వేలం పాటలు నిర్వహించి తద్వారా ఆదాయం పొందేవారు. ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అత్యంత కఠినంగా అమలుచేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఈక్రమంలోనే చాలా ప్రాంతాల్లో చాలా బరులు జనాలు లేక వెలవెలబోయాయి.

**నీలపల్లిలో రామ్‌గోపాల్ వర్మ సందడి..**

తాళ్లరేవు మండలం నీళ్లపల్లికి ప్రముఖ వివాదస్పద డైరెక్టర్ రామ్‌గోపాల్‌వర్మ కోడిపందేలను వీక్షించేందుకు వచ్చారు. తన స్నేహితుని ఆహ్వానం మేరకు కాకినాడ వచ్చానని, అక్కడి నుంచి నీళ్లపల్లి కోడిపందేల వద్దకు వచ్చినట్లు ఆర్జీవీ తెలిపారు.

# నేతల కనుసన్నల్లో.. జోరుగా పందేలు..!





**(మొదటి పేజీ నుంచి)**

హేమ, రజిత, జ్యోతి పందాలను వీక్షించి సందడి చేశారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని నల్లజర్ల మండలంలోని అనంతపల్లికి చెందిన పద్మారావు అనే యువకుడు కోడికత్తి తెగి మృతిచెందాడు. అదేవిధంగా కాకినాడ జిల్లా పరిధిలో కిర్లంపూడి మండలం వేలంక లో కోడి కత్తి తెగి గండే ప్రకాష్ అనే వ్యక్తి మృత్యువాతపడ్డాడు. కోడికత్తి తెగిన కొన్ని నిముషాల వ్యవధిలోనే వీరు మృతిచెందిడం వెనుక కోడికత్తులకు పాదరసం పూయడం వల్లనేనని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్తపేటలో ప్రభల ఉత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికు పోలీసులకు స్వల్ప వాగ్వాదం ఏర్పడింది. చివరకు సంయమనం పాటించడంతో వివాదం సద్దుమనిగింది. క్యాసినో కింగ్ చీకొటి ప్రవీణ్ ప్రయాణిస్తున్న వాహనాన్ని మామిడికుదురు మండలం నగరం పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు ఆపి తనిఖీలు చేశారు. హవాలా సొమ్ము తన వద్ద ఉందన్న సమాచారంతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. అయితే తర్వాత చీకోటి ప్రవీణ్ ని వదిలేసారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు పలు చోట్ల వెలవడం చర్చనీయాంశమయ్యింది. పలు చోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఇక కోనసీమకే ప్రతిష్టాత్మకంగా నిలిచే జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం ప్రశాంతంగా ముగిసింది. భక్తుల కొలాహలం మధ్య జగ్గన్నతోటకు పలు గ్రామాలనుంచి ప్రభలు ఉత్సవంలా చేరుకున్నాయి.






## మొదటి పేజీ నుంచి

## జగ్గన్నతోట ప్రభల తీర్థానికి పోటెత్తిన భక్తులు

మధ్య నుండి పయనించే రమ్యమైన దృశ్యాలను చూసేందుకు రెండు కనులు చాలవంటే అతిశయోక్తే... ఏకాదశరుద్రులలో గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం రుద్రప్రభలు జగ్గన్నతోట తీర్థనంకు వచ్చే సమయంలో దారిపొడవునా పిల్లకాలువలను, పచ్చని వరి చేలను తొక్కుకుంటూ, నిండుగా పారుతున్న ప్రధాన పంటకాలువ ( అప్పర కౌశిక) నుండి ప్రభలను స్థానికులు తమ భుజాలపై మోసుకుంటూ కాలువను దాటించి, మరల తిరిగి వెళ్ళే సన్నివేశాలను చూసేవారికి ఒళ్ళు జలదరించింది. ఎక్కడా ఏవిధమైన అపశృతి దొర్లకుండా ప్రభలను భుజాలపై మోసుకుంటూ తీర్థం జరిగే ప్రదేశానికి తీసుకువస్తున్న దృశ్యాలు కనులారా చూడాల్సిందే.. జగ్గన్నతోటలో కొలువైయున్న ఏకాదశరుద్రులను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం ( జయంతి బాబు) తదితరులు దర్శించుకున్నారు.

**జగ్గన్నతోటలో కొలువుదీరిన ఏకాదశరుద్రులు వీరే...**

మొసలపల్లి – మధుమాసాంత భోగేశ్వరస్వామి, ఇరుసుమండ– ఆనంద రామేశ్వరస్వామి, ముక్కామల– రాఘవేశ్వరస్వామి, వక్కలంక – కాశీ విశ్వేశ్వర స్వామి, వ్యాఘ్రేశ్వరం–వ్యాఘ్రేశ్వర స్వామి, పుల్లేటికుర్రు– అభినవ వ్యాఘ్రేశ్వర స్వామి, కె. పెదపూడి–మేనకేశ్వరస్వామి, గంగలకుర్రు– శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి, గంగలకుర్రు అగ్రహారం– వీరేశ్వరస్వామి,పాలగుమ్మి– చెన్న మల్లేశ్వరస్వామి, నేదునూరు –శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి వార్లు కొలువుదీరారు.

**రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ప్రభలు :**

ప్రభల తీర్థ మహోత్సవాలలో కొలువుదీరే ప్రభలలో వాకల గురువు (52 అడుగుల ఎత్తు), తొండవరం (51 అడుగుల ఎత్తు) ప్రభలు రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ప్రభలుగా గుర్తింపబడ్డాయి. ఇంత ఎత్తైన ప్రభలను తయారు చేయడం, వాటిని యువకులు తమ భుజస్కందాలపై ఎత్తుకుని కొబ్బరి తోటలు, అప్పర కౌశికలు దాటుకుంటూ సాకుర్రు గున్నేపల్లి సెంటర్లో తీర్థం జరిగే ప్రదేశానికి తీసుకురావడం ఎంతో శ్రమతో కూడిన పని. అయితే భగవదనుగ్రహంతో ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అవలీలగా మోసుకుపోతారు.అలాగే వీటికి బాసటగా పిల్ల ప్రభలను కొలువు తీరుస్తారు. వీటిని స్వయంగా 10 నుండి 15 ఏళ్ల వయసు ఉన్న చిన్నారులు తయారు చేస్తారు. జగ్గన్నతోట ప్రభల తీర్థానికి వెళ్లేవారు ముందుగా వీటిని దర్శించుకోవడం జరుగుతోంది. అలాగే మండలంలో మండలంలోని చిరుతపూడి డాము సమీపంలో జరిగే ప్రభల తీర్థంలో చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రభలు కొలువు తీరాయి. ప్రభల తీర్థాలు జరిగే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కొత్తపేట డిఎస్పి వెంకటరమణ ఆదేశాలతో పి.గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్ పర్యవేక్షణలో అంబాజీపేట ఎస్సై ఎ.చైతన్య కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## రైల్వే శాఖలోనే 'వందే భారత్' రైలు సరికొత్త సంచలనం

ఎంపీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ కే మాధవీలత తదితరులు బుల్లెట్ రైలును ఆసక్తిగా తిలకించారు. ట్రైన్ ఎక్కి బోగీలను, ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను తిలకించారు. కొద్ది సేపు చైర్ కార్ లో ఎంపీ, కలెక్టర్ కూర్చుని రైల్వే అధికారులతో ముచ్చటించారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశాఖపట్నం వైపు వెళుతున్న 'వందే భారత్' బుల్లెట్ ట్రైన్ కు కలెక్టర్ మాధవీలత జెండా ఊపి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ 2023 కొత్త సంవత్సరం ఆరంభంలో ప్రారంభించిన ఈ బుల్లెట్ రైలు రైల్వే శాఖకు ఒక సంచలనం, సరికొత్త రికార్డు తీసుకు రాగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాలంతో పాటు పరుగులు తీస్తున్న ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టు ఇటువంటి రైళ్ళు మరిన్ని రావాలన్నారు. వర్తక, వాణిజ్య రంగాలలో వారే కాకుండా చాలామంది విమాన ప్రయాణాలపైనే ఆసక్తి చూపిస్తున్నారని, చాలా త్వరగా గమ్యానికి చేరుకోవాలనే ఆలోచనతో సంపన్నులు రైలు ప్రయాణం కంటే విమానయానానికే ప్రాధాన్యత ఇస్తున్న తరుణంలో 'వందే భారత్' బుల్లెట్ ట్రైన్ రైల్వే శాఖకు ఒక సువర్ణాధ్యాయనమే అన్నారు. జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ హైదరాబాద్, విజయవాడ కి, విశాఖపట్నం కి ఈ రైల్ ప్రయాణం ఎంతో సౌకర్యంతో కూడుకున్నదని అన్నారు. ఉత్తర కాశీ నుండి దక్షిణ కాశీకి బుల్లెట్ ట్రైన్ అవసరమే.. కొవ్వూరు– భద్రాచలానికి కొత్త రైలు అవసరం ఉందన్నారు. ఇదే విషయమై అనేక సార్లు పార్లమెంటులో ప్రస్తావించినట్టు చెప్పారు. అలాగే కోస్తా ప్రాంతంలో పలు కొత్త రైల్వే లైన్లు, కొత్త రైళ్ళు వేయవలసిన అవసరాన్ని ఈ సందర్భంగా ఎంపీ భరత్ గుర్తు చేశారు. ట్రాక్స్ అన్నీ అప్గ్రేడ్ చేసి, ఎల్సీ గేట్లను పూర్తిగా క్లోజ్ చేసి, అవసరం ఉన్నచోట ఎల్వోబీ, ఆర్వోబీ తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. అలాగే భద్రత విషయంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ సూచించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వాణిజ్య కేంద్రం రాజమహేంద్రవరం నుంచి సికింద్రాబాద్ కు ప్రయాణికుల అవసరాన్ని గుర్తించి 'వందే భారత్' బుల్లెట్ ట్రైన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రధాన మంత్రి మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోదీ తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాన ఢిల్లీ నుండి వర్చువల్ విధానంలో పచ్చ జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్, రైల్వే శాఖ ఉన్నతాధికారులు సికింద్రాబాద్ రైల్వే స్టేషను లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు, ఎపి ఖాధి బోర్డ్ చైర్మన్ పిల్లి నిర్మల, స్థానిక నాయకులు అడపా శ్రీ హరి, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు. తొలిసారిగా రాజమహేంద్రవరం కి చేరుకున్న రైల్ ను వివిధ స్కూల్స్ కి చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఆసక్తి గా తిలకించారు.

# వైభవంగా కేశవరం జాతర...

## గనిపోతురాజు స్వామి ని దర్శించిన ఎమ్మెల్సీ తోట...



**మండపేట జనవరి 16, ప్రభాత వార్త బ్యూరో**


ప్రసిద్ధి చెందిన కేశవరం శ్రీ గని పోతు రాజు స్వామి వారి జాతర మహోత్సవలు సోమవారం వైభవంగా ఆరంభమయ్యాయి.మండపేట మండలం కేశవరం గ్రామంలో గని పోతురాజు స్వామి వారి తీర్ధ మహోత్సవల సందర్భంగా స్వామి వారిని మండపేట నియోజకవర్గ వైసీపీ ఇన్ ఛార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండపేట ఎంపిపి వుండమట్ల వాసు , ఆలయ కమిటీ ఛైర్మన్ కూసు నరసింహ మూర్తి , కమిటీ సభ్యులు పురంసెట్టి శ్రీనివాస్, చెబోలు కుమారి, కొల్లి నాగమణి, కొక్కిరి కామేశ్వరరావు, నాతిపాము ఆదిలక్ష్మి, సమ్మతం సత్యవతి, వై.సి.పి సీనియర్ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, మండల ఆర్ బి కె చైర్మన్ అన్నందేవుల చంద్రరావు, ఎంపిటిసి సభ్యులు అన్నందేవుల కృష్ణ, చంద్రమళ్ళ పోతురాజు, కొల్లి సుబ్రహ్మణ్యం, మన్నే నారాయణ మూర్తి, మన్నే భూషణం, ముక్కపాటి శ్రీనివాస్, చంద్రమళ్ల ఎసియ్య, తుపాకుల ప్రసన్నకుమార్ , అద్దంకి రమణ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ఈ ఓ అన్నందేవుల శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. రూరల్ ఎస్ ఐ బళ్ల శివ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రెల్లుగడ్డలో పందేల నిర్వాహకునికి దేహశుద్ధి.?

**అల్లవరం, జనవరి 16, ప్రభాతవార్త:**

అల్లవరం మండలం రెల్లుగడ్డ గ్రామంలోని కోడిపందేల్లో నిర్వాహకునిగా ఉన్న ఓ వైసీపీ నాయకునికి పలువురు దేహశుద్ధి చేసినట్లు తెలుస్తోంది. ముందు నుంచి సదరు వ్యక్తి వల్ల ఈ గ్రామంలో కోడిపందేల బరి వద్ద వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. గ్రామంలో అసాంఘీక కార్యకలాపాలకు కేంద్రబిందువుగా ఉన్నాడని, గతంలో కోడిపందేలు నిర్వహించి సరైన లెక్కలు చూపని కారణంగా గత కొంతకాలంగా సదరు వ్యక్తిపై గ్రామంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోన్న పరిస్థితి కనిపిస్తోంది. కోడిపందేల వద్దకూడా అన్నీ తాన్కె వివాదాలకు ప్రోత్సాహిస్తున్నాడని ఆరోపణలున్నాయి. ఈనేపథ్యంలోనే సదరు పందేల నిర్వాహకునిపై విసుగెత్తి దాడికి పాల్పడినట్లు సమాచారం.


## వైభవంగా కావిడుల ఉత్సవం



**పెదపూడి, జనవరి 16, ప్రభాతవార్త :**

గొల్లలమామిడాడలో వైభవంగా కావిడుల ఉత్సవం నిర్వహించారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామదేవతలైన నూకాలమ్మ, నేరేళ్ళమ్మ అమ్మవారికి ప్రతి ఏడాది సంక్రాంతి శోభ సందర్భంగా కనుమ పండుగ రోజున శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నుండి, గ్రామంలో ఉన్న వివిధ దేవస్థానాలు నుండి ప్రతి గృహాల నుండి చలిమిడి పానకాల కావిడలతో ఊరేగింపు మంగళ వాయిద్యాలు డప్పులు తో పురవీధుల్లో తోడుకొని వచ్చారు. అమ్మవారి దేవస్థానానికి తండోపతండాలుగా తరలివస్తు తీసుకుని వెళ్లారు.ముందుగా ఈ చలివిడి పానకాల కావిడిని వివిధ దేవాలయాల పానకాల కావిడలను అమ్మవారికి శాస్త్రక్తంగా సమర్పించి మహా నివేదన అర్చకులు రేజేటి వెంకట నరసింహాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం పూర్తి చేశారు. అనంతరం గ్రామస్తులు అమ్మవారికి చలివిడి పానకాలను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు శ్రీ సూర్యనారాయణ స్వామి అన్న ప్రసాద్ వితరణ కమిటీ తీర్థప్రసాదాలను నైవేద్యాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

## హత్యకు గురైన అండబోయిన రాజేష్



ధవళేశ్వరం లో సోమవారం సాయంత్రం అండబోయిన రాజేష్ (25) అనే యువకుడిని స్థానిక ఇందిరా కోలనీ కి చెందిన ఒక మైనర్ బాలుడు 8 కేసుల్లో ముద్దాయి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన గ్రామంలో ఉద్రిక్తత గా మారింది. అర్ద రాత్రి దాకా ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సి.ఐ.మంగాదేవి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# కన్నుల పండుగగా మకర జ్యోతి దర్శనం

- ఆంధ్రా శబరిమలైకు పోటెత్తిన భక్త జనం
- శరణుఘోషతో మారుమోగిన గిరిజన ప్రాంతం



**శంకవరం జనవరి 16 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రం గా ప్రసిద్ధి గాంచిన ఆంద్రాశబరీమలై లో మకర జ్యోతి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు మకర జ్యోతి దర్శనం కొరకు వచ్చిన భక్తులకు జ్యోతి దర్శనం అత్యంత వైభవంగా జరిగింది. మండలం లోని సిద్దివారిపాలెం లో నిర్మించిన ఆంద్రా శబరిమలై క్షేత్రం లో జనవరి 15న సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకుని వచ్చిన భక్తులకు ఎత్తైన కొండల మధ్య మకరజ్యోతి దర్శన బాగ్యం కొరకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులకు సాయంత్రం 6.18 ని.. లకు జ్యోతి దర్శన భాగ్యం కలిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డా కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి మాట్లాడుతూ సాక్షాత్తు అయ్యప్ప స్వామి జ్యోతి రూపంలో దర్శన మిస్తాడని మకర సంక్రాంతి రోజున జ్యోతి దర్శనం చేసుకోనే వారకి పుణ్య ఫలాలు అందుతాయి అని అన్నారు. జ్యోతి దర్శనం లో బాగంగా ఉదయం నుండి హెూమాలు క్రతువులు నిర్వహించి స్వామి వారికి మహా పంచామృతాభిషేకం, 12 గం నుండి ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ ,మద్యాహ్నం 3 గం నుండి ఆలయ ధర్మకర్త డా భూపతి కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి మరియు కుటుంబ సభ్యులు చే స్వామి వారికి పట్టు వస్త్రాలు ,మంచి ముత్యాలు, ఫల పుష్పాలు, ఆభరణాలు ఊరేగింపు తో వెల్లి స్వామి వారికి సమర్పించడం జరిగింది. సాయంత్రం 5 గం నుండి భజన కార్యక్రమాలు తో 18 మెట్లకు పడిపూజ నిర్వహించి అనంతరం 6.18 ని.. లకు ఎతైన పర్వత రాజ శిఖరం మీద నుండి భక్తులకు మకరజ్యోతి దర్శనం కలిగించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చైర్మన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సందర్భంగా పలువురు గురువులను పురోహితులను గురుస్వాములను సత్కరించారు సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులు అయ్యప్ప ల సౌకర్యార్థం అయ్యప్ప అనుగ్రహంతో కాటేజ్ నిర్మాణం కూడా చేపట్టనున్నామని ఆయన తెలిపారు పూజల అనంతరం భక్తులకు పులిహార పంపిణీ చేశారు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్య రామ్ కుమార్ రాజ్ కుమార్ భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు





## సంక్రాంతి సందర్భంగా
# చిన్నారుల నృత్య ప్రదర్శన

**అనపర్తి జనవరి 16 ప్రభాతవార్త :-**

అనపర్తి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ వీరుళ్ళమ్మ తల్లి జాతర ఘనంగా జరుగుతోంది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా అమ్మవారి జాతరలో గుడి దగ్గర చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దివాకర్ మాస్టర్ శిష్యులైన బాల నృత్య కళాకారులు విభిన్న నృత్య ప్రదర్శనలు చేశారు. వారి అద్భుత హావా భావాలతో కార్యక్రమాన్ని అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో దివాకర్ మాస్టారుకి చెందిన నాట్యవేద కూచిపూడి అకాడమీ కాకినాడ అమలాపురం అనపర్తి కి చెందిన నృత్య కళాకారుణులు సుప్రియ బిందు నిహారిక భువన భవ్య అఖిలాండేశ్వరి, మహాగణపతి, మూషిక వాహన, అయిగిరి నందిని, నరకాసుర వధ తదితర నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు, శ్రీశ్రీశ్రీ వీరుళ్ళమ్మ కమిటీ పాలకవర్గ సభ్యులు బాలలను అభినందించారు.



# హరిదాస్‌కి ఘన సన్మానం

**రౌతులపూడి, జనవరి 16( ప్రభాతవార్త ):**

సంక్రాంతి పర్వదినంలో గ్రామ గ్రామాన హరిదాసుల సంకీర్తన వినిపిస్తుంది. హరిదాసులు వీణ వాయిస్తూ, గజ్జెలుతో గళ్ళు గళ్ళు మనిపిస్తూ ఇంటింటికి తిరిగి జీవనం సాగిస్తూ ఉంటారు. హరిదాసుల సందడి తోనే సంక్రాంతి వచ్చిందని తెలియజేస్తుంది. దీనిలో భాగంగా సోమవారం మండలంలోని సిహెచ్ వి. పడాలపురం యూత్ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల సమక్షంలో నాగం వరహాలమ్మ ఇంటి వద్ద హరిదాస్ ని దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలు పూర్వీకుల ఆచారా సంప్రదాయాలను యువకులు తెలుసుకొని పాటించాలన్నారు. హరిదాసు ఆనందం వ్యక్తంచేశారు.



# సత్యదేవుని దర్శించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే అనిత



**అన్నవరం,జనవరి 16( ప్రభాత వార్త)**

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట టిడిపి మాజీ ఎమ్మెల్యే,పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత మంగళవారం అన్నవరం సత్యదేవుని దర్శించుకున్నారు, కుటుంబ సమేతంగా వ్రతమాచరించారు.మాజీ ఎమ్మెల్యే అనితకు అన్నవరం టిడిపి నాయకులు కాకినాడ జిల్లా పార్లమెంటు సభ్యుడు సర్లమర్ల మధుబాబు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛమతోస్వాగతం పలికారు. పొలం చిన్నా, రాయి శ్రీనివాస్, బండారు సురేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి శోభనిచ్చేవి రంగవల్లులే..
## సర్పంచి శాంతకుమారి..

**అంబాజీపేట, జనవరి 16, ప్రభాతవార్త..**

సంక్రాంతి ప్రత్యేక శోభనిచ్చేవి రంగవల్లులేనని మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాచవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్లో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దడంతో పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి కుమారి మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టే పండుగలు ప్రతికాగా నిలుస్తాయన్నారు. అనంతరం సర్పంచ్ శాంతి కుమారి, సుబ్బారావు దంపతులు సమకూర్చిన బహుమతులను ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారితో పాటు మరో పదిమందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణయితలుగా ఉపాధ్యాయులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టా పార్వతి, ఉప సర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు, ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఉందుర్తి నాగబాబు, కొర్లపాటి వెంకటేశ్వరరావు, నెల్లి శ్రీను, పిడి కుంపట్ల ఆదిలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన సంక్రాంతి సంబరాలు



**బిక్కవోలు ప్రభాత వార్త జనవరి 16**

బిక్కవోలు మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఆడంబరంగా నిర్వహించారు .బలభద్రపురం లో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. తాతా నగరం లో ద్వారంపూడి సోమిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం ఐన సత్తెమ్మ తల్లి సంబరాలు మూడు రోజుల పాటు కొనసాగాయి. సంక్రాంతి సంబరాలు లో భాగంగా ముగ్గులపోటీలు, సంప్రదాయ కోడి పందాల నిర్వహణ తో గ్రామం అంతా కోలాహలం గా మారింది.గ్రామంలో పుంత లో ముసలమ్మ తీర్థ మహెూత్సవాలు శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో అంగ రంగ వైభవం గా నిర్వహించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమంలతో పండగ మూడు రోజులూ కోలాహలం గా తీర్థ మహెూత్సవాలు నిర్వహించారు.భోగి పండగ నాడు ఈశ్వరుడి, కనుమ పండుగ నాడు గోపాలస్వామి ని గ్రామోత్సవం నిర్వహించి భక్తులు భజనల తో పురవీధుల్లో ఊరేగింపు జరిపించి సంక్రాంతి మహెూత్సవం ను చాటి చెప్పారు. అంగ రంగ వైభవం గా నిర్వహించిన సంక్రాంతి సంబరాలను స్థానిక ఎమ్మెల్యే సతీమణి శ్రీ మతి సత్తి ఆది లక్ష్మి సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి ప్రభల ఉత్సవాలు

**కొత్తపేట జనవరి15,ప్రభాత వార్త:**

డా బి ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో సంక్రాంతి ప్రభల ఉత్సవాలు అంబరాన్నంటాయి,ఉదయం నుండి కొత్తపేటలో వివిధ దేవాలయాల నుండి ప్రభలను సిద్ధం చేసి పూజలు జరిపి ప్రజలు సాంస్కృతిక నృత్యాలతో ప్రభలను గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు,కోనసీమ ప్రభల ఉత్సవాల చరిత్ర సుమారు 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర మాములుగా ప్రభల ఉత్సవాలు అన్నిచోట్లా కనుమరోజు జరిగితే కానీ కొత్తపేట లో సంక్రాంతి రోజు జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుందని పెద్దలు ద్వారా తెలిసింది ముఖ్యంగా ఈ ప్రభల ఉత్సవాలకు బోడి పాలెం వంతెన, పాతరామాలయంవీధి, కొత్త రామాలయం వీధి చెందిన పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఈ మూడు వీధులకు చెందిన సుమారు 14 ప్రభలు ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది వివిధ రకాల ఆకృతులతో వీరభద్రని ప్రభలను



అలంకరించి సిద్ధంగా ఉంచి, ముందుగా బోడి పాలెం వీధికి చెందిన ప్రభలు ప్రధాన రహదారిపై ఊరేగింపుగా వచ్చాయి.

తరువాత పాతరామాలయం కొత్త రామాలయం వీధికి చెందిన ప్రభలు వీధుల్లో ఊరేగి ప్రధాన రహదారిలో బోడి పాలెం ప్రభల ఊరేగింపు లో కలిసి ,అక్కడినుండి కొత్తపేట జూనియర్ కాలేజీ గ్రౌండ్ వరకూ మేళతాళాలతో, బాణాసంచా కాల్పులతో , బుట్టబొమ్మలు ,గరగలు వివిధ రకాల సినీ సంగీతాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు గా సాయంత్రానికి జూనియర్ కాలేజీ గ్రౌండ్ కి చేరుకున్నాయి, అనంతరం మూడు పార్టీలకు చెందిన బ్రహ్మాండమైన మందుకాలుపు, మినుమిట్లు కొలిపే రాకెట్లు , పేలుపు స్థంభాలు, ఈతచెట్లు, మల్లెపందిరిలు, ప్రత్యేక ఆకర్షణగా నాగుపాము , ఇటువంటి మందుకాలుపుతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ ఉత్సవంలో చుట్టుపక్కల గ్రామాలనుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ఇతరదేశాల నుండి వేలాది గా తరలివచ్చి వీక్షిస్తారు. కోనసీమ లో ప్రత్యేకంగా కొత్తపేట ప్రభల ఉత్సవాలు చాలా ప్రత్యేకతను చాటుకున్నాయి.



# జోరుగా కోడిపందాలు

**ముమ్మిడివరం, జనవరి 16, (ప్రభాత వార్త) :** సంక్రాంతి పండుగ సందర్భంగా గత మూడు రోజులుగా కోడి పందాలు యదేచ్ఛగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కోడి పందాలు యదేచ్ఛగా సాగాయి. రాజుపాలెం, పల్లెపాలెం, కొత్తలంక, అన్నంపల్లి, గేదెలంక కలతోపాటు పలు గ్రామాల్లో కొబ్బరి తోటల్లో కూడా కోడి పందాలు జరిగాయి. గుండాటలకు పోలీసులు అనుమతించకపోవడంతో కోడిపందాలతోనే సరిపెట్టారు. పండగ మూడు రోజులు లక్షల్లో పందాలు సాగాయి.

# అల్లవరంలో పది మందిపై కేసు నమోదు

**అల్లవరం, జనవరి 16, ప్రభాతవార్త:**

అల్లవరం మండల పరిధిలో పలు గ్రామాల్లో కోడిపందేలు నిర్వహించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు అల్లవరం ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు. మండల పరిధిలో రెల్లుగడ్డ, గుత్తులవారి పాలెం, కోడూరుపాడు గ్రామాల్లో కోడిపందేలకు సంబందించి మొత్తం పదిమందిపై కేసులు నమోదు చేశామని, వారి నుంచి కోడిపుంజులతోపాటు రూ.2770 నగదును స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీను నాయక్ వెల్లడించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# లక్ష మంది పేదలకు విద్యాదానం



నాన్న నుంచి అలవరుచుకొన్న సేవా భావంతో.. డిగ్రీ చదువుతూనే పేదల కోసం పాఠశాల ప్రారంభించారమె. 26 ఏళ్ల పాటు ఆ విద్యాయజ్ఞాన్ని కొనసాగించారు. అనారోగ్యం పాలై.. కోమాలోకి వెళ్లినా.. కోలుకుని సేవాపథంలోనే కొనసాగుతున్నారు నూకల పద్మావతి. లక్ష మందికి విద్యాదానం చేసిన ఈ స్ఫూర్తిప్రదాత తన సేవా ప్రయాణాన్ని తెలుసుకుందాం.

ప్రస్తుత పల్నాడు జిల్లా వినుకొండ మా సొంతూరు. అప్పట్లో అక్కడ అంతగా పదుపాయాలుండేవి కావు. మేం ఐదుగురు సంతానం. అన్నయ్య తర్వాత నేను. నాన్న అన్నపురెడ్డి కోటేశ్వరావు. కమ్యూనిస్టు భావజాలమున్న వ్యక్తి. విద్యార్థి సంఘాలతో కలిసి పనిచేశారు. ఆర్ఎంపి డాక్టర్‌గా ఎంతో మంది పేదలకు అండగా నిలిచారు. ఆయన ప్రభావం నాపైనా, అన్నయ్యపైనా ఎక్కువ. దీనికి తోడు మిషనరీ స్కూల్లో చదువుకున్నా. వీటన్నింటివల్లా చిన్నతనం నుంచే పేదలకు ఏదో చేయాలన్న తలంపు బలంగా ఉండేది. పదో తరగత చదువుతున్నప్పుడే. చుట్టుపక్కల పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెప్పేదాన్ని. నా సేవాభావం చూసి అక్కడి మసీదులో కొంత జాగా అద్దెకిచ్చి.. పాఠాలు చెప్పుకొమ్మన్నారు. అలా డిగ్రీ కొచ్చేసరికి.. ట్యూషన్లు కాకుండా ఏకంగా శారదా ఎడ్యుకేషనల్ సొసైటీని ప్రారంభించి.. ఉచితంగా చదువునందించడం మొదలుపెట్టా. నాన్న స్నేహితులొకరు ప్రిన్సిపల్‌గా వ్యవహరించేవారు. ఇవన్నీ చేస్తూనే ఎమ్మె పొయెట్రీ. ఎమ్మె తెలుగు పూర్తిచేశా. ఐదో తరగతివరకూ ఉన్న శారదా పాఠశాలలని జూనియర్ కాలేజీగా విస్తరించా. ఆంగ్ల మాధ్యమంలో చదవడం కోసంపిల్లలు దూరాలు వెళ్తుంటే.. చూడలేక శారదా కాన్వెంట్ పేరుతో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌నీ ప్రారంభించా. దీనికి నామమాత్రపు ఫీజులు ఉండేవి. వినుకొండ చుట్టుపక్కల గిరిజన గ్రామాలుండేవి. ద్విచక్ర వాహనంపై ఆ ఊళ్లన్నీ తిరిగి అక్కడి పరిస్థితులు తెలుసుని పిల్లలకోసం ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్‌ని మొదలుపెట్టా. కొన్నాళ్లు అంగన్‌వాడీల మాదిరిగా శారదా క్రచ్ సెంటర్లనీ నిర్వహించా. చిన్నపిల్లలకు ఉచితంగా పోషకాహారాన్ని అందించేవాళ్లం. ఇవన్నీ చేయడానికి మా అన్నయ్య రవికుమార్, మావారు ఉదయ్‌శంకర్ అన్ని విధాలుగా అండగా ఉన్నారు. ఇద్దరూ న్యాయవాదులు. మా విద్యార్థులు చదువుల్లోనే కాదు క్రీడల్లోనూ రాణించే వారు. ఒకసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు స్పోర్ట్స్ మీట్ జరిగింది. అందులో మా స్కూల్ ప్రతి పోటీలోనూ కప్ గెలుచుకుంది. దీంతో అక్కడికి అతిథిగా వచ్చిన కలెక్టర్ సొసైటీ అభివృద్ధి పనుల కోసం ఐదు ఎకరాలు ఇచ్చారు. ఈ స్థలాన్ని అక్కడే ఉంటున్న పేదలకు నివాస స్థలాలుగా పంచాం. అలాగే నడిచుంటే బాగుండేది. కానీ అన్నయ్య, మావారు నాకు దూరమయ్యారు. ఆ బాధతోనే నాకు బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చింది. ఆర్నెల్లు కోమాలో ఉండి బయటకొచ్చా. దాంతో 26 ఏళ్లపాటు సాగించిన విద్యా యజ్ఞంలో లక్ష మందికి పైగా పేద పిల్లలకు చదువు చెప్ప గలిగామన్న తృప్తితో.. బాధ్యతల్ని సిబ్బందికే అప్పగించేసి చికిత్స కోసం హైదరాబాద్ వచ్చా.

**సేవే సాంత్వన....** ఆత్మీయుల మరణాలు నన్ను బాగా కుంగదీశాయి. అది గమనించిన వైద్యులు 'ఇన్నాళ్లూ సేవా మార్గంలోనే ఉన్నారుగా.. ఇకపైనా ఆ దారిలోనే నడవండి త్వరగా కోలుకుంటారన్నారు. అలా 2012లో హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌కు వచ్చా. గమనిస్తే అక్కడ బతుకు దెరువు కోసం ఎక్కడెక్కడ నుంచో వచ్చిన వలసజీవులే కనిపించారు. వాళ్లకు సరైన ఉపాధి దొరకేది కాదు. అందుకే వీళ్లకు నైపుణ్యాలు అందిస్తే బాగుంటుందనిపించింది. వివిధ ప్రభుత్వ సంస్థల సాయంతో అక్కడి మహిళలకు కుట్లు, అల్లికలు, బ్యుటీషియన్, టైలరింగ్, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ మొదలు పెట్టా. ఈ పదేళ్లలో 8000 మందికి పైగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. కొందరు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తుంటే. చాలామంది స్వయం ఉపాధితో రాణిస్తున్నారు. ఎన్నిచేసినా నా దృష్టంతా చదువుపైనే ఉంటుంది. అందుకే అమ్మానాన్నల పేరుతో జవహర్ నగర్‌లో కెఎస్ పాఠశాల ప్రారంభించి ఉచితంగా చదువు, పోషకాహారం అందిస్తున్నా. లాక్‌డౌన్‌లోనూ సేవా కార్యక్రమాలు చేశా. ఆ తర్వాతా ఫిజియోథెరపీ కేంద్రాన్ని తెరిచి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నా. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే సొంత భవనంలో మరింత మందికి సేవ అందేలా కార్యక్రమాలు సాగించాలనుకుంటున్నా. నేకున్నా ఈ ట్రస్టు నిర్విరామం ఆ కొనసాగాలన్నదే నా ఆకాంక్ష. ❑



# ఆడపడుచుతో స్నేహాం..



**నూతనవధువు అత్తారింట అడుగుపెట్టేటప్పుడు లోలోపల భయం సహజం. ఆ ఇంటి వాతావరణం కొత్త అనిపిస్తుంది. త్వరగా అత్తింటిలో అలవాటు పడటానికి ఆడపడుచుతో అయ్యే పరిచయమే చేదోడు అవుతుంది.**

అత్తింటిలో అడుగుపెట్టే కొత్తపెళ్లి కూతురికి ఆందోళనతోపాటు పుట్టింటిపై బెంగ తోడవుతుంది. ఇటువంటి ఒంటరితనంలో మనసుకు దగ్గరగా ఒక స్నేహితురాలుంటే బాగుండు అనిపిస్తుంది. అలాగే ఆయా ప్రాంతాలకు తగినట్లుగా సంస్కృతి, సంప్రదాయాలుంటాయి. భర్త తరఫు కుటుంబానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవాలంటే అత్తామామలను అడగడం సబబు కాదు. అదే ఆ ఇంట ఆడపడుచు ఉంటే తెలుసుకోవచ్చు. ఆమెతో చేసే అరమరికల్లేని స్నేహమే. భవిష్యత్తులో అత్తింటితో విడదీయలేని అనుబంధాన్ని పెంచుతుంది. ఆమెను పరిచయం చేసుకొన్నప్పుడే మనసుకు దగ్గరవ్వబోయే స్నేహితురాలిగా భావిస్తే చాలు. అత్తింట అందరి మనసుల్లోనూ మంచి స్థానం సంపాదించొచ్చు.

**ఆ బంధం..** దాదాపు సమవయస్కురాలైన ఆడపడుచతో స్నేహం చేయడం మొదలుపెడితే మంచి స్నేహితురాలు దొరికినట్లే. తన అభిరుచులు, ఆశయాలను తెలుసుకోవాలి. ఆమె అభిప్రాయాలను గౌరవించాలి. అత్తింటిలో ప్రత్యేక సందర్భాలను అడిగి తెలుసుకొని ఈ సారి వాటినెలా ప్లాన్ చేద్దామని చర్చించాలి. మీ మనసులోని వియాలనూ తనతో పంచుకోగలిగితే నెమ్మదిగా ఆమె కూడా తన స్నేహ హస్తాన్ని అందిస్తుంది.

**ప్రేమగా..** తనతో మనస్ఫూర్తిగా చేసే స్నేహం ఇరువురిమధ్య కొత్తబంధాన్ని పెనవేస్తుంది. ఆమె సమస్యలకు మీదైన సలహాలిచ్చి పరిష్కరించొచ్చు. అయితే, తనలో నచ్చనవి కనిపించినప్పుడు వెంటనే వాటిని తక్కువగా మాట్లాడితే బంధం బెడిసికొడుతుంది. కొన్నిసార్లు సహనంగా సర్దుకుపోవాలి. అప్పుడే సంసారమనే కొత్త ప్రయాణం సజావుగా సాగుతుంది. ❑

# పొట్లకాయ కూర

**కావలసిన పదార్థాలు :** పొట్లకాయ-1, కొబ్బరినూనె- ఒక టీ స్పూను, ఉల్లి తరుగు-పావుకప్పు, కారం-ఒకటీ స్పూను, కొత్తిమీర- చిన్న కట్ట, కరివేపాకు-రెండు రెమ్మలు, పాలు - అరకప్పు (మరించాలి), ఉప్పు-తగినంత, తాజా కొబ్బరి తురుము-పావుకప్పు, జీలకర్ర-అరటీస్పూను, తరిగిన పిచ్చిమిర్చి - 2, ఆవాలు-పావు టీస్పూను, ఎండు మిర్చి - 4, పసుపు-పావుటీ స్పూను.



**తయారు చేయు విధానం :** స్టౌ మీద బాణలి ఉంచి వేడయ్యాక కొబ్బరి నూనె వేసి కాగాక ఎండు మిర్చి, ఆవాలు, జీలకర్ర, పసుపు వేసి వేయించాలి.
● ఉల్లితరుగు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు జతచేసి, ఉల్లి తరుగు బంగారు రంగులోకి మారేవరకు వేయించాలి. ● పొట్లకాయ ముక్కలు జతచేసి, మూత ఉంచాలి ● ముక్కలు బాగా మగ్గాక, ఉప్పు, మిరప కారం వేసి కలపాలి ● కొబ్బరి తురుము, పాలు జతచేసి మరోమారు కలిపి, మైత పెట్టి, రెండు నిమిషాలు ఉడికించాలి.● కూర బాగా దగ్గర పడిన తరువాత, కొత్తిమీర వేసి కలిపి దింపేయాలి.● అన్నం, రోటీలలోకి రుచిగా ఉంటుంది. ❑

# జామాకుతో ఈ సమస్యలు దూరం !

జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అయితే జామకాయలే కాదు. జామాకుల వల్ల కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. వీటితో కొన్ని రకాల చర్మ సమస్యలకు చెక్ పెట్టవచ్చు.మరి అవేంటో తెలుసుకుందాం..



**జిడ్డు చర్మతత్వమా? ....** చర్మతత్వం జిడ్డుగా ఉన్నవారు ఈ సమస్యను దూరం చేసుకోవడం కోసం రకరకాల ప్రయోగాలు చేస్తుంటారు. దీనికోసం పెరట్లో ఉండే జామచెట్టు చక్కటి పరిష్కారం చూపుతుందంటున్నారు సౌందర్య నిపుణులు. దీనికోసం గుప్పెడు జామాకులను తీసుకొని పేస్ట్ లాగా చేసుకోవాలి. అందులో రెండు టేబుల్ స్పూన్ల పేస్ట్‌ని తీసుకొని అంతేమొత్తంలో నిమ్మరసాన్ని కలపాలి. కలపగా వచ్చిన మిశ్రమాన్ని శరీరంపై అప్లై చేసుకోవాలి. ఇలా 30 నిమిషాల పాటు ఉంచి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేస్తే కొన్ని రోజుల్లో మీరు ఆశించిన ఫలితాన్ని గమనిస్తారు.

**మొటిమల నివారణకు..** ఈ రోజుల్లో చాలామంది అమ్మాయిలు మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. అలాంటి వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీ సెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

**బ్లాక్‌హెడ్స్ పోవాలంటే...** అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బంది పెట్టే మరో సమస్య బ్లాక్‌హెడ్స్. ముఖంపై అక్కడక్కడే ఉండే నల్ల మచ్చలనే బ్లాక్‌హెడ్స్ అంటారు. వీటికి జామాకు, కలబందతో చెక్ పెట్టవచ్చు. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతేమొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఇలా కలపగా వచ్చిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఆ సమస్యనూ తగ్గిస్తుంది..



చలికాలంలో చాలామంది దురద సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటివారికి కూడా జామాకు మంచి పరిష్కార మార్గం చూపుతుంది. దీనికోసం గుప్పెడు జామాకులకు కప్పు నీళ్లను జత చేసి 10 నిమిషాల పాటు వేడి చేయాలి. అందులోని ఆకులను తీసేసి ఆ నీళ్లను ఒక స్ప్రే బాటిల్‌లో నింపు కోవాలి. ఈ మిశ్రమాన్ని దురదగా అనిపించిన ప్రాంతంలో అప్లై చేసుకుంటే సరి. ❑



# స్నేహితుల్లో మార్పు కనిపిస్తే..

ఇద్దరు ప్రాణస్నేహితుల మధ్య దూరం పెరుగుతున్నట్లు సహ విద్యార్థులం దరికీ తెలుస్తోంది అత్యంత సన్నిహితులుగా ఉండే వారి మధ్య కూడా అప్పుడప్పుడూ ఇలా విభేదాలొస్తాయం టున్నారు మానసిక నిపుణులు. వాటిని దాటి నిజమైన స్నేహాన్ని నెలబెట్టుకోవడానికి కృషి చేయాలని సూచిస్తున్నారు.

రక్తబంధంకన్నా స్నేహబంధమే మిన్న అంటారు. అటువంటి బంధం దూరమవుతుందనిపిస్తే కాపాడుకోవడానికి ప్రయత్నించాలి. సమస్య అనిపించినప్పుడు కాసేపు చర్చించుకుంటే చాలు.. పరిష్కారం దొరుకుతుంది. భేదాభిప్రాయాల తెర తొలగిపోతుంది. ఒకరంటే మరొకరికి పూర్తిగా అర్థమవుతుంది. అలాకాకుండా దూరాన్ని పొడిగిస్తూనే ఉంటే అది శాశ్వతమయ్యే ప్రమాదం ఉంది. మనవల్ల అవతలివారికి ఇబ్బంది కలిగిందేమో తెలుసుకోవాలి. నిజంగా వారి మనసు కష్టపడిందని గుర్తిస్తే మాత్రం వెంటనే క్షమాపణలు చెప్పగలగాలి. అప్పుడే ఆ బంధం తిరిగి చిగురిస్తుంది.

**చిన్నదే..** స్నేహితుల మధ్య చాలా చిన్న అంశమే పెరిగి పెద్దదవుతుంటుంది. కొన్ని సార్లు మూడోవ్యక్తి లేనిపోనివి మాట్లాడి, వీరి బంధాన్ని బీటలువారేలా చేసే ప్రమాదాలు కూడా ఉంటాయి. ఆ విషయాన్ని సునిశితంగా గుర్తించగలగాలి. స్నేహితుల గురించి ఎందుటి వారెవరైనా చెడుగా చెప్పినప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. తమ స్నేహితుల గురించి పూర్తిగా తెలుసుకొని ఉంటే ఇటువంటి సమస్యలకు తావుండదు. మూడో వ్యక్తి ప్రవేశానికి ఆస్కారం ఉండదు. స్నేహ బంధం దూరమవకుండానూ.. ఉంటుంది. తమ మధ్య ఏర్పడిన సమస్యచాలా చిన్నదే అనుకొని, దాన్ని దాటే మార్గాన్ని చూసుకుని స్నేహాన్ని నిలబెట్టుకోవాలి.

**అపోహా...** స్నేహంలో మంచి, చెడు అంటూ ఉండదని భావించకూడదు. కొందరి స్నేహంగా ఉంటూనే ఎదుటివారి వద్ద మనల్ని తక్కువచేసి హేళనగా మాట్లాడతారు. ఇటువంటి ఆరిని స్నేహితులుగా భావిస్తే అది అపోహే అవుతుంది. నిజమైన స్నేహితులు తమ తోటివారిని ఏ సందర్భంలోనైనా గౌరవిస్తారు. ఎదుటివారు తక్కువచేసినా ఒప్పుకోరు. అటువంటివారిది నిజమైన స్నేహంగా భావిస్తే మంచి స్నేహతులను పొందొచ్చు. అలాగే ఒకరి నుంచి మరొకరు మంచి విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తే స్నేహితులు పరస్పరం స్ఫూర్తి ప్రధాతలవుతారు. ఆ స్నేహం అందరికీ ఆదర్శమవుతుంది. ❑

# తాడాట.. ఆడేద్దామా ?

తాడు అనగానే స్కిప్పింగ్ గుర్తొచ్చింది కదా! కానీ కాదు.. జిమ్‌లోనో..ఆటగాళ్ల పరిచయ వీడియోల్లో రెండు చేతుల్లో రెండు తాళ్లు పట్టుకొని అలల్లా పైకీ, కిందకీ అంటుంటారు గమనించారా? దాన్ని బాటిల్ రోప్ అంటారు. ఈ వ్యాయామం మనకీ చాలా మంచిది.



**సులువుగా అనిపిస్తోంది కదా..** కానీ కొన్ని సెకన్లకే చెమటలు పట్టించేస్తుంది. శరీరమంతటికీ మంచి వ్యాయామం కాబట్టి.. కొత్తగా ప్రారంభించే వాళ్లకీ ఇది చాలా అనువు అంటారు. నిపుణులు చేతులతో వేగంగా చేస్తుంటాం కదా.. కొద్ది సమయంలోనే ఎక్కు కెలోరీలు కరిగేలా చేస్తుందట. వేగంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఉత్తమ ఎంపిక. దీనితో శరీర పైభాగం వేగంగా కదులుతుంది. గుండెకు రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. పొట్ట దగ్గర పేరుకొన్న కొవ్వు త్వరగా తగ్గాలన్నా. శరీరానికి తీరైన ఆకృతి కావాలన్నా దీన్ని ఎంచుకోవచ్చు. ఈ ఒక్కదానితో పూర్తి శరీరానిక వ్యాయామం అయిపోతుంది. భుజాలు, నడుము, చేతులు, కాళ్లను దృఢంగా చేస్తుంది. అయితే త్వరగా అలసిపోతాం. కొంత సమయం పెట్టుకొని అలసట వస్తున్నా పూర్తి చేయడానికి ప్రయత్నించేయండి ఇదో అలవాటుగా మారితే మనసుపైనా సానుకూల ప్రభావం చూపెడుతుంది. దీన్ని మానసిక దృఢత్వానికి పరీక్షగా చెబుతారు శిక్షకులు. ఇక్కడ సరిగా పూర్తి చేయగలిగితే అదే తీరు ఇతర వాటిపై కొనసాగు తుందన్నమాట. అలా మానసిక ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది. ❑

# తీపితో శుభాకాంక్షలు ..


తీపితిను.. తియ్యగా మాట్లాడు !

సంక్రాంతి వస్తుందంటే ఓ నెల రోజుల ముందే పల్లెల్లో హడావుడి మొదలయ్యేది. వారం ముందు నుంచే.. అరిసెలు, పాకుండలు, జంతికలు వండే వారు. ఈ పండగని మనమే కాదు దేశవ్యాప్తంగా అందరూ చేసుకొంటారు. మరి వాళ్లేం వండుకుంటారో తెలుసుకుందాం..



**మహారాష్ట్రలో.** నువ్వులు, బెల్లంతో చేసిన లడ్డూలు ఒకరికొకరు తినిపించుకుంటారు. తీపి తిను.. తియ్యగా మాట్లాడు అని శుభాకాంక్షలు చెప్పుకొంటారు.

**అసోంలో..** బియ్యప్పిండితో అట్లు పోసి అందులో బెల్లం, వేయించిన నల్ల నువ్వులని ఉంచిన తిల్ పిటాలు తయారు చేస్తారు. ఇక కొబ్బరి లడ్లు, మరమరాల లడ్లు కూడా ఈ పండగ ప్రత్యేకమే.



**గుజరాత్‌లో:** ఈ పండక్కి 'ఉందియు' అనే వంటకాన్ని ప్రత్యేకంగా చేస్తారు. ఈ కాలంలో దొరికే బీన్స్, వంకాయలు, చిలగడదుంపలు, ఆలుగడ్డలు ఇలా అన్ని రకాల కాయగూరల్నీ కొత్త మట్టికుండలో వండుతారు. ఈ కూరని పూరీతో కలిపి తింటారు. మినప్పిండి, సెనగపిండి కలిపి చోలాఫలీ అనే చిప్స్‌ని కూడా ఇష్టంగా చేసుకుంటారు.

**బిహార్‌లో:** ఈ పండక్కి, మరమరాలు, బెల్లంతో చేసిన లడ్డూలు, చిక్కీలు చేసుకుంటారు. వీటిని లాయ్ పట్టీలంటారు. పల్లీపట్టీలు కూడా ఇష్టంగా తింటారు.

**బంగాల్‌లో:** ఈత బెల్లంతో పాయసాన్ని ప్రత్యేకంగా చేసుకుంటారు. దీనిని నోలెన్ గుర్ పాయస్ అంటారు. చిక్కని పాలు.. బెల్లం కలిసిన రుచితో నోలెన్ గుర్ పాయస్ అద్భుతంగా ఉంటుంది. ❑

# భగవదర్పితం



ఆధ్యాత్మికం

**ఈశ్వరార్పితం నేచ్ఛయా కృతం చిత్త శోధకం ముక్తి సాధకం**

తన కోరికతో సంబంధం లేకుండా కర్మలన్నీ భగవంతుడికి ఆర్పించడం ముక్తిని సాధించడానికి మార్గం అవుతుందంటారు రమణులు. కర్మ వలన దుఃఖం కలుగుతుందనే భావన పోవాలంటే ఫలితాన్ని అపేక్షించకుండా కర్మను ఆచరించాలి. కర్మలను ప్రసాదంగా స్వీకరిస్తే దుఃఖం అనుభవించే సమస్యే రాదు. దుఃఖం లేకపోవడమే మోక్షప్రాప్తి. కర్మను దైవానికి అర్పితం చేసినప్పుడు ఆ కర్మలకు తగిన ఫలాలను ఇచ్చే విషయంలో ఆయనే జాగ్రత్తపడతాడు. యమునోత్రి వద్ద యమునాదేవి గుడి సమీపంలో యాత్రికులు బియ్యాన్ని వస్త్రంలో మూటకట్టి వేడినీళ్లలో ముంచి ఉడికిస్తారు. అలా వండిన అన్నాన్ని అమ్మవారికి నైవేద్యం పెట్టి యాత్రను వెళ్తారు. పక్షం తర్వాత తిరిగొచ్చి ఆ ప్రసాదాన్ని బంధుమిత్రులకు పంచిపెడతారు. అన్నం వండిన కొన్ని గంటల తర్వాత దాన్ని ముట్టుకోని ఆచారపరాయణులు కూడా భక్తి వల్ల యమునోత్రి నుంచి తెచ్చిన ఆ ప్రసాదాన్ని ఆనందంగా స్వీకరిస్తారు. ఇలా భావించడం వల్ల కర్మలూ, ఫలితాలూ కూడా భతవదార్పితమై మనల్నిక బాధించవు. ఎవరైతే కర్మఫలాలను భగవత్ప్రసాదాలుగా చూడగలరో వారు కర్మలు, వాటి ఫలాలపై సరైన దృక్పథాన్ని అలవరచుకుంటారు. కర్మల పట్ల మమకారం గానీ, వాటి ఫలాల మీద ఇష్టాయిష్టాలు గానీ ఉండవు. ప్రసాదం తనకు ఇష్టమా కాదా, నాణ్యమైందేనా, రుచిగా ఉంటుందా అని విచారించం కదా! కర్మలకు తగిన ఫలాన్నిచ్చే బాధ్యత భగవంతుడిది ఐనప్పుడు వాటి గురించి బాధ పడటం రైల్లో ప్రయాణిస్తూ కూరల గంపను తలపై మోసిన చందమే భక్తిలేని కర్మ బంధ హేతువవుతుంది. కర్మయోగానికి జ్ఞానాన్ని జోడిస్తే మోక్షం ప్రాప్తిస్తుంది ఇదే రమణ మార్గం. ❑

# ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్లు!



సంక్రాంతి సీజన్‌లో విడుదలైన భారీ చిత్రాల్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య కూడ ఉంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే.. ఈ చిత్రానికి బాబీ కొల్లి దర్శకత్వం వహించారు. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లను రాబట్టుకుం టోంది.. తాజా సమాచారం ప్రకారం ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా కేవలం 3 రోజుల్లో రూ.108 కోట్లను వసూలుచేయటం విశేషం.. ఈ విషయాన్నిమేకర్స్ సోషల్‌మీడియా ఖాతాల ద్వారా అధికారికంగా వెల్లడించారు.. రానున్న రోజుల్లో ఈ మెగా చిత్రం మరిన్ని వసూళ్లు రాబట్టుకుంటుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.. ఈచిత్రంలో రవితేజ కీలకపాత్రలోనటించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మించిన ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ప్లస్ పాయింట్ అయ్యింది.

# యూఎస్ బాక్సాఫీసు వద్ద 1 మిలియన్



నందమూరి నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెర కెక్కిన చిత్రం వీరసింహారెడ్డి.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రం యూఎస్ బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టు కుంది.. ఇప్పటికే 1మిలియన్‌కు పైగా వసూళ్లను అందుకుంది..ఈచిత్రంతో బాలయ్య మరోసారి విజయభేరి మోగిం చారు.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. థమన్ సంగీతం అందించారు.

## 'పుష్ప' సంక్రాంతి సందడి

దేశ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు జోరుగా సాగాయి.. ఈ పండుగ కోసం సిటీల్లోని వాసులు అంతా సొంతూళ్లలో ఉన్నారు.. కనుమ రోజున కూ ప్రజటు ఎంజాయ్ చేశారు.. సామాన్యుల తోపాటు స్టార్స్ కూడ సంక్రాంతిని ప్రత్యేకంగా జరుపుకోవటం తెలిసిందే.. టాలీవుడ్ సెలబ్రిటీలు కూడ సంక్రాంతిని ప్రత్యేకంగా జరుపుకున్నారు.. నందమూరి బాలకృష్ణ, ఫ్యామిలీ మాజీ సిఎం,తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కూడ ఈ ఏడాది ఫ్యామిలీతో కలిసి ఏటా ఏడాది సంక్రాంతి సంబరా



ల కోసం నారావారిపల్లెకు వెళ్లటం,. అక్కడి వారితో కలిసి పండగ చేసుకోవటం విదితమే. జనవరి 15న కనుమ పండుగ రజున పూర్తిచేసుకుని బాలకృష్ణ ఫ్యామిలీ హైదరాబాద్ చేరుకుంది.. ఇక వీరి తరహాలోనే విజయ్ దేవరకొండత పాటు పులవురు టాలీవుడ్ సెలబ్రిటీలు తమఫ్యామిలీస్‌తో ప్రత్యేకంగా ఈసంక్రాంతిని సెలబ్రేట్ చేసుకున్నారు.. అందరిలానే ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్,.. ఈ యన కూడ ఈ సంక్రాంతిని ఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. అందరి లాగే ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కూడ ఈ సంక్రాంతిని ఐఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకోవటం విశేషం. అల్లు అర్జున్ తన సతీమణి స్నేహా రెడ్డి తన ఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకోవం విశేషం..భార్య పిల్లలతో అత్త గారింటిలో సమావేశమై సందడి చేశారు. ఆ ఫ్యామిలీకి సంబంధించిన వారితో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను అల్లుస్నేహారెడ్డి సోషల్‌మీడియా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నారు.

## పోస్ట్‌ప్రొడక్షన్‌లో కార్తీక్‌రాజు 'అధర్వ'



కెరీర్ ఆరంభం నుంచి విలక్షణ కథలను ఎంచుకుంటూ తనసినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు యంగ్ హీరో కార్తీక్ రాజు . ఇప్పటికే పడే సావే, ఆపరేషన్ గోల్‌షిప్, కౌసల్య కృష్ణ మూర్తి, సినిమాలుచేసి టాలీవుడ్ ఆడియెన్స్ మన్ననలు పొందారు. వెండితెరపై కార్తీక్‌రాజు నటనపై ప్రేక్ష కు లు మక్కువ చూపు తున్నారు. దీంతో కెరీర్ పరంగా బిజీగా మారిన కార్తీక్‌రాజు ఇవాళ తన పుట్టినరోజును జరుపుకుంటు న్నారు.. ఈ సందర్భం గా ఆయన తాజా చిత్రం అధర్వయూనిట్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపింది.. కార్తీక్ రాజు హీరోగా నటిస్తున్న అధర్వ లో సిమ్రాన్ చౌదరి, ఐరాలు హీరోయిన్లుగా నటిస్తు న్నారు.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదల చేసిన అప్‌డేట్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపు కుంటుంది. . అతి త్వరలో పలు భాషల్లోఈ మూవీని రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఈ అధర్వ సినిమాను మహేష్‌రెడ్డి తెరకెక్కిస్తు న్నారు.. సుభా ష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. పెగ్గో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. విజయ, ఝాన్సీలు ఈసినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రంలో అవరింద్ కృష్ణ ప్రముఖ పాత్రను పోషిం చారు. ఇప్పటి వరకు ఈసినిమా నుంచి కార్తిక్ రాజు, సిమ్రాన్ చౌదరి , ఐరా పాత్రలకు సంబం ధించిన ఫస్ట్‌లుక్‌లను విడుదల చేశారు. ఈ పోస్టర్‌తో పాటుమోషన్ పోస్టర్, గ్లింప్స్‌కు సోషల్‌మీడియా లో మంచి స్పందన వచ్చింది.. దీంతో సినిమాకు మంచి బజ్ ఏర్పడింది.. ఇపుడు ఈమూవీ చివరి దశ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉన్న చిత్రంయూనిట్ త్వరలోనే టీజర్, ట్రైలర్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తోంది.. క్రైమ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా ఈసినిమాలో ఇంకా ఎన్నో ఎమోషన్స్ ఉన్నాయి. లవ్, రొమాన్స్,కామెడీ ఇలా అన్ని జానర్లను టచ్ చేసేలా సినిమా ఉంటుందని మేకర్స్ అంటున్నారు. ఈసినిమా కోసం టాప్ టెక్నీషియన్లుపనిచేశారు.. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేయనున్నారు.

## బాక్సాఫీసు వద్ద బలంగా 'మజిలీ'



జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్ నాగచైతన్య నటించిన మజిలీ మూవీని మరాఠీలో వేద్‌గా రీమేక్ చేశారు.. ఈచిత్రం తాజా గా విడుదలైంది.. మౌత్ టాక్ ద్వారా కూడ బాగానే ఉండటం తో బాక్సా ఫీసు వద్ద మంచి వసూళ్లను రాబడుతోందని అంటున్నారు. ఇప్పటి వరకూ దాదాపు 45 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ మూవీ ఇంకా స్ట్రాంగ్‌గా కొనసాగుతోంది.. ఈచిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ దర్శకత్వం వహించారు.. జెనీలియా నిర్మించారు.. రొమాంటిక్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిన ఈచిత్రంలో జియా శంకర్, అశోక్ సరాఫ్ , విద్యాధర్ జోషి, తదితరులు కీలకపాత్రల్లో కన్పించారు.



## 'మిల్కీ బ్యూటీ' సోయగం

స్టార్ హీరోయిన్‌గా కెరీర్‌లో దూసుకుపోతోంది అందాల నయనతార.. సినీరంగంలో అడుగుపెట్టి 15ఏళ్లు పూర్తిఅవుతున్న ఆమెకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గటం లేదు.. ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వెబ్ సిరీస్‌ల్లో బిజీగా ఉన్నప్పటికీ ఈ అమ్మడు వరుస ఫొటో షూట్లతో అభిమానులతో పంచుకుంది.. తాజాగా మిల్కీబ్యూటీ నీలం రంగు డ్రెస్‌లో మెరిసి పోతూ కన్పించింది.. ప్రస్తుతం తమన్నాతాజా చిత్రం నెట్టింట వైరల్ అవుతున్నాయి.. ఈ ఫొటోల్లో ఈభామఅందాన్ని రెట్టింపు చేసింది.. 15ఏళ్ల కెరీర్‌లో 50కి పైగా సినిమాల్లో నటించింది.. మినియల్ యాక్స సెరీస్‌తోనే హై ఓల్టేజ్ అందన్నా ప్రదర్శించింది. కెరీర్ పరంగా చూస్తే తమన్నా ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా భోళాశంకర్ సినిమాలో నటిస్తోంది..

## 'ఆర్ఆర్ఆర్' మూవీని వీక్షించిన 'అవతార్' డైరెక్టర్

రాజమౌళి తెరకెక్కించిన ప్రతిష్టాత్మక పాన్ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్.. టాలీవుడ టాప్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్‌ల తొలి కలయికలో అత్యం భారీస్థాయిలో రూపొందిన చిత్రంది.. వరల్డ్ బాక్సాఫీసు వద్ద రూ.1200 కోట్లకుమించి వసూళ్లను రాబటిన ఈ మూవీ నెట్‌ఫ్లెక్స్‌లో విడుదలైన దగ్గర నుంచి యావత్ హాలీవుడ్ దిగ్గజాలనిసైతం అబ్బురపరిచింది.. ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులు అందుకున్న ఆర్ఆర్ఆర్ చిత్రాన్నితాజాగా గోల్డెన్ గ్లోబ్ అవార్డును అందుకుంది.. ఇండియా నుంచి ఈ అవార్డును దక్కించుకున్న రెండోసినిమాగా రికార్డును రాసింది.. ఈ చిత్రంయూనిట్‌పై హాలీవుడ్ ప్రముఖులు ప్రత్యేకంగా కలిసి చిత్రం



యూనిట్‌పై దర్శకుడు రాజమౌళిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇందులో భాగంగా హాలీవుడ్‌లో ప్రముఖ దర్శకుడిగా పేరొందిన స్టీవెన్ స్పీల్‌బర్గ్‌ను రాజమౌళి ప్రత్యేకంగా కలిశారు.మరో విషయాన్ని తాజాగా రాజమౌళి సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఆయనతో కలిసి ఉన్న ఫొటోలను షేర్ చేశారు. గ్రేట్ జేమ్స్ కెమెరూన్ ఆర్ఆర్ఆర్ సినిమాను వీక్షించారు. సినిమాను ఆయన ఎంతగానో ఇష్టపడ్డారు. తన భార్య, సంజీకి రికమెండ్ చేసి తనతో కలిసి మరో సారి చూశారు.. నాతో పది నిముషాల పాటు సినిమా గురించి ప్రత్యేకంగా విశ్లేషిస్తూ చర్చిం చటం ఇప్పటికే నమ్మలేకపోతున్నాం ధన్యవాదాలు' అంటూ ఆనందాన్ని రాజమౌళి పంచుకున్నారు.

# బాలకృష్ణ సేవాగుణం

టాలీవుడ్ టాప్‌స్టార్ నందమూరి బాలకృష్ణ యొక్క సేవాగుణం అందరికీ తెలిసిందే.. ఆయన తనవంతుగా ఎంతో మందికి సహాయంచేస్తున్నారు.. తన మాతృమూర్తి నందమూరి బసవ తారకం పేరిట నెలకొల్పిన క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతో మందికి సేవ చేస్తున్నారు. అంతేకాదు చాలా మందికి డబ్బు లేకుండా ఆపరేషన్లు క్యాన్సర్ చికిత్సలు అందిసుతన్నారు.. డబ్బులు కూడ ఇస్తూ తన గొప్పతనాన్ని, గొప్పమనసును చాటుకుంటున్నారు. తాజాగా క్యాన్సర్ కు లోనైన అమ్మాయికి తన సొంత ఖర్చులతో వైద్యం చేయించారు.. తను హోస్ట్‌గా వ్యవహరిస్తున్న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె టాక్‌షో ప్రభాస్, గోపీచంద్‌ల ఎపిసోడ్‌కు తనని తన ఫ్యామిలీని ఆహ్వానించి వేదిక సాక్షిగా మరికొంత మొత్తాన్నిఅందించిన సహృదయతను చాటుకున్నారు.. తన సహాయం అర్జించికపోయినా ఆపదలో ఉన్న వారి గురించి తెలుసుకుని బాలయ్య స్పందిస్తూ ఉంటారనే సంగతి విదితిమే.. ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నారు.. రీసెంట్‌గా మరోసారి బాలయ్యతన గొప్ప మనసుని చాటుకున్నారు.. అనంతపురంకు చెందిన ఓ అమ్మాయి ఇంటర్ చదువుతూ బోన్ క్యాన్సర్‌కు లోనయ్యింది.. ట్రీట్మెంట్ కోసం డాక్టర్లు రూ.10లక్షలు ఖర్చవుతుందని తెలిపారు.. వారి ఆర్థిక స్థోమత అంతంమాత్రంగానే ఉండటంతో చికిత్సచేయించలేపోయారు.. ఈ విషయం తెలుసు కున్న బాలయ్యవెంటనే వారికి ఫోన్‌చేశారని తెలిసింది.. వివరాలు తెలుసుకుని ఆ అమ్మాయి ట్రీట్మెంట్ కోసం వైద్యులతో మాట్లాడి వెంటనే ట్రీట్మెంట్‌ను మొదలు పెట్టించారట ఆయన.. ఈ విషయం తెలుసుకున్న బాలయ్యఅభిమానులు జై బాలయ్య అంటూ సోషల్‌మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు.

## సూపర్‌స్టార్ మూవీ రీరిలీజ్ కబుర్లు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, భూమిక జంటగా ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ కాంబినేషన్‌లో రూపొందిన సినిమా 'ఒక్కడు' 2003 లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీమంచి హిట్ అందుకుంది.. ఇపుడు రీరిలీజ్ చేశారు. దీంతో ఈసినిమాకు మంచి కలెక్షన్లు కూడ వచ్చాయి.. ఈచిత్రం మొదటి రెండు రోజులు 2.39 కోట్ల షేర్ వసూలు చేసిన సినిమా రూ.3.71 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని తెలిసింది.

## 'బాలుగాడి లవ్ స్టోరీ' టీజర్

ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను ,జబర్దస్త్ గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి నటీనటులుగా యల్ శ్రీనివాస్ తేజ్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ ఆకుల మంజుల నిర్మిస్తున్నచిత్రం బాలుగాడి లవ్‌స్టోరీ.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఒక సాంగ్ మినహా షూటింగ్ మొత్తం పూర్తిచేసుకుంది.. ఈసందర ంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ముందుగా వీడియో బైట్ ద్వారా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ టీజర్‌ను విడుదల చేశారు.. అనంతరం ముఖ్యఅతిథిగా దర్శకుడు సముద్ర, చిత్రంమోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.. స్థానిక కార్పొరేటర్ హరిగౌడ్, శ్రీహరి గౌడ్, రెవలాన్స్ కాస్మటిక్స్ సౌత్ ఇండియా ఇన్‌చార్జి మహేష్, చిందం మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, బాలుగాడి లవ్‌స్టోరీ టీజర్ చాలా బాగుందన్నారు. నటీనటులు కొత్తవారైనా చాలా బాగా నటించారన్నారు. దర్శకుడు కొత్తవాడైనా సినిమా చాలాబాగా తీశారని అన్నారు.మంచి కాన్సెప్ట్‌తో కథను నమ్మి తీసిన నిర్మాతకు ఈసినిమా బిగ్ హిట్ ఇవ్వాలని అన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈసినిమా టీం అందరికీ గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని





అన్నారు. చిత్ర నిర్మాత ఆకుల భాస్కర్ మాట్లాడుతూ, దర్శకుతు ఎల్ శ్రీనివాస్ తేజ్ చెప్పిపన కథ నచ్చటంతో మా అబ్బా యిని హీరోగా పరిచయం చేస్తూ ఈసినిమాను తీయటం జరిగిందన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న సినిమా బాగా వచ్చిందన్నారు. మార్చిలో విడుదల అవుతున్న ఈసినిమా ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్, చిత్ర హీరో ఆకుల అఖిల్, చిత్రహీరోయిన్ దర్శక మీనన్ తదితరులు మాట్లాడారు.

## డిజిటల్ ప్రీమియర్‌కు ముహూర్తం

యంగ్‌హీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 18 పేజెస్. .ఈచిత్రం థియేటర్లలో రిలీజ్ అయి ప్రేక్షకుల అభిమానం చూర గొంది.. ఈచిత్రం ఇపుడు డిజిటల్ ప్రీమియర్‌గాప్రేక్షకుల మధ్యకు మరోసారి రాబోతోంది.. ఈచిత్రం డిజిటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటిటి నెట్‌ఫ్లిక్స్ సొంతంచేసుకుంది.. ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్ లో ఈనెల 27న డిజిటల్ ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఆహా వీడియోలో కూడ అదే డేట్ నుంచి ప్రసారం కానుంది.. ప్రముఖ దర్శకుడు సుకుమార్ స్టోరీ అందించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రానికి పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించారు. గోపీసుందర్ సంగీతం అందించారు.. జీఏ2 పిక్చర్స్ , సుకుమార్ రైటింగ్స్‌పై సంయుక్తంగా రూపొందింది..



# భారత్‌లో కొత్త తరహా ఉగ్రవాదానికి పాక్ యత్నాలు

**ప్రముఖ నేతల హత్యకు ఇక్కడి ఉగ్రమూక, నేరగాళ్లతో స్కెచ్**

**ఢిల్లీలో వెలుగుచూసిన యువకుడి హత్య తరహాలో**

**మరికొందరిని చంపేందుకు వ్యూహాలు?.. అప్రమత్తమైన నిఘా వర్గాలు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** దాయాది దేశం పాకిస్తాన్ ఓవైపు ఆర్థికంగా దివాళ అంచున నిలబడినా భారత్‌పై విద్వేషాలు, ఉగ్రవాద కార్యకలాపాలను మా త్రం వీడడం లేదు. ఇప్పటి వరకు నిర్వహించిన దానికి భిన్నంగా కొత్త తరహా ఉగ్రవాద కార్యకలాపాల విస్తరణకు, ఢిల్లీలో పేరొందిన నాయకులను హత్య చేసేందుకు పాక్ గూఢాచార సంస్థ ఐఎస్ఐతో పాటు దాని అనుబంధ ఉగ్రవాద సంస్థలు రంగంలో దిగినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో భారత్‌కు చెందిన ఓ మాజీ ఉగ్రవాది, మరో నేరగాడు కలిసి ఓ అమాయకుడిని దారుణంగా చంపి, అతని శరీరాన్ని ముక్కలు చేసి, వారం రోజుల పాటు తాముండే ఇంట్లోనే వుంచి ఆన క వాటిని మురికి కాలువలో పడవేసిన వైనం సాదాసీదాగా జరిగింది కాదని దీని వెనుక పాక్ ఉగ్రవాద సంస్థల హస్తం వుందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. తాము హత్య చేసిన యువకుడిని దారుణం జరిగిన సమయంలో హత్యను వీడియో చిత్రీకరించిన ఇద్దరు నేరగాళ్లు ఈ వీడియోను పాక్‌లోని ఉగ్ర సంస్థకు పంపి ఆ సంస్థ నుం చి రెండు లక్షల రూపాయలు నజరానాగా అందుకున్నారు. తాము తలచుకుంటే ఎవరినైనా హత్య చేయగలమని నిరూపించుకునేందుకు ఇద్దరు నేరగాళ్లు పాక్ ఉగ్రవాదుల కు చెప్పినట్లు, దీని ద్వారా ఢిల్లీలో పేరొందిన నాయకులను హత్య చేసే బాధ్యతలను పాక్‌కు చెందిన లష్కర్ ఏ తోయిబా, ఖలిస్తాన్ ఉగ్రవాద సంస్థలు ఇద్దరు నేరగాళ్లకు అ ప్పగించిందని నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఘటన తరువాత నిఘా వర్గాలు పాక్ ఉగ్రవాదుల టార్గెట్‌లో వున్న వారిని అప్రమత్తం చేశాయి.

ఢిల్లీలో గత డిసెంబర్ 15వ తేదీన పార్కులో వున్న ఓ యువకుడిని ఢిల్లీలోనే నివసించే మాజీ ఉగ్రవాది నౌషద్, మరో కరుడుగట్టిన నేరగాడు జగ్జీత్ సింగ్ తమ ఇ ంటికి మద్యం, మాదకద్రవ్యాలు ఇస్తామని నమ్మించి తీసుకువెళ్లి దారుణంగా అంతమొందించారు. ఈ దారుణాన్ని ఇద్దరు నేరగాళ్లు వీడియో తీసి పాక్‌లోని లష్కర్ ఏ తోయినా ఉగ్రవాది సొహైల్‌కు పంపారు. దీని తరువాత ఉగ్రవాది సొహైల్ దుబాయ్‌లో వుంటున్న మరో ఉగ్రవాది ద్వారా నౌషద్, జగ్జీత్ సింగ్‌లకు రెండు లక్షల రూపాయలు అందేలా చేశాడు.

కాగా నౌషద్ గతంలో పలు ఉగ్రవాద కేసుల్లో నిందితుడు. జగ్జీత్‌సింగ్ హత్యతో పాటు పలు ఇతర తీవ్రమైన కేసుల్లో నిందితుడు. వీరిద్దరికి జైల్లో పరిచయం ఏర్పడగా దీని తరువాత ఇద్దరు కలిసి ఢిల్లీలో ఉగ్రవాద కార్యకలాపాలను కొత్త తరహాలో నిర్వహించేందుకు సిద్ధపడి పాక్‌లోని లష్కర్ ఏ తోయిబా నాయకుడు సొహైల్‌తో మాట్లాడి ఒప్పందం చేసుకున్నాడు. ఇందులో భాగంగా తాము ఢిల్లీలో ఎవరినైనా ఈజీగా హత్య చేయగలమని నిరూపించుకునేందుకు ఓ అమా యకుడిని మద్యం ఆశచూపి ఇంటికి తీసుకు వచ్చి చంపారు. ఇతన్ని చంపే సమయంలో అరగంట వరకు వున్న వీడియో తీసి, దీనిని సొహైల్‌కు పం పారు. ఈ వీడి యో ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం రేపుతోంది. యువకుడిని హత్య చేసిన త రువాత అతని శరీరాన్ని ముక్కలుగా చేసి ప్లాస్టిక్ సంచుల్లో వుంచి పది రో జుల పాటు ఇంట్లోనే దాచి వుంచారు.

అనంతరం వీటిని మురికి కాలువలో పడవేశారు. వీటిని కూడా నౌషద్, జగ్జీత్ సింగ్‌లు వీడియో తీశారు. నౌషద్, జగ్జీత్ సింగ్ లను అరెస్టు చేసిన ఢిల్లీ పోలీసులు మొదట వీరు పాల్పడ్డ హత్య మామూలుదే అయి వుంటుందని భావించినా, విచారణ సమయంలో వెలుగుచూసిన విషయాలు చూ సి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తాము ఈ హత్య పగ, ప్రతీకారం కోసమో...? డబ్బుల కోసమో చేయలేదని, పాక్‌లోని ఉగ్రవాదుల మెప్పుకోసం చేశామని, వారు ఆదేశిస్తే ఢిల్లీలో కొందరు ప్రముఖులను ఇలాగే హత్య చేసేందుకు వ్యూహాలు రెడీ చేస్తున్నామని నౌషద్, జగ్జీత్ సింగ్‌లు పోలీసులకు చెప్పడం సంచలనం రేపింది. ఇదే సమయంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల కొత్త తరహా ఉగ్రవాద కుట్రలు వెలుగు చూశాయి. దీంతో నౌషద్, జగ్జీత్ సింగ్‌లను ఢిల్లీ పోలీసులు మరింత లోతుగా విచారిస్తున్నా రు. వీరి టార్గెట్‌లో వున్న వారిని గుర్తించే పనిలో వున్నారు. ఇదే సమయంలో వీరికి దుబాయ్ నుంచి డబ్బులు పంపిన ఉగ్రవాదిని గుర్తించే పనిలో వున్నారు.

# 9 రాష్ట్రాలపై బిజెపి గురి

≫ ప్రసంగించిన పార్టీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్.. బలహీనమైన బూతులను గుర్తించి, వాటిని బలోపేతం చేయాలని ప్రధాని మోడీ ఆదేశించారని గుర్తు చేశారు. అందుకు సంబంధించి నడ్డా ఇప్పటికే వివరించారని ఆయన పేర్కొన్నారు. రెండురోజులపాటు జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ప్రధానంగా ఆరు అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. 2023లో జరిగే 9 రాష్ట్రాల ఎన్నికలతోపాటు 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలకు కూడా ఈ సమావేశాల్లోనే మెగా ప్రణాళికను సిద్ధం చేస్తారు. పార్టీ నిర్మాణానికి సంబంధించిన అంశాలతోపాటు ఆర్థిక, రాజకీయ అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. జి 20 సదస్సుకు భారత్ నేతృత్వం వహించడంలాంటి అంశాలతోపాటు, మోడీ హయాంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాలు, ప్రపంచమంతా కొవిడ్ మహమ్మారితో ఆందోళన చెందుతున్నవేళ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి ప్రజలకు గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహించేలా కార్యకర్తలకు తర్ఫీదున్విడంపైనా కార్యవర్గం చర్చించనున్నది. ప్రతి రాష్ట్రం నుంచి ఈ సమావేశానికి ప్రతినిధులు వస్తుండటంతో దేశంలో స్థూలంగా పార్టీ పరిస్థితిపై ఓ అంచనాకు రానున్నారు. తద్వారా 2024 ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించనున్నారు.

# వచ్చే వారం నుండి మార్కెట్లోకి కొత్త పసుపు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వచ్చే వారం నుండి మార్కెట్‌లోకి కొత్త పసుపు రానుంది. దీంతో అధికారులు వాటి కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నారు.పసుపు అమ్మకాలను ఈనామ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించనున్నారు. ప్రస్తుతం మార్కెట్‌కు పాత పసుపు వస్తుండగా, కాడా రకం క్వింటాల్ 4,100 రూపాయలు నుండి 7,500 రూపాయల వరకూ ధర పలుకుతోంది. మోడల్ రకం పసుపు క్వింటాలు 5,600 రూపాయల నుండి 6,500 రూపాయల వరకూ, గోళా రకం పసుపు క్వింటాలుకు 4 వల ఉండి 6,500 రూపాయల మధ్య ధర పలుకుతోంది. కొత్త పసుపు మార్కెట్‌క వచ్చే అది మరింత ధర పలికే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ తదితర జిల్లాల్లో పసుపును రైతులు సాగు చేస్తున్నారు.

# జూలై 1 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించండి

**సిఎంకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వేతన సవరణ సంఘం(పిఆర్‌సి)ను ఏర్పాటు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూలై 1వ తేది నుంచి జీతాలు చెల్లించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు 42 రోజుల పాటు సకల జనుల సమ్మె చేస్తే ఆ నాటి ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. పార్లమెంటులో బిజెపి మద్దతుతో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది స్వరాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. స్వరాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కులను కాపాడాల్సి ఉండగా, అడుగడుగునా వారిని మోసంచేస్తున్నారన్నారు. ప్రతినెల 1వ తేదిన జీతాలు తీసుకోవడం ఉద్యోగుల హక్కుగా ఉన్నప్పటికీ, సక్రమంగా జీతాలు చెల్లించకుండా వారి హక్కులను కాలరాస్తున్నారన్నారు. 317 జిఓ అమలు పేరుతో ఉద్యోగుల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి మానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డిలను కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. పిఆర్‌సి విషయంలో మోసం చేస్తున్నారన్నారు. స్వరాష్ట్రంలో సిఆర్ బిస్వాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తొలి పిఆర్‌సి నివేదికను 2018 జూలై 1వ తేదినుంచి అమలు చేయాల్సినప్పటికీ 21నెలలు అమలు చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టారన్నారు. మీ కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయలకు పెంచిన జీతం అమలు కాకుండా 21 నెలలు నష్టపోయారన్నారు. ఈ యేడాది జూన్ 30వ తేది నాటితో మొదటి పిఆర్‌సి గడువు ముగియబోతుందన్నారు. పిఆర్‌సి కమిషన్ నియమించక పోవడం అన్యాయం, ఉద్యోగులను, ఉపాధ్యాయులను దగా చేయడమే అవుతుందన్నారు. ఈ విషయంలో మీరు అనుసరిస్తున్న వైఖరి ఏ మాత్రం సమర్థనీయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే పిఆర్‌సి ఏర్పాటు చేయాలన్నారు. పిఆర్‌సిని ఏర్పాటు చేయని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పక్షాల బిజెపి ఉద్యమనిస్తుందన్నారు.

# 19 నుంచి జిల్లాల్లో కంటి వెలుగు శిబిరాలు

**షెడ్యూల్ ప్రకారం ప్రజలు వచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలి**

**ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక వెళ్లాలి**

**సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఖమ్మంలో లాంఛనంగా ప్రారంభిస్తారని.. ఆ తరువాత 19న అన్ని జిల్లాల్లో నూ కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించనున్నట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్లకు చెప్పారు. 19 నుంచి జిల్లాల్లో ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా.. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంపై మంత్రి హరీష్ రావు సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి పాల్గొన్నారు. జనవరి 19న ఉదయం 9 గంటల నుంచి జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని.. ఇలా చాలా సున్నితమైన కార్యక్రమమని.. దీనిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రత కల్పించాలన్నారు. 18న ఖమ్మంలో సీఎం లాంఛనంగా ప్రారంభిస్తుండగా.. 19న జిల్లాలోలన ప్రారంభించాలన్నారు. 19న జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టర్, డీఎంహెచ్‌వోలు వాట్సాప్ ద్వారా ప్రతి బృందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాల్లో ఉన్న వైద్య బృందాలు సమీప పట్టణాలు, మండల కేంద్రాల్లో నైట్‌హాల్ట్ చేసేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 8.45 గంటలకే బృందాలు క్యాంపుకు చేరుకోవాలన్నారు. కంటి వెలుగు క్యాంపు నిర్వహణకు సంబంధించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రతి ఇంటికి కంటివెలుగు ఆహ్వాన పత్రిక వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో వచ్చేలా షెడ్యూల్ చేయాలన్నారు. క్యాంపు నిర్వహణకు అవసరమైన సామాగ్రి, మందులు, కళ్లద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలకు తప్పనిసరిగా వారి ఆధార్‌కార్డు తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో



కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమానిన నిర్వహిస్తున్నందున కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని.. ప్రణాళికా బద్ధంగా ప్రజలు క్యాంపులో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కంటే బృందాల సంఖ్య రెట్టింపు చేసినందున అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయాలని.. చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్త వహించాలని సీఎస్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# డిమాండ్ బ్యాడ్జీలతో కంటి వెలుగు డ్యూటీలకు

**తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయం**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అన్ని రకాల ఏఎన్ఎంలు డిమాండ్ బ్యాడ్జిలతో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో డ్యూటీలకు హాజరు కావాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయించింది. వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య, విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డీ ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 నుంచి 21 వరకు జరిగే కంటి వెలుగు వెలుగు కార్యక్రమంలో డిమాండ్ బ్యాడ్జిలతో డ్యూటీలకు హాజరు కావాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియోద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాద నాయక్ తెలిపారు. వైద్య, ఆరోగ్య రంగానికి ఆయువు పట్టుగా ఉండి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నా నేటికీ రెగ్యులరైజ్ కాకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఏఎన్ఎంలు ఏక కాలంలో 36 రకాల రికార్డులను ఆన్‌లైన్‌లో.. ఆఫ్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్య, ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు 8, 9, 10 పీఆర్‌సీల ప్రకారం బేసిక్‌పే ఇచ్చారు.. కానీ ప్రస్తుతం తెలంగాణలో మొదటి పీఆర్‌సీ బేసిక్‌పే ఇవ్వకుండా 30 శాతం వేతనాలు పెంచడం వలన ఏఎన్ఎంలు ప్రతి నెలా రూ. 5వేలు నష్టపోతున్నారని యాద నాయక్ ఆవే దన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీరందరినీ వెంటనే ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందనను బట్టి జనవరి 22న తదుపరి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్టు తెలిపారు.

# తెలంగాణ పదం లేకుండా ఏర్పాటైన బిఆర్ఎస్

**ఆ పార్టీ పనిపట్టే దిశగా కాంగ్రెస్ : మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** పార్టీలో తెలంగాణ అనే పదం లేకుండా బిఆర్ఎస్ ఏర్పాటు చేసుకున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు.



సోమ వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యాయ సంఘం నాయ కులు హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నో ఆటుపోట్లు చూసిన సముద్రం లాంటిదన్నారు. పదవులే పరమావధిగా బిజెపి, టిఆర్ఎస్ నాయకులు పనిచేస్తున్నారన్నారు. సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ లేదని, మీకు పదవులు వచ్చాయంటే సోనియాగాంధీ బిక్షతో వచ్చా యన్నారు. ఈ నెల 20, 21, 22లో ఎఐసిసి ఇన్‌చార్జి తెలంగాణ పర్యటనకు వస్తున్నారని, ఇటీవలం కలవని నేతలతో కూడా సమావేశం అవుతారన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర, పార్టీ బలోపేతం మీద చర్చిస్తారన్నారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. టీచర్ల బదలీలు, ప్రమోషన్లు తప్పుల తడకగా ఉందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలకు వందల కోట్లు పెట్టి సామాన్యులు ఎన్నికల్లో పాల్గొనకుండా చేస్తున్నారన్నారు. టీచర్ల ఎమ్మెల్సీ లో కూడా అదే కుట్ర చేస్తున్నారన్నారు. ఉపా ధ్యాయ సంఘం నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికలలో కూడాద మరోసారి వంచించకుండా ఆదరాబాదరాగా ఎన్నికలకుగా వెళ్లారన్నారు. ఇతర శాఖలలో పదోన్నతులు ఇచ్చి ఉపాధ్యాయులకు గతంలో ఇవ్వలేదన్నారు. అనేక సార్లు కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటం వల్లనే ప్రమోషన్లు వచ్చినందుకు సంతోషం కానీ, ఉపాధ్యాయులకు 2005 లోనే ఇప్పుడు ఇచ్చిన అన్ని పదోన్నతులు ఇచ్చామన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఈ ప్రకటన చేశారని, కస్తూరిబా పాఠశాలలో బదలీలు లేవు. రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా జిఓ తెచ్చి బదిలీలలో ఉపాధ్యాయులకు న్యాయం చేయలేద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి డిఏలు ఇస్తే, ఇప్పుడు నాలుగు డిఏలు పెండిం గ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి నెల ఒకటో తేదిన రావాల్సిన జీతాలు సమయానికి రావడం లేదన్నారు.

# 32 రోజుల్లో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి

- దరఖాస్తుకు 4 రోజులు.. సర్టిఫికెట్ల సమర్పణకు 3 రోజులు
- అధికారుల వెరిఫికేషన్‌కు మరో 3 రోజుల సమయం
- మార్గదర్శకాలను సిద్ధం చేసిన పాఠశాల విద్య

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను 32 రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్య డైరక్టర్ సిద్ధం చేశారు. అయితే ఏ రోజు నుంచి బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తారనేది ఒకటి, రెండు రోజుల్లో పూర్తి షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశం ఉంది. పాఠశాలల్లో క్లియర్ వెకెన్సీ లిస్టును, గ్రేడ్-2 హెడ్మాస్టర్స్ మరియు స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టును ఒక రోజు ప్రకటిస్తారు. ఆన్‌లైన్‌లో బదలీల కోసం దరఖాస్తులను స్వీకరించడానికి 4 రోజుల సమయం కేటాయిస్తారు. వాటికి సంబంధించిన హార్డ్ కాపీలను సమర్పించడానికి 3 రోజుల సమయం ఇవ్వనున్నారు. ఉపాధ్యాయులు సమర్పించిన సర్టిఫికెట్స్‌ను వెరిఫికేషన్‌ను 3 రోజుల్లో పూర్తి చేస్తారు. డీఈవో ఆఫీసులో సీనియారిటీ లిస్టుతోపాటు ప్రమోషన్లకు అర్హులైన వారి లిస్టును ప్రకటిస్తారు. వాటిపై అభ్యంతరాలను ఒక రోజు స్వీకరిస్తారు. వాటిని ఆర్‌జేడీ స్థాయిలో ఒక రోజు పరిశీలించి పరిష్కరిస్తారు. మరొక రోజు ఫైనల్ సీనియారిటీ, ప్రమోషన్ లిస్టును ప్రకటిస్తారు. గ్రేడ్-2 హెడ్మాస్టర్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లకు ఒక రోజు సమయం ఇస్తారు. ఒక రోజు బదలీలు చేస్తారు. రెండు రోజులు ఎస్ఏలు బదలీలకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి మరో రెండు రోజులు బదలీలకు అవకాశం ఇస్తారు. ఎస్ఏల బదలీల అనంతరం ఎస్ఏలుగా పదోన్నతులు పొందడానికి వెకెన్సీలు లిస్టును ప్రకటిస్తారు. ఎస్‌జీటీ నుంచి ఎస్ఏలుగా పదోన్నతులు పొందేవారి నుంచి దరఖాస్తులు. బదలీలకు అవకావం ఉన్న ఎస్‌జీటీల లిస్టు ఒక రోజు ప్రకటిస్తారు. తరువాత 2 రోజులపాటు బదలీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇలా మొత్తం 32 రోజులోలన ఉపాధ్యా యుల బదలీలు, పదోన్నతులకు సంబంధిం చిన ప్రక్రియను పూర్తి చేయనున్నారు. వీటికి సంబంధించిన షెడ్యూల్ లను ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించనున్నారు.

# 10 లక్షల టన్నుల కంది పప్పుల దిగుమతి

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** మార్కెట్‌లో పప్పుల ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 10 లక్షల టన్నుల కంది పప్పును దిగుమతి చేయాలని నిర్ణయించింది. కంది పప్పు దిగుమతికి 2024 మార్చి 31వ తేదీ వరకూ లైసెన్స్ కూడా ఇచ్చింది. దీంతో దేశీయ మార్కెట్‌లో పెరిగిన పప్పుల ధరల నుండి సామాన్యులకు విముక్తి కలగనుంది. దీనికి సంబంధించి కేంద్రం ప్రణాళికను సిద్ధం చేసింది. గత ఏడాది డిసెంబరు నెలలో దాదాపు 2 లక్షల టన్నుల వరకూ కందులను దిగుమతి చేసుకుంది. మన దేశంలో చాలా వరకూ కంది పప్పు తూర్పు ఆఫ్రికా, మయన్మార్ నుండి వస్తుంది. మరోపక్క గత ఏడాది కందిపప్పు దిగుబడి 43.4 లక్షల టన్నులుగా ఉంది. 2022-23 పంటల సంవ్సరంలో అంటే జూలై నుండి జూన్ నెల వరకూ ఉత్పత్తి 38.9 లక్షల టన్నులు వరకూ ఉంటుందని అంచనా. ప్రధానంగా కరువుతో పాటు, పంటకు అనేక రకాల తెగుళ్లు సోకడం, భారీ వర్షాలతో ఈ సారి కందిపప్పు దిగుబడి తగ్గనుం దని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# 22న ఎఇఇ పోస్టుల భర్తీ పరీక్ష

**హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం: టిఎస్‌పిఎస్‌సి**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** వివిధ శాఖల్లోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షను ఈ నెల 22న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్స్ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. వివిధ ప్రభుత్వ శాఖల్లోని 1540 ఏఈఈ పోస్టుల భర్తీ కోసం సెప్టెంబర్ 3న టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్12-2022ను జారీ చేసిన విషయం తెలిసింది. ఏఈఈ పరీక్షను ఈ నెల 22న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.. తిరిగి మధ్యాహ్నం 2.30 గంల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓఎంఆర్ విధానంలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు 45 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రంలోని వెళ్లాల్సి ఉంటుందని కమిషన్ ప్రకటించింది.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-1

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఒక్క పాజిటివ్ కేసు మాత్రమే నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,449 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4,111 వరకు చేరింది. ఒక్క రోజులో 3,527 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,83,35,966 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటివరకు కరోనా నుంచి 8,37,293 మంది కోలుకోగా (99.51శాతం) శనివారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 45కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క కరోనా పాజిటివ్ కేసు నమోదైంది.

# విద్యార్థుల నామినల్ రోల్స్‌ను 19లోపు పంపించాలి

**ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్**

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించిన నామినల్ రోల్స్ వివరాలను ఈ నెల 19లోపుగా ఇంటర్ బోర్డుకు పంపించాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్షలు మార్చి 15 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకుక సంబంధించి హాల్ టికెట్స్ పేర్లలో తప్పులను.. విద్యార్థి పేరుతో తప్పులను, సెకండ్ లాంగ్వేజ్‌లో మార్పులు, మీడియం మార్పు, గ్రూప్ మార్పు తదితర వాటికి సంబంధించిన మార్పులు ఏమైనా ఉంటే.. సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్స్ జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి ద్వారా ఇంటర్ బోర్డుకు మెయిల్ ద్వారా పంపించాలని నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాలేజీల ప్రిన్సిపాల్స్ నామినల్ రోల్స్‌ను ఈ నెల 19లోగా పంపించాలని.. అదనపు సమయం కేటాయించబడతని ప్రకటనలో స్పష్టం చేశారు.

# సిఎం కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది

- జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా నిర్మాణంలో ఉన్న సచివా లయం వచ్చే నెల 17న ప్రారంభమవుతుందని లేఖ విడుదల చేశారన్నారు. భవన నిర్మాణంలో కాంగ్రెస్‌కి బలమైన సంబంధం ఉందన్నారు. కూల్చే సమయంలో సిఎంని కలిసి అందులో కొత్త భవనాలు ఉన్నాయని, ఒకసారి పునరాలోచన చేయాలని కాంగ్రెస్ కోరిందని, ఎవరి మాట వినకుండా శంకుస్థాపన చేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ఉండాలని అనేక సార్లు చెప్పినా వాళ్లకు ఇష్టం ఉన్నదే చేస్తున్నామన్నారు. 17వ తేదిన సిఎం పుట్టినతేది నేపథ్యంలో ప్రకటించామని అంటున్నారు. జన్మదినం పెద్ద జరుపుకోండి, కానీ సచివాలయం ప్రారంభం ఎందుకు అన్నారు. ఏదైనా అధికారిక భవన నిర్మాణంలో విధివిధానాలు ఉంటా యన్నారు. ఆదరాబాధరగా నిర్మించిన భవనానికి అన్ని రకాల అనుమతులు తీసుకోవాలి. ఇది ప్రైవేటు భావనలకు కూడా వర్తిస్తుందన్నారు. సిఎం అధికారంలోకి వచ్చాక ఏదైనా నా శిలాఫలకం ఉండాలని అనుకుంటున్నారు. అన్ని మతాలను కాంగ్రెస్ గౌరవిస్తుందన్నారు. కానీ ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వం జోతిష్యం మీద ఆధారపడటం సరికాదు అన్నారు. సచివాలయం నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని, ఒకవైపు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. నిర్మాణం పూర్తయిన తరువాత పర్యావరణ, అగ్నిమాపక, హెచ్ఎండిఎ అనుమతులు తీసుకోవాలన్నారు. భవన నివాసానికి యోగ్యం గా ఉందని శాఖలు అనుమతి ఇవ్వాలన్నారు. అలాంటివి ఏమీ లేకుండా ఆక్సుపెన్సీ సర్టిఫికెట్‌లు లేకుండా సచివాలయం ఎలా ప్రారంభిస్తారన్నారు. సిఎం కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, ప్రజల సొమ్ము ప్రతిపైసా జాగ్రత్తగా ఖర్చు పెట్టే బాధ్యత మీ మీద ఉందన్నారు. సచివాలయంలో ఉన్నవిలువైన వస్తువులు ఎక్కడికి పోయాయి, ఎవరికి అమ్మారు అనేది ఇంత వరకు చెప్పలేదన్నారు. ప్రారంభించే తేది మీద పునరాలోచన చేయాలన్నారు.





# బ్యాటింగ్ మెరుపుల వెనుక ఈ ముగ్గురి కృషి

## సపోర్టింగ్ స్టాఫ్‌ను అభిమానులకు పరిచయం చేసిన కోహ్లి

**న్యూఢిల్లీ:** మైదానంలో నిప్పులు చేరిగే బంతులను టీమిండియా బ్యాటర్లు అలవోకగా బౌండరీలు దాటించడం వెనుక సపోర్టింగ్ స్టాఫ్ కృషి చాలా ఉందని విరాట్ కోహ్లి పేర్కొన్నాడు. నిన్న శ్రీలంకతో 3వ వన్డే ముగిసిన తర్వాత బిసిసిఐ టివిలో శుభ్‌మన్ గిల్‌తో కలిసి విరాట్ మాట్లాడాడు. ఈ సందర్భంగా వారిద్దరు భారత జట్టు త్రోడౌన్ నిపుణులైన డి.రాఘవేంద్ర, నువాన్ సెనెవిరత్నే, దయానంద గరానీని అభిమానులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కోహ్లి మాట్లాడుతూ ఈ ముగ్గురు నాకు ప్రతిసారి ప్రపంచస్థాయి శిక్షణను అందిస్తారు.
మరే బౌలర్‌కు సాధ్యం కాని రీతిలో వారు నెట్స్‌లో గంటకు 145, 150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసిరి మమ్మల్ని సవాలు చేస్తారు. వారు ఎప్పుడూ మమ్మల్ని ఔట్ చేయడానికి ప్రయత్నిస్తూ మా ప్రతిభను పరీక్షిస్తారు. ఆ సమయంలో అది మాకు కఠినంగా అనిపిస్తుంది. నేను ఇటువంటి ప్రాక్టీస్ లేకుండా క్రికెటర్‌గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ చాలా తేడా ఉందని నిజాయితీగా చెబుతున్నాను. దీనిలో చాలా క్రెడిట్ వీరికే దక్కుతుంది. మీరు వీరి పేర్లు, ముఖాలు గుర్తుపెట్టుకోండి. మా విజయాల వెనుక వీరి శ్రమ ఎప్పుడూ దాగి ఉంటుంది అని వివరించారు. శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ ఈ ముగ్గురు సమష్టిగా 1200 నుంచి 1500 వికెట్లు తీసుకుని ఉంటారు. మ్యాచ్‌లో ఎదురయ్యే అన్ని రకాల పరిస్థితులను తట్టుకునేలా మమ్మల్ని సంసిద్ధులను చేస్తారు అని వెల్లడించాడు. క్రికెట్‌లో బ్యాటింగ్ సాధనకు ఉపయోగించే పరికరాన్ని సైడ్ ఆర్మ్ అంటారు. ఇది పొడవుగా ఉండే ఒక గరిటె వంటటి పరికరం. దీని ముందు భాగంలో బంతిని అమర్చి ఒక వ్యక్తి వేగంగా విసురుతాడు. బ్యాటర్లు దీని సాయంతో వైవిధ్యమైన బంతులను సాధన చేస్తుంటారు. డి.రాఘవేంద్ర రఘుగా భారత జట్టు అభిమానులకు పరిచయం ఉన్న వ్యక్తి. ఇతడిది ఉత్తర కర్ణాటకలోని కుముత ప్రాంతం. 1990లో క్రికెట్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ముంబయి వచ్చాడు. ఆటలో రాణించకపోవడంతో తిరిగి బెంగళూరు వెళిపోయాడు. అక్కడ నేషనల్ క్రికెట్ అకాడమీలో కోచ్‌లు, ఆటగాళ్లకు సహాయకుడిగాపనిచేశాడు. రఘు సైడ్‌ఆర్మ్‌త్రోలు బ్యాటర్లను విపరీతంగా ఆకట్టుకొన్నాయి. సచిన్ , ధోని వంటివారు తమ ట్రైనింగ్ సెషన్లకు రఘును తీసుకెళ్లడానికి ఇష్టపడేవారు. ఇక తన బ్యాటింగ్‌పై రఘు ప్రభావాన్ని కోహ్లి తాజాగా వివరించాడు. పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు మిడ్నాపూర్ జిల్లాలోని ఓ గ్రామం నుంచి దయానంద వచ్చాడు. కోల్‌కతా సివిక్ పోలీస్ వాలంటీర్‌గా పనిచేశాడు. ఇతడు మీడియం పేస్ బౌలర్. ఆ తర్వాత త్రోడౌన్ కోర్సు పూర్తి చేశాడు. అనంతరం ఆంధ్రా రంజీ టీమ్‌తో కలిసి పనిచేశాడు. 2020లో పంజాబ్ జట్టు త్రోడౌన్ నిపుణుడిగా కెరీర్‌ను ప్రారంభించాడు. రఘుకు కొవిడ్ పాజిటివ్ రావడంతో తొలిసారి టీమిండియా వెంట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాడు. ఆనటటి నుంచి జట్టుతో కొనసాగుతున్నాడు. 42 ఏళ్ల నువాన్ 2018కు ముందు దాదాపు పదేళ్లపాటు శ్రీలంక జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా పనిచేశాడు. 2018లో పాకిస్తాన్ లెఫ్టార్మ్ సీమరైన మహమ్మద్ అమీర్, జునైద్ ఖాన్‌లను ఎదుర్కొనేందుకు భారత్ జట్టు నువాన్ త్రోడౌన్ సేవలను కోరింది. నాటి నుంచి అతడు జట్టుతోనే కొనసాగుతున్నాడు.

# వచ్చే యేడాది కూడా లేనట్లే?

### పంత్ హెల్త్ విషయంలో షాకింగ్ అప్‌డేట్!

ఆట



**ముంబయి:** కొత్త యేడాదికి ఇంటికెళుతూ ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఆరోగ్యం గురించి షాకింగ్ వార్త తెలిసింది. ఈ ఏడాది ఐపిఎల్‌లో అతను ఆడటం లేదని ఇప్పటికే సౌరవ్‌గంగూలీ వెల్లడించాడు. అయితే తాజాగా ఇప్పుడు అందుతున్న సమాచారం ప్రకారం పంత్ కేవలం ఈ ఐపిఎల్ మాత్రమే కాదు. వన్డే వరల్డ్ కప్ కూడా మిస్ అవుతాడట. వచ్చే యేడాదిలో జరిగే టీ20 వరల్డ్ కప్ కూడా అతను ఆడబోడని తెలుస్తోంది. పంత్ కనీసం 18 నెలల పాటు క్రికెట్‌కు దూరం అవుతాడని కొందరు నిపుణులు చెపుతున్నారు. దీంతో అతను వచ్చే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, ఐపిఎల్ మాత్రమే కాకుండా వన్డే వరల్డ్ ప్ కూడా ఆడలేడని తెలుస్తోంది. అంతేకాదు ఆ తర్వాత జరిగే సిరీసుల్లో కూడా పంత్ ఆడలేడు. వచ్చే ఏడాది జూన్ నెలలో జరిగే టి20 వరల్డ్ కప్‌లో కూడా పంత్ ఆడటం అనుమానమే. టెస్టుల్లో భారత్‌కు పంత్ చాలా కీలకమైన ఆటగాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలంటే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఖచ్చితంగా నెగ్గాలి. ఈ సిరీస్‌లో పంత్ లేని లోటు ఖచ్చితంగా కనిపిస్తుందని మాజీలు అంటున్నారు. పంత్ వికెట్ కీపర్ కాబట్టి అతను చేసే ప్రతి పనీ మోకాళ్లపైనే భారం చూపుతుంది. వికెట్ల వెనుక కూర్చోవాలన్నా పక్కలకు చటుక్కున దూకాలన్నా, మోకాళ్లు పర్‌ఫెక్ట్‌గా ఉండటం అవసరం. వాటికే శస్త్రచికిత్స జరగడం వల్ల తను కోలుకోవడానికి కొంచెం టైం పడుతుంది. అందుకని అతన్ని తొందరపెట్టడం కూడా కరెక్ట్ కాదు. కాబట్టి పంత్ కోలుకోవడానికి చాలా టైం పడుతుంది అని బిసిసిఐ వర్గాలు అంటున్నాయి. మరి పంత్ మళ్లీ జట్టుతో ఎప్పుడు కలుస్తాడో చూడాలి. పంత్ క్రికెట్‌కు దూరం అవడంతో ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మరో కొత్త కెప్టెన్ వేటలో పడిన సంగతి తెలిసిందే. కొత్త ఏడాదిలో తల్లికి సర్‌ప్రైజ్ ఇద్దామని వెళుతుండగా రూర్కీ సమీపంలో పంత్ కారుకు యాక్సిడెంట్‌అయిన సంగతి తెలిసిందే. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో అతనికిప్రాథమిక చికిత్స అందించిన అనంతరం డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పంత్ కొంత కోలుకున్న తర్వాత అతన్ని ముంబైలోని అంబానీ ఆసుపత్రికి బిసిసిఐ తీసుకొచ్చింది. ఈ ఆసుపత్రిలోనే పంత్‌కు పలు శస్త్రచికిత్సలు జరిగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అతని మోకాళ్లకు రెండు ఆపరేషన్లు చేసినట్లు సమాచారం.



## స్టార్ క్రికెటర్ల కుమార్తెలపై వ్యాఖ్యలు చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ దిగ్గజం మహేంద్రసింగ్ ధోనీ కుమార్తె జీవా, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కుమార్తె వామికపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన గుర్తు తెలియని వ్యక్తులపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జీవా, వామికలపై సోషల్ మీడియాలో దారుణ రీతిలో వ్యాఖ్యలు చేయడాన్ని ఢిల్లీ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ పోలీసులకు నోటీసులు పంపింది. దీనిపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్వాతి మలివాల్ స్పందించారు. తమ నోటీసుల తర్వాత ఢిల్లీ పోలీసులు ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారని వెల్లడించారు. అతి త్వరలోనే నిందితులను అరెస్ట్ చేసి, జైలుకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఎఫ్ఐఆర్ కాపీని కూడా ట్వీట్ చేశారు.

## హైదరాబాద్ చేరుకున్న న్యూజిలాండ్ క్రికెటర్లు



**ముంబయి:** టీమిండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో తొలి వన్డే జరగనుంది. మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆన్‌లైన్‌లో విక్రయిస్తోంది. ఆన్‌లైన్‌లో టికెట్స్ కొనుగోలు చేసిన వారు ఎల్‌బి స్టేడియం లేదా గచ్చిబౌలి స్టేడియంలలో ఫిజికల్ టికెట్లను తీసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు తొలి వన్డే కోసం న్యూజిలాండ్ జట్టు హైదరాబాద్‌కు చేరుకుంది. శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన కివీస్ జట్టుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎస్కార్ట్ మధ్య ఎయిర్‌పోర్టు నుంచి హోటల్‌కు కివీస్ ప్లేయర్లు చేరుకున్నారు. ఈ సాయంత్రం 4 గంటల నుంచి ఉప్పల్ స్టేడియంలో న్యూజిలాండ్ జట్టు ప్రాక్టీస్ చేయనుంది. టీమిండియా ఆటగాళ్లు కాసేపట్లో హైదరాబాద్ చేరుకోనున్నారు.



## ఉప్పల్, వైజాగ్ స్టేడియంలలో త్వరలో అంతర్జాతీయ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల క్రికెట్ ప్రేమికులకు ఇక పండగే. హైదరాబాద్, విశాఖపట్నం వేదికలుగా త్వరలో అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగనున్నాయి. గతేడాది ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రెండు అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగ్గా, రెండింటిలోనూ భారత్ జయకేతనం ఎగరేసింది. ఇప్పుడు మరోసారి మన దగ్గర అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగనుండటంతో క్రికెట్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే మ్యాచ్ హైదరాబాద్‌లోనే జరగనుంది. ఈ నెల 18న ఉప్పల్ మైదానంలో ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తారు. దీనికిగాను ఇప్పటికే రెండు జట్లు హైదరాబాద్ చేరుకున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే, టి20 సిరీస్‌లు ముగిసిన అనంతరం టీమిండియా స్వదేశంలో ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టులు ఆడనుంది. అనంతరం మూడు వన్డేల సిరీస్ జరుగుతుంది. ఈ సిరీస్‌లోని రెండో వన్డేకు వైజాగ్ ఆతిథ్యం ఇవ్వనుంది. మార్చి 19న ఈ మ్యాచ్ నిర్వహిస్తారు. గతేడాది భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఐదు టి20ల సిరీస్ జరగ్గా మూడో టి20కి విశాఖ ఆతిథ్యం ఇచ్చింది. అప్పటికే ఈ సిరీస్‌లో భారత్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి డీలాపడిన సమయంలో విశాఖలో విజయగర్జన చేసింది. 48 పరుగుల తేడాతో ప్రత్యర్థిని చిత్తుచేసి సత్తా చాటింది. ఇంకో మ్యాచ్ విషయానికొస్తే మూడు టి20ల సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గతేడాది సెప్టెంబర్ 25న మూడో టి20 జరిగింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 16:** రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్ కంపెనీల వంటి దిగ్గజ షేర్లు క్షీణించడంతో దేశీయ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగానే ట్రేడింగ్ ప్రారంభించినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరిగింది. చివరికి సెన్సెక్స్ 168.21 పాయింట్లు క్షీణించి 60,092.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.75 పాయింట్లు పెరిగి 17,894.85 పాయింట్ల వద్దస్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.81.57 వద్ద స్థిరపడింది. టెక్‌మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి,



హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో జస్ట్ డయల్ లాభాలు మూడింతలకుపైగా పెరగడంతో కంపెనీ షేరు 10శాతానికిపైగా పెరిగి రూ.58.55 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. భారత్ బిల్ పేమెంట్ సంస్థ కిందవిద్యుత్తు, డిటిహెచ్, నీరు, గ్యాస్ తదితర బిల్లు చెల్లింపు సేవల్ని అందిస్తున్న భారత్ బిల్ పేమెంట్ ఆపరేటింగ్ యూనిట్‌ను నిర్వహించేందుకు పేటిఎం బ్యాంక్‌కు ఆర్‌బిఐ అనుమతి ఇచ్చింది. సోమవారం ఈ షేరు ధర 1.27శాతం క్షీణించి రూ.553గా నిలిచింది.

# ఈసారి బడ్జెట్ మధ్యతరగతి వారిదే: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జనవరి 16:**కేంద్ర బడ్జెట్‌కు ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొన్న ఒత్తిళ్ల తనకు తెలుసునని అన్నారు. అయితే అదే సమయంలో ప్రస్తుత ప్రభుత్వం మధ్య తరగతి ప్రజలపై ఎలాంటి కొత్త పన్ను విధించలేదని కూడా చెప్పారు. ఫిబ్రవరి 1న లోక్‌సభలో నిర్మలా సీతారామన్ 2023-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వం ఆదాయపు పన్ను పరిమితిని పెంచి మధ్య తరగతి పన్ను చెల్లింపుదారులు, ఇతరులకు ఉపశమనం ఇస్తుందని చాలా మంది దేశ ప్రజలు భావిస్తున్నారు. తాను కూడా మధ్యతరగతికి చెందిన కుటుంబం నుంచి వచ్చానని, తాను కూడా ఆ ఒత్తిళ్లను అర్థం చేసుకోగలనని నిర్మాలా సీతారామన్ అన్నారు. మధ్యతరగతి ప్రజల విషయంలో ఇబ్బందులు తనకు తెలుసన్నారు. మోడీ ప్రభుత్వం కొత్తగా మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి పన్నులు తీసుకురాలేదని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే రూ.5లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు ఉంటుందని తెలిపారు. 27 నగరాల్లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం, జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు 100 స్మార్ట్ సిటీలను రూపొందించడం వంటి అనేక చర్యలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం మరింత చేయూతనిస్తుందని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం దేశంలో ఈ కేటగిరీ కింద జనాభా పెరిగిందనిఅన్నారు. ఈ క్రమంలో వారి సమస్యలను తాను బాగా అర్థం చేసుకున్నానని నిర్మలా సీతారామన్ తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇదే చివరి పూర్తి బడ్జెట్. దీని తర్వాత దేశంలిన అనేక రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. అయితే ఇది మధ్యంతర బడ్జెట్ అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలకు ముందు ప్రభుత్వం ప్రజలకు మరిన్ని రాయితీలు ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ బడ్జెట్‌లో పన్ను శ్లాబ్‌లలో కూడా మార్పులు చేయనున్నట్లు రెవెన్యూ కార్యదర్శి తరుణ్ బజాజ్ సూచించారు.




## నిరాశపరచిన చమన్ మెటాలిక్స్ లిస్టింగ్




**ముంబై, జనవరి 16:** కొత్త వారం మార్కెట్లోకి కొత్త ఐపిఒ అరంగేట్రం చేసింది. ఇది ఇన్వెస్టర్లకు ఊహించని లాభాలను తెచ్చిపెట్టింది. దీంతో ఇన్వెస్టర్ల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఏకంగా 75 శాతం లాభం పొందడంతో మార్కెట్లో ఇప్పుడు ఈ ఐపిఒ గురించే చర్చ జరుగుతోంది. చమన్ మెటాలిక్స్ సోమవారం బ్యాంగ్ ఎంట్రీ ఇచ్చింది. ఊహించిన లాభాలతో ఇన్వెస్టర్లు పట్టలేని సంతోషం తో పొంగిపోతున్నారు. అయితే దీంతో కొద్ది సేపటికే దాని రేటు కొంతమేర పతనమైంది. ఐపిఒలో షేర్లను పొందిన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.30 వరకు లాభాన్ని అందించింది. అయితే ఇప్పటికే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడిపై 70శాతం లాభంలోనే ఉన్నారు. కొద్ది సేపటికే భారీలాభాలు ఆవిరయ్యాయి. షేర్ విలువ పతనమైంది. కంపెనీ షేర్ల లిస్టింగ్ సమయంలో రూ.68కి జాబితా చేయబడింది. అంటే చమన్ మెటాలిక్స్ మార్కెట్లోకి వచ్చిన వెంటనే 78శాతానికిపైగా లాభాలను అందించింది. దీంతో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. చిన్న కంపెనీగా ప్రారంభమైన చమన్‌మెటాలిక్స్ లిమిటెడ్ కంపెనీ ఉక్కు రంగంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఉక్కు ఉత్పత్తిలో కంపెనీ వేగంగా అభివృద్ధి చెందుతోంది.


## లార్జ్‌క్యాప్ స్టాక్స్‌కు టిప్లస్1 సెటిల్‌మెంట్: సెబి

**ముంబై, జనవరి 16:** అన్ని లార్జ్ క్యాప్, బ్లూచిప్ స్టాక్స్‌కు జనవరి 27 నుంచి టి ప్లస్1 సెటిల్‌మెంట్ విధానం అమలు కానుంది. ఇప్పటి వరకు కేవలం కొన్ని కంపెనీలే టి ప్లస్1 సెటిల్‌మెంట్‌కు మారడం విశేషం. టి ప్లస్1 సెటిల్‌మెంట్ విధానం వల్ల ఇన్వెస్టర్లు కొనుగోలు చేసిన షేర్లు మనుసటి ట్రేడింగ్ రోజే ఖాతాలో జమ అవుతాయి. విక్రయించిన షేర్లకు నగదు మొత్తం మరుసటి ట్రేడింగ్ రోజు జమ అవుతుంది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న మాదిరి రెండు రోజుల పాటు వేచి చూడక్కర్లేదు. టి ప్లస్1 సెటిల్‌మెంట్ విధానానికి మళ్లుతున్నట్లు 2021 నవంబర్ 8న స్టాక్ ఎక్ఛేంజీలు, డిపాజిటరీలు, క్లియరింగ్ కార్పొరేషన్లు ప్రకటించడం విశేషం. అంతకుముందు సెప్టెంబర్ 7న సెబి దీనిపై ప్రకటన చేసింది. అతి తక్కువ మార్కెట్ విలువ ఉన్న వాటికి ముందుగా టి ప్లస్1 సెటిల్‌మెంట్ అమలు చేస్తున్నారు. ప్రతీ నెలా చివరి శుక్రవారం అతి తక్కువ మార్కెట్ విలువ కలిగివన 500 స్టాక్స్‌ను టి ప్లస్1 కిందకు మారుస్తున్నారు. 2002 ఏప్రిల్ 1న ఈక్విటీ మార్కెట్లలో టి ప్లస్ 3 విధానం స్థానంలో టి ప్లస్2 విధానం అమలోకి వచ్చింది.



## కార్ల ధరలు పెంచిన మారుతి

**న్యూఢిల్లీ, జనవరి 16:** భారతదేశపు అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ వినియోగదారులకు షాకిచ్చింది. తమ కార్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. ప్రతి కారుపై సగటున 1.1 శాతం పెంచుతున్నట్లు మారుతి సుజుకీ సోమవారం తెలిపింది. అన్ని మోడళ్ల కార్లకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ధరల పెంపు సోమవారం నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన వ్యయం కారణంగా జనవరి నెలలో కార్ల ధరలను పెంచాల్సి ఉంటుందని మారుతి సుజుకీ గత నెలలో




తెలిపింది. ఈ క్రమంలో సోమవారం నుంచి అన్ని మోడళ్ల కార్ల ధరలను పెంచింది. ప్రస్తుతం భారత మార్కెట్‌లో బడ్జెట్ కార్ల వినియోగంలో మారుతి ముందంజలో ఉంది. మధ్యస్థాయి ప్రీమియం కార్ల శ్రేణిలోనూ ఇతర సంస్థలకు మారుతి గట్టి పోటీనిస్తోంది. మారుతి కార్ల ధరలు పెరుగుదల మార్కెట్‌పై ప్రభావం చూపనుంది. మారుతి బాటలో ఇతర కంపెనీలు కూడా ధరలను పెంచే అవకాశం కనిపిస్తోంది.

# వాణిజ్యం

## షేర్‌చాట్ ఉద్యోగులకు ఉద్వాసన !

**ముంబై, జనవరి 16:** ప్రముఖ సోషల్ షేరింగ్ యాప్ షేర్‌చాట్ మాతృ సంస్థ మొహల్లా టెక్ భారీ సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ఖర్చులుతగ్గించుకోవడంలో భాగంగా దాదాపు 600 మందిని తొలగించింది. ప్రస్తుతం కంపెనీలో దాదాపు 2,100 మంది పనిచేస్తుండగా, అందులో 20 శాతం మంది ఉద్యోగుల్ని తొలగించింది. గతంలో భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని నియమించుకున్న నేపథ్యంలో ఇప్పుడు అధికంగా ఉన్న వారిని తొలగించినట్లు తెలిసింది. తొలగింపు విషయాన్ని ఆ కంపెనీ ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియచేసింది. ప్రభావితం కాని ఉద్యోగులకు కూడా సమాచారం చేరవేసింది. తొలగించిన ఉద్యోగులకు 2022 డిసెంబర్ వరకు నూరు శాతం వేరియబుల్ పేని చెల్లించనున్నట్లు కంపెనీ పేర్కొంది. అలాగే నోటీసు




పీరియడ్ ఉన్న కాలానికి పూర్తి వేతనం చెల్లించనున్నారు. పనిచేసిన కాలానికి గానూ యేడాదికి రెండు వారాలా చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నారు. 2023 జూన్ వరకు ఆరోగ్య బీమా సదుపాయం కొనసాగుతుందని కంపెనీ తెలిపింది. వాడుకోని సెవలును గరిష్టంగా 45 రోజుల వరకు ఎన్‌క్యాష్ చేసుకోవచ్చు. ఐఐటి పూర్వ విద్యార్థులైన సత్యదేవ, ఫరీద్ అషన్, భాను సింగ్ కలిసి 2015లో షేర్‌చాట్‌యాప్‌ను ప్రారంభించారు. ప్రాంతీయ భాషలో కంటెంట్‌ను అందించడంతో అనతి కాలంలోనే ఈ యాప్ ప్రజాదరణ పొందింది. టిక్‌టాక్ బ్యాన్ తర్వాత ఇదే కంపెనీ మోజ్ పేరిట ఓ విడియో షేరింగ్ యాప్‌ను కూడాతీసుకొచ్చింది. విడియో షేరింగ్, సోషల్ మీడియా విభాగంలో మరింత విస్తరిస్తున్న ఈ కంపెనీలో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడి పెట్టాయి. దీంతో షేర్‌చాట్ మాతృ సంస్థ భారీ సంఖ్యలో ఉద్యోగుల్ని నియమించుకుంది. ఫండింగ్ నెమ్మదించడంతో ఇప్పుడు అధికంగా ఉన్న ఉద్యోగుల్ని తొలగించే ప్రక్రియ చేపట్టిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. గత డిసెంబర్‌లో కూడా ఇదే కంపెనీ జీత్ 11 ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్‌ను మూసేసింది. అందులో 115 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. నెల రోజులు తిరగకముందే షేర్ చాట్‌లో 20శాతం మందిని తొలగించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.